

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA

TELUGU DAILY

నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 256 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, డిసెంబర్,18, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-





## త్వరలో ఢిల్లీ ఎన్నికల తేదీల ప్రకటన..?

### సన్నాహక సమావేశానికి పిలుపునిచ్చిన ఈసీ

న్యూఢిల్లీ,డిసెంబర్ 17: వచ్చే ఏడాది ఆరంభంలో ఢిల్లీ అసె ంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యం లో ఈ ఎన్నికలను సజావుగా నిర్వహిం చేందుకు కేంద్ర ఎ న్నికల సంఘం సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా ఢిల్లీ ఎన్నికలపై సన్నాహక సమావేశానికి పిలు పునిచ్చింది. ఈ వారంలోనే ఎన్నికల నిర్వహణపై అధికారు లతో భేటీ కానున్నట్లు తెలిసింది. సమావేశం అయిన వెంటనే ఎన్నికల తేదీలను ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.ఇక ఈ ఎన్నికల కోసం అధికార ఆప్ తన అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి పోటీ చేస్తుండగా ముఖ్యమంత్రి అతిశీ గతంలో పోటీ చేసిన కల్కాజీ స్థానం నుంచే పోటీ చేస్తున్నారు.

# లోక్‌సభలో జమిలి బిల్లు..

### జేపీసీకి వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు..

### వ్యతిరేకించిన ప్రతిపక్షాలు...

### సాధారణ మెజారిటీతో లోక్‌సభ అనుమతి



**న్యూఢిల్లీ,డిసెంబర్ 17:** 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లుని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ లోక్ సభలో ఈ బిల్లులను ప్రవేశపెట్టారు. ఏక కాలంలో ఎన్నికలు జరిగేలా ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనిపైన పార్లమెంటులో నిరసనలు రెత్తుతున్నాయి. ఏకకాల ఎన్నికలు పాలనను క్రమబద్ధీకరి స్తాయనీ, ఎన్నికల ఖర్చును తగ్గిస్తాయ నీ అధికార బీజేపీ చెబుతోంది. కాగా.. ఇది సమాఖ్య వ్యవస్థను నాశనం చేస్తుందని, ప్రజాస్వామ్యా నికి ప్రమాదం అని ప్రతిపక్షాలు వాదిస్తున్నాయి.వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లుని కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు తిరస్కరిం చగా.. టీడీపీ మాత్రం సమర్థించింది. జమిలి బిల్లు రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని సవాలు చేస్తుందని కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ దాన్ని వ్యతిరేకించారు. బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తోం దని సమాజ్ వాదీ పార్టీ ఎంపీ దర్మేంద్ర యాదవ్ అన్నారు. ఇది దేశ వైవిధ్యాన్ని, దాని సమాఖ్య నిర్మాణాన్ని అంతం చేస్తుందని ఆయన అన్నారు. తృణమూల్ ఎంపి కళ్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని అంతంచేసేలా ఈ బిల్లు ఉందన్నారు. ఇది అల్ట్రా వైరస్ అని విమర్శించారు. కాగా.. కేంద్ర ప్రభుత్వానికి 2/3 వంతు మెజారిటీ లేనప్పుడు పార్లమెంటులో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లును ఎలా ప్రవేశపెడతారని డీఎంకే ఎంపీ టీఆర్ బాలు ప్రశ్నించారు. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఎంపీ ఈటీ మహ్మద్ బషీర్ జమిలి బిల్లుని వ్యతిరేకించారు. ఇది భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడి అని నిప్పులు చెరిగారు.మరోవైపు, ప్రతిపక్ష కాంగ్రెస్ పై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ఫైర్ అయ్యారు. 'వన్ నేషన్, వన్ పోల్'పై సహేతుకమైన వాదన లేదని మండిపడ్డారు.

## రాష్ట్రాల మధ్య నీటి చిచ్చు...

### కాంగ్రెస్ పుణ్యమే:ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,డిసెంబర్ 17: ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రైతుల పేరిట ఆ పార్టీ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుంటుందని, కానీ వారి కోసం ఏమీ చేయదని, ఇతరులనూ చేయనివ్వదని ప్రధాని మోడీ ఆరోపించారు. తూర్పు రాజస్థాన్ కాలువ ప్రాజెక్ట్ (ఇఆర్‌సిపి)లో జాప్యం కాంగ్రెస్ ఉద్దేశానికి ప్రత్యక్ష దాఖలా అని ఆయన విమర్శించారు. జైపూర్‌లోని దాడియాలో ఒక బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'తూర్పు రాజస్థాన్ కాలువ ప్రాజెక్టును కాంగ్రెస్ సుదీర్ఘ కాలం ఆలస్యం చేసింది. కాంగ్రెస్ ఉద్దేశాలకు ఇది కూడా ప్రత్యక్ష నిదర్శనం. వారు రైతుల పేరిట పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుంటారు. కానీ, వారు రైతుల కోసం ఏమీ చేయరు, ఇతరులనూ చేయనివ్వరు' అని విమర్శించారు. రాజస్థాన్ ప్రభుత్వం ఒక ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన 'ఏక్ వర్ష్ పరిణామ్ ఉత్కర్ష్' కార్యక్రమంలో మాట్లాడిన మోడీ రూ. 46400 కోట్లు విలువ చేసే ఇంధన శక్తి, రోడ్, రైల్వేలు, నీటికి సంబంధించిన 24 ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.

### ఎలాంటి చర్చ లేకుండానే మూడు బిల్లులకు

# శాసనసభ ఆమోదం




### సభ్యుల ఆందోళనల మధ్యనే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లుల ఆమోదం...

**హైదరాబాద్,డిసెంబర్,17,తెలంగాణ పత్రిక:** విరామం అనంతరం ప్రారంభమైన శాసనసభలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ఆందోళనకు దిగారు. లగచర్ల రైతులను విడుదల చేయాలని,ఈ అంశంపై చర్చకు బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. కానీ స్పీకర్ చర్చకు అనుమతించలేదు. సభ్యుల ఆందోళనల మధ్యనే యంగ్ ఇండియా ఫిజికల్ఎడ్యుకేషన్,స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులను సంబంధిత మంత్రులు సభలో ప్రవేశపెట్టారు.ఈ బిల్లులపై ఎలాంటి చర్చచేపట్టకుం డా.. శాసనసభ ఆమోదం తెలిపింది. మూడు బిల్లులకు ఆమోదం అనంతరం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. పర్యాటక రంగంపై స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు. అయితే లగచర్ల రైతులను తక్షణమే జైలు నుంచి విడుదల చేయాలని బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. ఇదేమీ రాజ్యం.. ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలతో హోరెత్తించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

### తెలంగాణ శాసనసభ

# నేటికి వాయిదా..

### శాసనసభలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల ఆందోళన

**హైదరాబాద్,డిసెంబర్,17,తెలంగాణ పత్రిక :** తెలంగాణ శాసనసభ రేపటికి వాయిదా పడింది. పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ అనంతరం సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనల మధ్యనే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక రంగానికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభకు వివరించారు.విరామం అనంతరం ప్రారంభమైన శాసనసభలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ఆందోళనకు దిగారు. లగచర్ల రైతులను విడుదల చేయాలని, ఈ అంశంపై చర్చకు బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. కానీ స్పీకర్ చర్చకు అనుమతించలేదు. సభ్యుల ఆందోళనల మధ్యనే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులను సంబంధిత మంత్రులు సభలో ప్రవేశపెట్టారు. ఇక ఈ



బిల్లులపై ఎలాంటి చర్చ చేపట్టకుండా.. శాసనసభ ఆమోదం తెలిపింది. అయితే లగచర్ల రైతులను తక్షణమే జైలు నుంచి విడుదల చేయాలని బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు. ఇదేమీ రాజ్యం.. ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలతో హోరెత్తించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

### ఢిల్లీలో మరోసారి తీవ్రస్థాయికి

## వాయు కాలుష్యం..

### 400 మార్క్‌ను దాటిన ఏక్యూఐ



*దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి తీవ్ర స్థాయికి చేరింది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 400 మార్క్‌ను దాటింది. గాలి కాలుష్యానికి తోడు చలి తీవ్రతకూడా పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. 5 డిగ్రీల కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ డేటా ప్రకారం.. ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో ఢిల్లీ - ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 421గా నమోద య్యాయి. నగరంలోని 37 మానిటరింగ్ స్టేషన్లలోని 26 స్టేషన్లు 400 మార్క్‌ను దాటాయి. జహంగీర్‌పురిలో ఏక్యూఐ లెవల్స్ 466గా నమోదయ్యాయి. ఆనంద్ విహార్‌లో 465, బవానా ప్రాంతంలో 465, రోహిణి ప్రాంతంలో 462, లజ్‌పత్ నగర్‌లో 461, అశోక్ విహార్‌లో 456, పంజాబి భాగ్‌లో 452గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైంది.*

# అక్రమ నిర్మాణాలను తప్పకుండా కూల్చివేస్తాం

### హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లం

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్,డిసెంబర్,17,తెలంగాణ పత్రిక :** హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లం అని స్పష్టం చేశారు. ఈ ఏడాది జులై తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను తప్పకుండా కూల్చివేస్తాం అని రంగనాథ్ హెచ్చరించారు. కూకట్‌పల్లి కాముని చెరువు, మైసమ్మ చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. గతంలో కట్టిన ఇండ్ల జోలికి హైడ్రా వెళ్లదు. ఆ ఇండ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ హైడ్రా టచ్ చేయదు. హైడ్రా జులై నెలలో ఏర్పాటు అయింది. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను తప్పకుండా కూల్చేయడం జరుగుతుంది. అనుమతి లేకుండా ఎఫ్‌టీఎల్‌లో నిర్మిస్తున్న కట్టడాలపై చర్యలు తప్పవు. గతంలో అనుమతి తీసుకుని, ఇప్పుడు కట్టుకున్న వాటి వద్దకు కూడా వెళ్లబోమని స్పష్టం చేశారు. ఇప్పుడు ఒక వేళ అనుమతి ఇచ్చినా.. అంగీకరించొద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## దమ్ముంటే ఫార్ములా వన్ మీద చర్చ పెట్టండి..



### - ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సవాల్

**హైదరాబాద్,డిసెంబర్,17,తెలంగాణ పత్రిక :** కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ నేత, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సవాల్ చేశారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అసెంబ్లీని కాంగ్రెస్ ప్రభుత్వం ఓ ప్రహసనంగా మార్చేసిందని మండిపడ్డారు. అన్ని వ్యవస్థలను సీఎం రేవంత్ రెడ్డినిర్వీర్యం చేశారని అన్నారు. శాసన సభ రూల్ బుక్ ప్రకారం నడవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులకు బేడీలపై రెండు రోజులుగా చర్చకు పట్టుబడుతున్నాం అయినా ప్రభుత్వం పారిపోతోందని విమర్శించారు.కేటీఆర్ అరెస్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డే మీడియాకు లీకులిచ్చి బతుకుతున్నారని ఎద్దేవా చేశారు. ఫార్ములా వన్ మీద దమ్ముంటేచర్చ పెట్టండి అని జగదీష్ రెడ్డిసవాల్ చేశారు. కాంగ్రెస్ మోసాలపై చర్చకు సిద్ధమని ప్రకటించారు. దమ్ముంటే శాసనసభను పదిహేను రోజులు నడపాలని డిమాండ్ చేశారు.

# క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుంది

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక):-** క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, క్రీడారంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సిఎం కప్-2024 క్రీడా పోటీలలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు, జిల్లా అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సిఎం కప్ -2024 లో భాగంగా జిల్లాలోని గ్రామపంచాయతీలు, మండల, మున్సిపల్ స్థాయి పోటీలను పూర్తి చేసుకుని ప్రతి మండలం, మున్సిపాలిటీ నుండి ఒక టీం జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మంగళవారం వాలీబాల్, బాస్కెట్‌బాల్, నెట్ బాల్, యోగ పోటీలు నిర్వహించడం జరిగిందని, 18వ తేదీన కబడ్డీ, బాక్సింగ్, తైక్వాండో, కిక్-బాక్సింగ్, 19న ఉషోదయ ఉన్నత పాఠశాలలో ఖోఖో, రెజ్లింగ్, బేస్‌బాల్, చెస్, సెవన్‌హిల్స్ పాఠశాలలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ పోటీలు, 20వ తేదీన కరాటే, జూడో, హ్యాండ్‌బాల్, ఉషూ, 21వ తేదీన హైటెక్ సిటీ క్లబ్‌లో బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, హత్యపతియా, టేబుల్ టెన్నిస్ ఇతర క్రీడాంశాలు నిర్వహించడం జరుగుతుందనితెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడా రంగా అభివృద్ధి కోసం ప్రభుత్వం క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, విద్య, ఉపాధి రంగాలలో క్రీడలకు కోటా కేటాయించడం జరిగిందని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉండడంతో పాటు విద్య, ఉపాధిలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ క్రీడా పోటీలతో గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో దాగివున్న ప్రతిభను రాష్ట్రస్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాన్ని



సందర్శించి విద్యార్థుల గదులు, వంటశాల, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ఈ నెల 14న డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని, విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, షెడ్యూల్డ్ కులముల కార్పొరేషన్ ఈడి దుర్గాప్రసాద్, జిల్లా షెడ్యూల్డ్ కులముల ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ



**కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 17.** రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం బాబు జగ్జీవన్ రామ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి 49 వ. జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో హాస్కుల్ విజయ్,కన్నం శ్రీనివాస్,జండా దినేష్,హాస్కుల్ సోనయ్,కార్తీక్,సాయిరాం,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం

**వాజేడు తెలంగాణ పత్రిక నవంబర్ 17.** వాజేడు మండల కేంద్రంలో ధర్మవరం గ్రామంలోనే 18- 12- 2024 నా సాయంత్రం ఐదు గంటల నుండి టెంట్ హౌస్ కిరణ్ వారి ఇంటిదగ్గర శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం చేయించబడుతుంది కావున ఇట్టి పడిపూజకి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకుని



శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుకుంటున్నాం పూజ అనంతరం భక్తులకు అల్పాహార వితరణ కూడా ఉంటుంది కావున భక్తులు అధిక సంఖ్యలో రావాల్సిందిగా కోరుకుంటున్నాం.

## కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సమ్మె కుమద్దతు తెలిపిన

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘలు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 17,తెలంగాణ పత్రిక** తెలంగాణా లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాథమిక పాఠశాల లో పని చేస్తున్న 1200 మంది సిఆర్టి లను ఉద్యోగ భద్రత, ప్రతి నేల ఒకటవ తారీకు నాడు వేతనం, పి హెచ్ సౌకర్యం కల్పించాలని ప్రధాన డిమాండ్ తో రాష్ట్ర మొత్తం లో సమ్మె నిర్వహిస్తున్న సి ఆర్ టీ సోదరుల కు సంఘీ భావం తెలుపుతూ వారు చేపట్టిన సమ్మె లో రెండవ రోజు ఉట్నూర్ కేంద్రం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో పని చేస్తున్న సి ఆర్ టీ ల సమ్మె ను ఉద్దేశించి టిఎస్-టి డబ్ల్యూ టి యు జిల్లా అధ్యక్షులు కుంరం భీమ్ ఆసిఫాబాద్ రాథోడ్ రవీందర్ మాట్లాడుతూసి ఆర్ టీ లు తమకు జరుగుతున్న అన్యాయం పై చేస్తున్న సమ్మె ఎఫెక్ట్ ఆశ్రమ పాఠశాలలు గిరిజన ప్రాథమిక పాఠశాల ల పైనా స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు,గిరిజన సంక్షేమ శాఖ ను నమ్ముకుని గత 20 సంవత్సరాలు నుండి గిరిజన విద్యార్థులు కు విద్యను మారుమూల ప్రాంతంలో అందిస్తున్న సి ఆర్ టీ సోదరులకు న్యాయం జరిగే వరకు మా మద్దతు ఉంటుందని చెప్పారు,ఈసందర్భంగా పీజీ హెడ్ మాస్టర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నైతం. కృష్ణరావ్, మాట్లాడుతూ మారుముల గిరిజన ప్రాంతంలోని టీ డబ్ల్యూ పి ఎస్ పాఠశాలలు మూతపడ్డాయి, అదే విధంగా హైస్కూల్లో బోధించే స్కూల్ అసిస్టెంట్ సి ఆర్ టి లు లేక లక్ష్యం 100 రోజుల ప్రణాళికకు సంబంధించిన ప్రతిరోజు జరిగే ఎస్ఎస్సి స్లిప్ టెస్టులు తీసుకునే ఉపాధ్యాయుల లేక పదవ తరగతి విద్యార్థులకు బోధన కష్టంగా మారిందని విద్యార్థుల



తల్లిదండ్రులు ఆయోమయంలో ఉన్నారని అన్నారు, సిఆర్ టి ల ప్రధాన డిమాండ్ తో మొదలు పెట్టిన సమ్మె విజయవంతం అయ్యే వరకు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు సంఘం పూర్తి మద్దత్తు ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి. గోపాల్ అన్నారు. మినిమం టైం స్కేల్ తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి అదేవిధంగా గ్రీన్ ఛానల్ ద్వారా నెల నెల వేతనాలు అందించాలి తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలి, సిఆర్టిల సర్వీస్ క్రమబద్ధీకరణ చేయాలని పై సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మేము మీ సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు, ఈ కార్యక్రమం లో టి ఎన్ -టి డబ్ల్యూ టి యు సంయుక్త కార్యదర్శి వెడ్మ. యస్వంత్,కోశాధికారి. కుద్మేత. అనంత్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్స్ కాలనీలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా స్పెషల్ డ్రైవ్

**డాక్టర్స్ కాలనీలో రోడ్లపై వాహనాలు పార్కు చేస్తే కఠిన చర్యలు తప్పవు ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ యాదవ్**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 17:** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా మిర్యాలగూడ డి.ఎస్.పి సూచనల మేరకు మంగళవారం డాక్టర్స్ కాలనీలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ యాదవ్ ట్రాఫిక్ సిబ్బందితో కలిసి హాస్పిటల్లో ముందు వాహనాలు అడ్డగోలిగా పార్క్ చేయటం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతు న్నాయని, కనీసం అంబులెన్స్ వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఉందని,రోడ్లపై షాపుకు సంబంధించిన వారు ఫ్లెక్సీ బోర్డులను పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హాస్పిటల్ నిర్వాహకులు,సిబ్బంది వాహనాలను పార్కు చేసుకునే విధంగా సెల్లార్లు ఉన్నప్పటికీ వాహనాలను రోడ్లపై పెడుతున్నారని,వాహనాలు రోడ్ల పై పెట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్ యజమానులు తమ షాపుల ముందల వాహనాలను రోడ్ల పై అడ్డగోలుగా పార్కు చేస్తే కేసులు చేస్తామని హెచ్చరించారు. హాస్పిటల్ యజమానులతో, మెడికల్ షాప్ వారితో కలిసి ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ హాస్పిటల్



లో పని చేసే వారి స వాహనాలే ఎక్కువ వుండటం వల్ల,హాస్పటల్ కు వచ్చేవారు వారి వాహనాలు ఎక్కువ అయ్యి రోడ్ల పై అడ్డగోలుగా పార్కు చేస్తున్నారని, ఎమర్జెన్సీ అంబులెన్సులు వెళ్లాలన్న,పనుల నిమిత్తం ఈ రోడ్లలో వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఉందని,ప్రతి హాస్పిటల్ వారు సెక్యూరిటీనీ ఏర్పాటు చేసుకుని వాహనాలను రోడ్ల పై పెట్టకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. త్వరలో హాస్పటల్ సిబ్బంది వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది అక్రమ్,చంద్ర శేఖర్,క్రాంతి కుమార్,నాగరాజు,సుమన్ నాయక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**-మాజీ మంత్రి వనమా.**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** రైతులకు బేడీలు.... మంత్రుల జలసాల ఇదేనా ప్రజా పాలన మాజీ మంత్రి వనమా.లగచర్ల రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం ,కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతు నుంచి సామాన్యుడు వరకు ఏదో విధంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసనను తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ , మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, పాల్వంచ సొసైటీ ఉపాధ్యక్షులు



కాంపెల్లి కనకేష్, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, తులసి రెడ్డి, రాజు గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీఐ మహిళా రైతులకు, కూలీలకు పిపి కిట్ల అందజేత

**- బీసీఐ మేనేజర్ మహేందర్**

**- భూమిలో కొయ్యలు కాల్చకుండా కలియదున్నాలి.**

**- అధిక దిగుబడులు ఎలా రావాలో అవగాహన కార్యక్రమం**

**కమలాపూర్ తెలంగాణ పత్రిక ( డిసెంబర్ 17 )** గూడూరు రైతు వేదికలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి మేనేజర్ మహేందర్ ఆధ్వర్యం లో రైతు ఉత్పత్తి దారుల సంస్థ బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మహిళా రైతులకు కూలీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళా రైతులకు పి పి కిట్టు డిస్ట్రిబ్యూషన్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటలో మహిళలకు మరియు కూలీలు రాసాయన పురుగు మందులు వాడకం వల్ల కలిగే నష్టాలు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగిందని అదేవిధంగా నాణ్యమైన ప్రతి ఎలా పండించాలో మరియు బాల కార్మిక వ్యవస్థను ఎలా నిర్మూలించాలో ఆయన వివరించారు. కె.వి.కె హోమ్ సైన్స్ శాస్త్రవేత్త ప్రశాంతి మాట్లాడుతూ మహిళా రైతులకు మరియు కూలీలకు అదనపు ఆదాయం కొరకు వారికి కావలసిన జీవనోపాదుల గురించి వివరిస్తూ, మహిళలకు కావలసిన ఆహారంలో తీసుకోవాల్సిన పోషక విలువల గురించి వివరించారు. గూడూరు క్లస్టర్ ఏఈఓ ప్రశాంత్ మాట్లాడుతూ రైతులు వారి కొయ్యలు కాల్చకుండా భూమిలో కలియదున్నాలని భూమిలో పాటు కోసం తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గురించి వివరిస్తూ రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ





ఎరువులను మాత్రమే వాడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బీసీఐ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్, ఈరబోయిన సతీష్, రాకేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబురాల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించిన

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17:** చెకుముఖి సైన్స్ సంబురాలు లో జిల్లాకు మూడవ స్థానం సాధించినందుకు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ నెల 14 నుండి 16 వరకు ఆదిలాబాదు లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన చెకుముఖి సైన్స్ సంబురాల్లో కామారెడ్డి కి తృతీయ బహుమతి సాధించిన సందర్భంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ను లింగం పేట్ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో



తృతీయ బహుమతి సాధించడం అభినందనీయం అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని తెలిపారు. సమాజ ఉన్నతికి కారణమైన సైన్స్ రంగంలో ప్రతిభ కనబరచడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చేకుముఖి సైన్స్ సంబురాల్లో పాల్గొన్న విద్యార్థులు పి.రాహుల్, అబ్దుల్ రెహమాన్, ఎం.ముఖేష్ లను కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, ఆర్.ఎల్.సి. కిరణ్ గౌడ్, ప్రిన్సిపాల్ పి.వెంకటరమణ, స్కూల్ కో ఆర్డినేటర్ రామ్ గోపాల్, గైడ్ టీచర్ డి.మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న ఆదివాసి రైతులకు

## పట్టాలివ్వాలి! ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

**వెంకటాపురం (తెలంగాణ పత్రిక )డిసెంబర్ 17** ములుగు జిల్లా వెంకటాపురం మండలం రామచంద్రపురం గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షనలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం అనేక సంక్షేమ చట్టాలను రూపుందించారు. అయినప్పటికీ ఆచరణలో ఈ చట్టాలన్నీ ఘోరంగా విఫలమయ్యాయి అని వాపోయారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధి చేసే క్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసుల పోడు భూములపై ఆదివాసులకు హక్కు కల్పించమని అడిగితే ఫారెస్ట్ అధికారులతో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దౌర్జన్యంగా దుర్మార్గంగా వ్యవహరించి



పోడు భూములను నుంచి గెంటివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామచంద్రపురం,ముత్తారం, తిప్పాపురం,సీతారాంపురం గ్రామాలలో ఆదివాసులు సాగు చేస్తున్న పోడుపోములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడకం రమేష్ ,కుమ్మ సురేష్ కోర్స సారయ్య, తాటి శ్రీను, సోడి రాజు, మడకం దేవి, కుంజ జానకి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రభ విలేఖరి సతీమణి మృతి పట్ల జర్నలిస్టుల నివాళులు

**తుంగతుర్తి : ప్రతినిధి (తెలంగాణ పత్రిక)డిసెంబర్17నార్కట్ పల్లి :** పట్టణ కేంద్రం లొ మంగళవారం రోజున మా జర్నలిస్టు సోదరుడు పసునూరి చంద్రశేఖర్(ఆంధ్రప్రభ విలేకరి)సతీమణి అనారోగ్య కారణంగా మృతి చెందారు ఆమె పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన నార్కట్ పల్లి జర్నలిస్టులు పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు, పి.వి.సి న్యూస్ దమ్మున్న ఛానల్ ఛైర్మెన్ టైగర్ పురం సంతోష్ కుమార్,బండారు రాంబాబు గుప్త (వార్త), కన్నెబోయేనా ప్రజ్ఞాపురం శివశంకర్(సాక్షి),దేవరశెట్టి నారాయణ గుప్త(మన తెలంగాణ),ప్రజ్ఞాపురం కృష్ణ(నమస్తే తెలంగాణ), దుబ్బాక నరేష్



యాదవ్ (దిశ),కన్నెబోయేనా నరసింహ యాదవ్(స్వేచ్ఛ),కొప్పు రాము గౌడ్,గూడూరు అంజిరెడ్డి,కందగట్ల శ్రీనివాస్ గుప్త లు తదితరులు నివాళులర్పించారు.

# సంపాదకీయం

## మాంద్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగం 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత తగ్గిందన్నది నిస్సందేహం. అమెరికాలోని కొందరు మితవాద ఆర్థికవేత్తలు సైతం 'ఇది దీర్ఘకాలిక మాంద్యం' అంటున్నారు (ఆ పదానికి వారిచ్చే నిర్వచనం వింతగా ఉంటుంది). ఈ అంశాన్ని కొన్ని గణాంకాల ద్వారా వివరించడం ఈ వ్యాసం ఉద్దేశం. జిడిపి ని (స్థూల జాతీయోత్పత్తి) లెక్కించే విధా నాలు ఆ యా దేశాల్లో చాలా వరకూ విశ్వసనీయత కలిగినవి కావు. ఇక మొత్తం ప్రపంచానికి సంబంధించి ప్రత్యేకంగా చెప్పనవసరమే లేదు. భారత దేశంలో అధికారిక లెక్కలను అనేకమంది పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు. అధికారులేమో 7 శాతం, ఆ పైబడి వృద్ధిరేటు ఉన్నట్టు చూపుతున్నారు. కాని ఈ పరిశోధకులు అది 4 శాతం నుండి 4.5 శాతానికి మించదని, ఈ పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా ఇదే మాదిరిగా ఉంటోందని గట్టిగా చెప్తున్నారు. ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ కొనసాగిన గత కాలంతో పోల్చి నయా ఉదారవాద విధానాల కాలంలో జిడిపి వృద్ధిరేటు గురించి చంకలు గుద్దుకోవడం అర్థం లేనిది. గత కాలంతో పోల్చితే వృద్ధిరేటు పెరిగింది పెద్దగా లేదు. పైగా అసమానతలు బాగా పెరిగిపోతున్నాయి. పోషకాహార లభ్యత గురించి లభిస్తున్న గణాంకాలను బట్టి శ్రామిక ప్రజానీకపు స్థితిగతులు బాగా క్షీణించాయని స్పష్టంగా చెప్పవచ్చు. అంత నిలకడ లేని ఈ జిడిపి గణాంకాలను పక్కనపెట్టి ప్రపంచ జిడిపి సంగతేమిటో చూద్దాం. ఇందుకోసం నేను ప్రపంచబ్యాంక్ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటున్నాను. 2015 నాటి ధరలు ఆ యా దేశాల్లో ఎలా ఉన్నాయో, పరిశీలించి, వాటిని 2015 నాటి డాలర్‌తో ఆ యా దేశాల కరెన్సీ మారకపు రేటును లెక్కలోకి తీసుకుని ఆ ప్రాతిపదికన జిడిపి లెక్కలను అంచనా కట్టారు. 1961 నుంచీ గడిచిన కాలాన్ని కొన్ని ఉప కాలాలుగా విభజించి ఆ యా ఉప కాలాలలో వృద్ధి ఏ విధంగా ఉన్నదీ పరిశీలించడం కొంచెం చిక్కులతో కూడుకున్న విషయమే. ఒక దశాబ్ద కాలాన్ని ఒక ఉప కాలంగా విభ జిస్తే గనుక దానిలో ఒక సమస్య వస్తుంది. ఆ దశాబ్దపు మొదటి ఏడాది గనుక వృద్ధి రేటు బాగా తక్కువగా ఉంటే, దాంతో పోల్చినప్పుడు తక్కిన దశాబ్దకాలం యావత్తూ వృద్ధిరేటు చాలా ఎక్కువగా జరిగినట్టు లెక్క వస్తుంది. అందుచేత సరైన అంచనాలకు రావడానికి వీలుగా నేను 1961 నుంచీ గడిచిన కాలంలో బాగా ఎక్కువ వృద్ధిరేటు సాధించిన సంవత్సరాలను ఎంచుకున్నాను. ఆ విధంగా చూసినప్పుడు 1961, 1973, 1984, 1997, 2007, 2018 సంవత్సరాలలో అత్యధిక వృద్ధిరేటు జరిగినట్టు తేలింది. ఇప్పుడు వీటిలో ప్రతీ రెండింటి మధ్య కాలంలోని వృద్ధిరేటును పరిశీలించాను. ఆ రేట్లు ఈ విధంగా (పట్టిక) ఉన్నాయి.పట్టికలోని అంకెలను బట్టి మూడు నిర్ధారణలు చేయవచ్చు. మొదటిది: మొత్తంమీద చూసినప్పుడు ప్రభుత్వాల నియం త్రణలో దేశాల ఆర్థిక వ్యవస్థలు నడిచినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు నయా ఉదారవాద కాలంలోని వృద్ధిరేటు కన్నా చాలా ఎక్కువగా ఉంది. “మార్కెట్టే సర్వ శక్తి సంపన్నం” అంటూ ఇప్పుడు జరుగుతున్న చర్చల్లో నయా ఉదారవాద కాలంలోనే జిడిపి వృద్ధిరేటు బాగా ఎక్కువగా ఉందన్న అభిప్రాయం కలుగుతుంది. ఈ అభిప్రాయం పూర్తిగా తప్పు. వాస్తవానికి నయా ఉదారవాద కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు గణనీయంగా మందగించింది.రెండవది: ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థలు నడిచిన కాలానికి, నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన నాటికి మధ్య కొంత వ్యవధి ఉంది. ఈ కాలంలో వృద్ధిరేటు 5.4 శాతం నుండి 2.9 శాతానికి పడిపోయింది. 1967 నుండి ద్రవ్యోల్బణం వేగవంతం అయి 1973–74 వరకూ కొనసాగింది. దానిని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ వర్గం ప్రభుత్వ వ్యయాన్ని కుదిస్తూ, భారీ స్థాయిలో నిరుద్యోగాన్ని పెంచే వ్యూహాన్ని అనుసరించింది. ఈ వ్యూహం ఫలితంగా 1973 నుంచీ వృద్ధిరేటు మందగించింది. అప్పటి నుంచీ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద ప్రభుత్వాల నియంత్రణ ఉండే విధానం నిలిచిపో యింది. ఇలా వృద్ధిరేటు మందగించిపోవడం నయా ఉదారవాద విధానాలను ప్రవేశపెట్టడానికి కావలసిన భూమికను కల్పించింది. అప్పటికే పెరుగుతూ అంతకంతకూ అంతర్జాతీయ స్వభావాన్ని సంతరిం చుకుంటున్న ద్రవ్య పెట్టుబడి అంతకు ముందునుంచే నయా ఉదారవాద విధానాలకు మళ్ళాల్సిందేనంటూ ఒత్తిడి పెంచుతోంది. సరిగ్గా ఆ సమయానికే పాత విధానాల పర్యవసానంగా ముందు ద్రవ్యోల్బణం, తర్వాత వృద్ధిరేటు మందగించడం జరిగాయి. మూడవది: పైన ఇచ్చిన అంకెలను చూస్తే అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయిన అనంతర కాలంలో వృద్ధిరేటు మందగమనం కొనసాగుతూనే వుంది. హౌసింగ్ బుడగ బద్దలైపోవడంతో పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంగా సంక్షోభంలో పడింది. అప్పుడు ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున జోక్యం చేసుకుంది (ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వాల జోక్యం ఉండరాదనే నయా ఉదారవాదం బండారం దీనితో బైటపడింది). కాని వాస్తవ ఆర్థిక వ్యవస్థకు దాని నుంచి ఎటువంటి ప్రేరణా లభించలేదు. వృద్ధిరేటును పెంచడానికి ప్రభుత్వాల వ్యయం పెరగడం గాని, హౌసింగ్ బుడగ వంటి మరేవైనా బుడగలు ఏర్పడి తాత్కాలికంగా వృద్ధిరేటు వేగాన్ని పెంచడానికి దోహదం చేయడం వంటివి కాని జరగలేదు. మనం 2018 సంవత్సరాన్ని ఆఖరి గరిష్ట వృద్ధి సంవత్సరంగా తీసుకున్నాం. ఆ తర్వాత చూస్తే వృద్ధిరేటు మరీ అన్యాయంగా పడిపోయింది. 2018 నుంచి 2022 మధ్య వృద్ధిరేటు సాలుకు 2.1 శాతం మాత్రమే ఉంది. ప్రపంచ జనాభా వృద్ధిరేటు సుమారు 1 శా తంగా ఉంది (మన దేశ జనాభా లెక్కలు 2021లో సేకరించి వుండా ల్సింది. కాని ఇంతవరకూ ఆ పని ప్రారంభం కానేలేదు.). దీనిని పరిగణనలోకి తీసుకుంటే ప్రపంచ తలసరి ఆదాయం ఒక శాతం చొప్పున మాత్రమే పెరుగుతున్నట్టు భావించాలి. ఐతే, ప్రపంచంలో ఆదాయాల మధ్య అసమానతలు బాగా పెరుగుతున్నాయి. దానిని బట్టి ప్రపంచ జనాభాలో అత్యధిక మెజారిటీ ఆదాయాలలో పెరుగుదల లేకుండా స్తంభించిపోవడం కాని తరిగిపోవడం కాని జరుగుతోంది. దీనిని వివరించడానికి దిగువ విషయాన్ని ఉదహరిస్తాను. ప్రపంచ ఆదాయం మొత్తంలో సగభాగం కన్నా ఎక్కువ జనాభాలోని అత్యంత సంపన్నులైన 10 శాతం ప్రజలు పొందుతున్నారు. వీరి ఆదాయాలు ఏటా కనీసం 2 శాతం చొప్పున పెరుగుతున్నాయనుకుంటే అప్పుడు తక్కిన 90 శాతం మంది ఆదాయాలూ ఏ పెరుగుదలా లేకుండా స్తంభించిపోయినట్టే కదా. అంటే నయా ఉదారవాదం చివరి దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచ జనాభాలో అత్యధిక ప్రజానీకపు ఆదాయాలు పెరుగుదల లేకుండా స్తంభించిపోయేట్టు చేసిందని స్పష్టం అవుతోంది. ఇది పాత వలస పాలనా కాలాన్ని గుర్తుకు తెస్తోంది. అప్పుడు కూడా ప్రపంచంలోని అత్యధిక శాతం ప్రజల నిజ ఆదాయాలు పెరగకపోగా తరిగిపోయాయి. ఇలా వృద్ధిరేటు మందగించడం అనేది కొద్ది కాలంపాటు మాత్రమే ఉండే తాత్కాలిక సమస్య అని, త్వరలోనే దీనిని అధిగమిస్తామని అనుకోలేం.

# వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మెరుగుపర్చుకోవాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- నిక్షయ శిబిర ప్రోగాం ను విజయవంతం చేయాలి**
**- ప్రతి నెలా ఆర్.బీ.ఎస్.కే పని తీరు పై కన్వర్జెన్స్ సమావేశం నిర్వహణ**
**- డెలివరీ వివరాలు ఆన్ లైన్ పోర్టల్ లో డిసెంబర్ 31 లోపు నమోదు చేయాలి**
**- ఆసుపత్రిలో సివిల్ పనులు సకాలంలో పూర్తి కావాలి**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్–17 (తెలంగాణ పత్రిక):** ప్రజలకు చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మరింత మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో వైద్యారోగ్య శాఖ పనితీరు గత కొన్ని మాసాలుగా గణనీయంగా మెరుగైందని, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా మన పనితీరును ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న కంటి శస్త్ర చికిత్సలు, డెంటల్ సేవలు, ఆర్థోపెడిక్ సేవలు, ఫిజియోథెరపీ సేవలు, సైకాలజీ సేవలు, డయాగ్నొస్టిక్ హబ్ మొదలగు అంశాలను ప్రజలు విస్తృతంగా వినియోగించేలా చూడాలని అన్నారు.క్షయ వ్యాధి నివారణ కోసం జిల్లాలో 100 రోజుల పాటు చేపట్టిన నిక్షయ శిబిర కార్యక్రమం అమలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వీలైనంత ఎక్కువ మంది క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి పరీక్షల నిర్వహించాలని, నిక్షయ శిబిర ప్రోగాం ను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రిలో గర్భిణీ మహిళలకు అందుతున్న 102 వాహన సేవలు పక్కాగా ఉండాలని అన్నారు. ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ తక్కువగా నమోదయ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు.మన ఆస్పత్రులకు వచ్చే రోగులతో మన సిబ్బంది ప్రవర్తన సరిగా ఉండే విధంగా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు సిబ్బందికి అవసరమైన శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పరిశీలనకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 17:**ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా ఈ సంవత్సరం జనవరిలో ఇందిరమ్మండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు వచ్చే బృందాలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.మంగళవారం ఆమె అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలోని అన్ని గ్రామాలు,మున్సిపాలిటీల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన జరుగుతున్నదని,అందువలన గతంలో ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకొని ఉండి, ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పేరు ఉన్న దరఖాస్తుదారులు వారి దరఖాస్తుల పరిశీలనకు వచ్చే పరిశీలన బృందాలకు అందుబాటులో ఉండాలని కోరారు. సర్వే బృందాలకు ప్రస్తుతం ఉన్న ఇంటి వివరాలు ఫోటోతో సహా ఇవ్వాలని, అలాగే నూతనంగా ఇల్లు నిర్మించుకునేవారైతే స్థలం వివరాలను సమర్పించాలని తెలిపారు.ఈ విషయంపై మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు గ్రామాలు,మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, అన్ని చోట్ల టామ్ టామ్ వేయించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఇదివరకే ప్రారంభమైందని, కొన్ని మండలాలు బాగా చేస్తున్నప్పటికీ మరికొన్ని మండలాల్లో పురోగతి తక్కువగా ఉందని ,తక్కువ ఉన్న మండలాలలో అందుకుగల కారణాలతో పాటు విశ్లేషణ చేసి నివేదిక సమర్పించాలని , ఆ మండలాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పేర్లు ఉన్న దరఖాస్తుదారుల వివరాలను ముందే ఆయా గ్రామాలు,పట్టణ ప్రాంతాలలో ప్రజలకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.ఏదైనా కారణం చేత జనవరిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేయని వారు ఇప్పుడు మండల కేంద్రాలలో ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అలాగే గృహజ్యోతి కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే ఎల్ పి జి సిలిండర్ కావాలనుకునే వారు, గతంలో దరఖాస్తు చేసుకొనని వారు మాత్రమే



ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లదరఖాస్తుల పరిశీలన యుద్ధ ప్రాతిపదికన చేయాలని, 500 దాటిన చోట ప్రతి మండలానికి ఒక కొత్త యూజర్ ఐడి క్రియేట్ చేయాలని చెప్పారు.గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్ ,మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు , తహశీల్దార్లు,ఎంపీడీవోలు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా సాయి భోజన్

**బెల్లంపల్లి డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక**బెల్లంపల్లి, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో భాగమై పరిపూర్ణమైన పరిజ్ఞానాన్ని, అనిర్వచనీయమైన అనుభవాన్ని తర్వాతి తరం ఉద్యోగులకు పంచి ఆదర్శంగా నిలిచే మాజీ ఉద్యోగుల సేవల్ని కొనియాడుతూ.. పెన్షనర్స్ డే సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు గుండారపు చక్రపాణి లలిత, వేణువంక సుమన్ శ్రీవిద్య, కోలా గోపాల్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, దయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.మలి జీవితం మరపురానిదిగా ఉండాలి60 ఏళ్ల జీవితంలో అధిక భాగం ఉద్యోగంలో ఉండి, పనిచేసిన సంస్థల అభివృద్ధికి అద్భుతంగా కృషిచేసి ప్రస్తుతం మలి జీవితాన్ని గడుపుతున్న పెన్షనర్లు మరపురాని జ్ఞాపకాలతో ఆనందంగా ఉండాలని బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి ఆకాంక్షించారు. అటువంటి వారిని గుర్తు చేసుకుంటూ అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అన్నారు.అన్నదానం చేద్దాం కలిసిరండిట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, డి మధుకర్ సేవకులు ఈగురపు భాస్కర్, కొలా గోపాల్,పోతురాజుల



తిరుపతి, కాడపాక మహేందర్, గఫర్, రోహిత్, అబ్బు మరియు దాతలు మీడియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలి

**- తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న తన ప్రతిపాదలపై ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టేవిదంగా చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పీకరును కోరారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటుపై వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అడ్డుగా ఉందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. 1950 ప్రెసెడెంషియల్ ఆర్డరుపై గతపాలకులకు, అధికారులకు సరైన అవగాహన లేకపోవడం, ఆర్డర్ అర్ధంచేసుకోవడంలో లోపంవల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అదేవిధంగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహణకు ఆటంకంగా మారిందన్నారు. ఇలాంటి సాంకేతిక లోపాలను అధిగమించి కార్పొరేషన్ ఏర్పాటు, పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాల్సివుందన్నారు. పాల్వంచ కేటీపీఎస్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని త్వరితగతిన ప్రారంభించాలని కోరుతున్నానన్నారు.



అదేవిధంగా సింగరేణి ప్రాంతంలో జీవో నెంబర్ 22న వెంటనే అమలు చేయాలన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు విషమై పలుమార్లు జిల్లా మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, కార్పొరేషన్ ఏర్పాటుతో పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతోపాటు పరిసర గ్రామాలు మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు.

# అడవిలో అగ్ని ప్రమాదాలు, వన్యప్రాణాల సంరక్షణ అవగాహన సదస్స

**- చెరుకూరు సెక్షన్ ఆఫీసర్ నారాయణ**

**తెలంగాణ పత్రిక నవంబరు 17.**వాజేడు మండల కేంద్రంలో కోయవీరాపురం గ్రామంలో అడవిలో అగ్నిప్రమాదాలు మరియు వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురుంచి గ్రామప్రజలకు అవగహన కల్పించడం జరిగింది ఎట్టి పరిస్థితిలో ఈ సంవత్సరం తునికాకు సీజన్లో మరియు ఇప్ప పూల సేకరణ గురించి అడవిలో నిప్పు పెట్టకూడదని అలాగే అడవిలో జంతువుల గురించి ఉచ్చు గాని కరెంట్ తీగలు పెద్దకూడదని గ్రామ ప్రజలకు యువతకు అవగాహన కల్పించడం జరిగింది ఎవరైనా అతిక్రమిస్తే అటవీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని చెప్పడం జరిగింది. అడవులను కాపాడే బాధ్యత ప్రతి ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పడం జరిగింది.ఈ అవగాహనా సదస్సుకు. చెరుకూరు సెక్షన్ ఆఫీసర్ నారాయణ,




బీట్ ఆఫీసర్స్ సాయిచరణ్, పద్మ, మనీషా మరియు బెస్క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో 37 కోట్ల 73 లక్షల రూపాయలు జమ

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక):–** ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 37 కోట్ల 73 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 32 వేల 609 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 6 వేల 888 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 2 వేయి 402 మంది రైతుల ఖాతాలలో 37 కోట్ల 73 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 22 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

# ఎస్సై అశోక్ ను సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు...

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక):** ఇటీవల కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన ముధోల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ షఫీ, లోకేశ్వరం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అర్జ ప్రసాద్ మంగళవారం స్థానిక ఎస్సై అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దాసరి గంగాధర్, బీసీ సెల్ అధ్యక్షుడు సోమ్నాథ్,వెంకటేశ్వర్లు భోజన్న తదితరులున్నారు.



# రాష్ట్రంలో రజాకార్ల పరిపాలన కనిపిస్తుంది

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి




వలిగొండ మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 18.) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అందజేస్తూ మీడియా ద్వారా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉ పయోగించి.జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు.మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉ దయం 11 గంటలకు పూలమాలవేసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు.నిరంకుశ పాలనను నిరసిస్తూ. ప్రజలంతా అన్నదాతలకు మద్దతు తెలుపాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అమానవీయ,అణచివేత ధోరణిని నిరసిస్తూ.ప్రజలు రైతులకు మద్దతు తెలుపాలన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి.జైలులో నిర్బంధించిన రైతులను విడుదల చేసే వరకు పోరాటం చేస్తామన్నారు.రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు చేపట్టే ఉద్యమంలో ప్రజాస్వామిక వాదులు,వివిధ సంఘాలు,కుల సంఘాలు,ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు,మహిళా సంఘాలు, కవులు,కళాకారులు,రచయితలు అందరూ భాగస్వాములు కావాలన్నారు.రైతు లేనిది రాజ్యం లేదన్నారు.రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ మాజీ మండలాధ్యక్షులు దేగల పాండు యాదవ్ మాజీ సర్పంచులు పలుసం రమేష్ ఏనుగు అంజిరెడ్డి నాయకులు కొమురెల్లి బాలకృష్ణారెడ్డి పైళ్ల మల్లారెడ్డి బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు పలుసం రాజు ఐటిపాముల ప్రభాకర్ కొండూరు వెంకటేశం పోలేపాక సత్యనారాయణ బొడిగె లింగస్వామి పబ్బు స్వామి పల్లెర్ల రామచందర్ సుదర్శన్ ఈతప నరసింహ మల్లేశం కల్లెం మారయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

కరీంనగర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 17: కరీంనగర్ లోని సమ్మె శిబిరంలో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండా రాజిరెడ్డి మాట్లాడుతూ ఈరోజు తో 8 రోజులుగా ఎం ఈ ఓ %ద% డిఇఓ కార్యాలయ ము మూతపడ్డాయి, విద్యాశాఖ అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా స్తంభించినది మరియు కేజీ బీవీ, యు ఆర్ ఎస్ ,భవిత పాఠశాలలో బోధన బంద్ ఐనది,పాఠశాల విద్యావ్యవస్థ అడ్మినిస్ట్రేషన్ యు డి ఐ ఎస్ ,ఏ ఏ పి ఆర్ ఏ, ఆన్లైన్ పనులు కుంటుపడుతున్నది. ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం 13-09-2023 న హన్మకొండలోని ఏకశిల పార్క్ దీక్ష శిబిరంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, తక్షణమే పేస్కెల్ అమలు చెయ్యాలని,రీ ఎంగేజ్ విధానం తొలగించి ఉద్యోగ భద్రత కల్పించాలని,ప్రభుత్వ నియమకాలలో వెయిటేజ్ కల్పించాలని,హెల్త్ ఇన్సూరెన్స్, ఎక్స్గ్రేషియా కల్పించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి సంఘ నాయకులను పిలిచి సమస్యలు పరిష్కారం చేయ్యాలని,తక్షణమే పే స్కెల్ అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటన చేయ్యాలి.లేనిచో మా సమస్యలు తీర్చే వరకు సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె కొనసాగుతది అని అన్నారు.త్వరగా ప్రభుత్వం స్పందించి వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులని రెగ్యులర్ చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గుండా రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి చంద్రగిరి మహేష్,గౌరవ అధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షులు రవిచంద్ర, పురుషోత్తం భరత్,శ్రీనివాస్ బిస రమేష్,దీప్తి,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.....




# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

బెల్లంపల్లి డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక బెల్లంపల్లి నెన్నెల గ్రామం, లో సభ్యత నమోదు కార్యక్రమం, మొదలుపెట్టిన, టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి.మనీ రామ్ సింగ్, ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో 100 రూపాయలు కట్టి సభ్యత్వం పొందండి సభ్యత్వం పొందితే ఐదు లక్షల ప్రమాద బీమా ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు చనిపోయిన రోజు మట్టి ఖర్చుల క్రింద 10,000 పార్టీ చెల్లిస్తుంది పార్టీ మనకు చేసిన మేలు ఏమిటంటే భూస్వాముల చేతుల్లో బందీగా ఉన్న మన జీవితాలకు విముక్తి కలిగించింది ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని కలిగించింది బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు సింగరేణిలో 35 వేల నుంచి 40 వేల వరకు ఒక్క రూపాయి పైసా తీసుకోకుండా పరుగు పందెం ద్వారా ఉద్యోగాలు కల్పించింది బడుగు బలహీన వర్గాలకు విద్యావంతులుగా తీర్చిదిద్ది ఉద్యోగ అవకాశాలు కల్పించింది అందుకే పార్టీ సభ్యత్వం తీసుకోవాలి తెలిపారు. సభ్యత నమోదు లింకు ద్వారా అందరూ జాయిన్ కావాలని వారు తెలిపారు. సహచరులకు కూడా పంపండి. అని ఈ సందర్భంగా తెలిపారు.



# లగచర్ల ఫార్మా బాధిత గిరిజన రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

-అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

-బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు

పెబ్బేరు, డిసెంబర్ 17 ( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మున్సిపల్ పట్టణ అంబేద్కర్ చౌరస్తాలో,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు,మంగళవారం రోజు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి,లగచర్ల రైతుల గోసలను వినతిపత్రం రూపంలో సమర్పించి నిరసన తెలియజేసిన పెబ్బేరు పట్టణ, మండల ప్రజాప్రతినిధులు ,నాయకులు ,కార్యకర్తలు,. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లగచర్ల గ్రామంలో జరిగిన సంఘటనలు మళ్లీ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రములో ఎక్కడ పునరావృతం కాకుండా చూసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉంది.తక్షణమే లగచర్ల రైతులను జైలు నుంచి విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ లో ఉద్యమాన్ని తీవ్రత చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్ర స్వామి,దిలీప్ కుమార్ రెడ్డి, గోపి బాబు, జి రామకృష్ణ, విశ్వరూపం,నాగిరెడ్డి,వెంకటేష్, సురేష్ బాబు నాయకులు ,ప్రజాప్రతినిధులు ప్రముఖులు పాల్గొనడం జరిగింది.



# దమ్మన్నపేటలో రోడ్డుపైనే ప్రైవేటు వాహనాలు

# బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఇబ్బంది..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 17రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో రోడ్డుపైనే వాహనాలు నిలబడం వలన అటుగా వస్తున్న సిరిసిల్ల డిపో మల్లారెడ్డిపేట వెళ్లే బస్సు వయా దమ్మన్నపేట మీదుగా వెళుతుండగా రోడ్డుపై ప్రైవేటు వాహనాలు నిలపడం వలన ప్రయాణికులు దాదాపు 30 నిమిషాలకు పైగా బస్సులోనే ఉండిపోవడం జరిగింది అసలే ఇరుకుగా ఉన్న రోడ్డులో బస్సు నిలపడంపై ప్రయాణికులు అసహన వ్యక్తం చేశారు ప్రయాణకుల అవసరాల దృశ్య ఇరుకు రోడ్డులో సైతం బస్సులను నడిపిస్తే రోడ్డుపైనే ప్రైవేటు వాహనాలు నిలిపి బస్సులో ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నారని వాపోతున్నారు ఇప్పటికైనా దమ్మనపేట స్థానికులు రోడ్డుపై ప్రైవేట్ వాహనం నిలపకుండా బస్సు ప్రయాణకులకు ఇబ్బంది కలగకుండా చూడాలని లేనిచో రానున్న రోజుల్లో బస్సులో నిలిపివేసే ప్రమాదం ఉన్నదని ఇప్పటికైనా రోడ్డుపై ప్రైవేటు వాహనాలు నిలబకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని స్థానికులను ప్రయాణికులు కోరుచున్నారు



# వేములవాడ టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో యువతి, యువకులకు

# నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో కూడిన ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా

వేములవాడ, డిసెంబర్ 17తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 19వ తేదీ లోపు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో పేరు నమోదు చేసుకోగలరు.వేములవాడ టౌన్ పరిధిలో డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని యువతీ యువకుల కోసం వేములవాడ టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్., ఆదేశానుసారం నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా వేములవాడ టౌన్ పరిధిలోని డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని వారి కోసం వేములవాడ టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మెళ నిర్వహించి డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని ఆసక్తి గల 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఈ నెల డిసెంబర్ 19 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు (%రాజా వీజుమీ,"రాజా,నా= జూ=ణ% ) తో వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేరు నమోదు చేసుకోవాలని,పేరు నమోదు చేసుకున్న వారికి డ్రైవింగ్ టెస్ట్ లు నిర్వహించి,అందులో అర్హత సాధించిన వారికి తదనంతరం లైసెన్స్ లు జారిచేయడం జరుగుతుందన్నారు.నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మేళ బి. వీర ప్రసాద్ , ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వేములవాడ టౌన్




# కెసిఆర్ ముఖ్యమంత్రి చేయడమే మా లక్ష్యం

- రెండు లక్షల కేటీఆర్ సైన్యంతో అధికార పార్టీ హామీలపై యుద్ధభేరి.

- కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్




ముస్తాబాద్ డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర వ్యాప్తంగా కేటీఆర్ సేన బలోపేతంలో భాగంగా అన్ని నియోజకవర్గాలలో కమిటీలు ఏర్పాటు చేస్తూ 2 లక్షల ఆర్మీని తయారుచేసి మరొక్కసారి కేసీఆర్ ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ఈ ఆర్మీ పనిచేస్తుంది. అందులో భాగంగా మంగళవారం రోజున హైదరాబాద్ జిల్లాలోని ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షులుగా బుర్ర కార్తిక్ నియమించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ .ఈ సందర్భంగా మెంగని మనోహర్ మాట్లాడుతూ కేటీఆర్ సేనను రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కమిటీలు వేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కేటీఆర్ సేనను బలోపేతం చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చేటువంటి ప్రతి పిలుపును అందుకొని ప్రజల పక్షాన కేటీఆర్ సేన పనిచేస్తుందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని, అన్యాయాన్ని ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకుపోతూ ముందుకు పోతుందన్నారు.

# రెండో రోజు దీక్షలను ప్రారంభించిన ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్..

- ఆదివాసులు సాగు చేస్తున్న భూమికి పట్టాలు ఇవ్వాలి..

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 17ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రిలే నిహార దీక్షలు రెండో రోజు కు చేరుకున్న నేపథ్యంలో ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ రెండో దీక్షలను ప్రారంభించారు. కొమరం భీం కాలనీ ఆదివాసి సాగు చేస్తున్న భూమిపై సి ఆర్ పి145 సెక్షన్ పెట్టి ఆదివాసి కుటుంబాలను చిన్నాభిన్న చేస్తున్నారని,ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని ఆయన ఆరోపించారు.జి ఎస్పీ చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయక పోవడం వల్లనే ఆదివాసీలు రోడ్డు ఎక్కాలసిన దుస్థితి దాపరించిందని అన్నారు. సాగులో ఉన్న భూములను గిరిజనేతరులు కుట్ర చేసి అధికారులను తప్పు త్రోవ పట్టిస్తున్నారన్నారు. అధికారులు విజ్ఞతతో ఆలోచించి న్యాయం చేయాలని కోరినారు. ఎల్ టి ఆర్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అఖిల భారత పెన్షనర్ల దినోత్సవం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,17)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో అఖిల భారత పెన్షనర్ల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని సీనియర్ పెన్షనర్ లైన కె. హనుమండ్లు, సిహెచ్. నారాయణరెడ్డి. టి. నర్సయ్య అను వారిని సన్మానించడం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా మండల శాఖ గౌరవాధ్యక్షులు సి. రామరాజు మాట్లాడుతూ డి ఎస్ నకారా గారు పెన్షనర్ల సమస్యలపై పోరాటం చేసి పెన్షనర్ల హక్కును కాపాడారని, పెన్షన్ అనేది యజమాని దయాదాక్షిణ్యము కాదు అని అది ఉద్యోగి హక్కు అని, గతంలో చేసిన సేవలకు గుర్తింపు మాత్రమే అని, పదవి విరమణ అనంతరము అతని వృద్ధాప్య జీవితం గౌరవంగా ఉండాలని, అటువ స్వతక్తి పై జీవించాలని అన్నారు పెన్షనర్ల సమస్యలపై పోరాడిన డి ఎస్ నకారా, చిరస్మరణీయులు అని . ప్రతి పెన్షన్ దారు వారిని ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ద్యావనపల్లి శ్రీహరి దండు రాజ మల్లయ్య, కమిటీ సభ్యులు మల్యారి వెంకటయ్య, మారం చంద్రయ్య, భూమయ్య, పాల్గొనినారు



# మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ లకు సమీక్ష సమావేశం

సిరిసిల్ల, డిసెంబర్ 17.(తెలంగాణ పత్రిక):వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంతరావు రాజన్న సిరిసిల్ల అధ్యక్షతన జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ లకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గల సిబ్బంది గర్భవతులను గుర్తించి వారికి అన్ని విధాల చెకప్ లు చేయించి నార్మల్ డెలివరీ కొరకు గవర్నమెంట్ హాస్పిటల్ కు ప్రోత్సహించాల్సిందిగా సూచించినారు. అన్ని కేంద్ర ఆరోగ్య పథకాల లక్ష్యాలు సాధించాలని లేని ఎడల చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ వో లు డాక్టర్. రజిత , డాక్టర్ అంజలి, డి డి ఎం కార్తీక్, సి హెచ్ ఓ బాలచంద్రం, డెమో రాజకుమార్, బాలయ్య పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వేన పరిశీలించిన జిల్లా కలెక్టర్...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:17ముద్దూర్ మండలం సులేమాన్ ఫారంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఇతర సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. సర్వే చేసే సమయంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా, ఇప్పటివరకు ఎన్ని గృహాలు సర్వే చేశారు, అన్న వివరాలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. యాప్ సరిగా పనిచేయకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని కార్యదర్శి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని పేదలందరి వివరాలను సేకరించి అర్హులైన వారిని గుర్తించి, నిర్దేశించిన టార్గెట్ ను పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎక్కడ తప్పులు దొరకకుండా అక్రమాలకు తావివ్వకుండా సర్వే పూర్తి చేయాలన్నారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహంతో ,రుద్రూర్ తహసీల్దార్ తారాబాయి, ఎంపీడీవో సురేష్ బాబు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు





**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్న అరాచకాలను,అణిచివేతల నుంచి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని విజ్ఞప్తి భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోంది. అన్నిటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారు.పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోంది.ఈ కాంగ్రెస్ సర్కార్ రాజ్యాంగ వ్యతిరేకంగా అడుగడుగునా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలని,మీరు బుద్ధి చెప్పాలని కోరుకుంటూన్నాం. స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. ఓసారి ఫార్మా విలేజ్ అని,మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని,మాయమాటలు చెప్తూ ఏదోలాగా రైతన్నల భూములను లాక్కొని ఆదానికి, తన అల్లుడికి అప్పజెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా నిరంకుశంగా,పాషవికంగా పేద రైతన్నల పైన మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము.కొడంగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ...తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరిజన రైతుల పైన చేస్తున్న అరాచకాలను, అణిచివేతను,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ ను మీ దృష్టికి తెస్తున్నాము.అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి,రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను,పోలీసుల అణిచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని చేస్తున్నాము లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి,వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని,రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత అయిన మీకు విజ్ఞప్తి చేస్తున్నాం.

## పేదలకు అండగా ఇందిరమ్మ ప్రజాపాలన

**-మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు చిట్యాల తిరుపతి**



**నర్సంపేట డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నల్లబెల్లి మండలకేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు చిట్యాల తిరుపతి మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో 6 గ్యారంటీ హామీల్లో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మంజూరు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఇందిరమ్మఇండ్ల మంజూరు కొరకు ఇంటింటి సర్వే అధికారులు నిర్వహిస్తున్నారు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సారాధ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయి గ్రామాల్లోకి వచ్చే సర్వే అధికారులకు సహకరించి దరఖాస్తుదారులందరూ అధికారుల వద్ద ఉన్న యాప్ లో వారి వివరాలను నమోదు చేయించుకోగలరని కోరుచున్నాము రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే మాధవ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని నల్లబెల్లి మండల పక్షాన తెలియజేస్తున్నాం అలాగే సర్వే అధికారులు ఇంటింటి సర్వేలో పారదర్శకంగా సర్వే నిర్వహించి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులుసర్వేఅధికారులతో పాల్గొనాలని తెలియజేస్తున్నాం ఈ సమావేశంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాలోత్ మోహన్ నాయకులు జిల్లా మునీందర్ నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్ రుద్రగూడెం అధ్యక్షులు అజ్మీరా తిరుపతి నారక్కపేట వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి నాయకులు చిట్యాల ఉపేందర్ రెడ్డి మామిండ్ల ఐలయ్య బైకని కోటి మాలోత్ ప్రతాప్ సింగ్ ఆవుల ఐలయ్య సిద్దురి ప్రభాకర్ పాల్గొన్నారు.

## లక్ష్మీ భవానికి ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలి

**-లక్ష్మీ భవాని దుస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం**

**- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**





**తెలంగాణ పత్రిక ప్రతినిధి** /ఖమ్మంఖమ్మంలో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థిని లక్ష్మీ భవాని ఎలుకల దాడికి గురై, సరైన వైద్యం అందక, కాలు, చేయి చచ్చుబడిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. లక్ష్మీ భవాని ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఢిల్లీ నుంచి ఘటన గురించి తెలుసుకుని, విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి పై వాకబు చేశారు. ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత విద్యార్థిని హైదరాబాద్ కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఏడాది కాలంగా సంక్షేమ హాస్టళ్లలో సరైన సౌకర్యాలు, మంచి ఆహారం అందక విద్యార్థులు తరచూ అనారోగ్యాల బారిన పడటం.. ఆస్పత్రుల పాలవుతున్నా ప్రభుత్వంలో చలనం రావడం లేదని విమర్శించారు. హాస్టళ్లలో వసతుల గురించి ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రశ్నిస్తే.. ప్రభుత్వం ప్రతిష్టకు పోయి నిరుపేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి.. సంక్షేమ హాస్టళ్లలో సరైన మౌళిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు

## అనీమియా బాధితురాలికి సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత..

**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..**



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17:**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో శ్యామల (38) అనీమియా వ్యాధితో వారికి కావలసిన బి పాజిటివ్ రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారికి కావలసిన రక్తాన్ని కరక్ వాడి గ్రామానికి చెందిన సంగోల్ల రజనీకాంత్ మానవతా దృక్పంతో వెంటనే స్పందించి కెవిఎస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేయడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో రక్త నిలువలు లేకపోవడం వలన వివిధ చికిత్సల నిమిత్తమై వచ్చే పేషెంట్లకు సకాలంలో రక్తం దొరకడం లేదని రక్తదానానికి యువత ముందుకు రావాలని అన్నారు. రక్తదాతకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ప్రసాద్,కేబిఎస్ రక్తనిధి ప్రతినిధులు జీవన్,వెంకటేశ్ లు పాల్గొనడం జరిగింది.

## గ్రామపంచాయతీల పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల

**ఎంపీడీవో జయరాం నాయక్..**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి 18** మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం. మండల పరిషత్ గ్రామపంచాయతీల ఓటర్ల ముసాయిదా మరియు తుది జాబితా, మండల మరియు జిల్లా డెవలప్మెంట్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ఓటర్ల సంఖ్య ఆధారంగారాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం నిన్న మండలము లోని అన్ని 54గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రకటించటం జరిగింది.మరియు అన్ని గ్రామ పంచాయతీల యొక్క పోలింగ్ కేంద్రాల తుది జాబితాలను మండల పరిషత్ కార్యాలయం నవాబ్ పేట లో ప్రకటించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు జయరాం నాయక్ ఎంపీఓ బద్రి నాయక్ జిల్లా అధికారులు మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వెల్లెములలో వెల్నెస్ కేంద్రాన్ని ఏర్పాటు

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 17:**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత గ్రామమైన బ్రాహ్మణ వెల్లేములలో ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బ్రాహ్మణ వెల్లేముల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను ప్రారంభించిన విషయం తెలిసిందే. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రాహ్మణ వెల్లెములను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే తన కలల ప్రాజెక్టు బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ను ప్రారంభించడం జరిగింది.బ్రాహ్మణ వెల్లంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తో పాటు ,బ్రాహ్మణ వెల్లెములను పర్యాటకంగా, అలాగే ఇతర అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు మంత్రి చర్యలు తీసుకుంటున్నారు .ఇందులో భాగంగా బ్రాహ్మణ వెల్లెములలో ఒక వెల్నెస్ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేసేందుకు ఆయన కృషి చేస్తున్నారు.రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వెల్ నెస్ కేంద్రం ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసి వెల్నెస్ కేంద్రం ఏర్పాటు పై చర్చించారు.బ్రాహ్మణ వెల్లెముల వద్ద నీటిపారుదల సౌకర్యం కలిగి ఉండడం,నల్గొండకు కేవలం 20 నిమిషాల ప్రయాణ వ్యవధిలో ఉండడం, హైదరాబాద్ కు దగ్గరగా ఉండడం, అంతేకాక హెలిప్యాడ్,బిటి రహదారులు కలిగి ఉండడం, ప్రాజెక్టును సందర్శించేందుకు సెలవు దినాల్లో నల్గొండ ఇతర చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఎక్కువమంది సందర్శకులు వచ్చే అవకాశం ఉందని,అందువలన ఇక్కడ వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అన్ని రకాలుగా అనుగుణంగా ఉందని, ఇందుకు అవసరమైన భూమిని ప్రభుత్వం తరఫున ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వెల్నెస్ కేంద్రం ప్రతినిధులకు తెలిపారు.బ్రాహ్మణ వెల్లెములలో వెల్నెస్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలం,ప్రభుత్వంతో ఒప్పందం, నియమ ,నిబంధనలు ,కావలసిన సౌకర్యాలు, తదితర అంశాలపై వెల్నెస్ కేంద్రం ప్రతినిధులు రాజేందర్ జిల్లా కలెక్టర్ తో చర్చించారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

## లగచర్ల ఘటనపై బగ్గుమన్న బిఆర్ఎస్ నాయకులు

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కావాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం..**




**చిగురుమామిడి,డిసెంబర్17(తెలంగాణ పత్రిక):**కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామ రైతులపై పెట్టిన కేసులను,వారికీ బేడీలు వేసి దాదాపు 35రోజులు జైల్లో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ. భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపు మేరకు,హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం చిగురుమామిడి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందని అన్నారు.దాదాపు 40రోజులుగా తము చేయని తప్పుకు,తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు తమ భూమి ప్రభుత్వం గుంజుకుంటుంది మేం ఇయ్యమని చెప్పిన పాపానికి లగచర్ల గ్రామానికి సంబందించిన గిరిజన రైతులు,దళిత రైతులు, బలహీన వర్గాల రైతులను దాదాపు 30రోజుల పైచిలుకు జైల్లో పెట్టి,వాళ్లకు సంకెళ్లు వేసి వాళ్ళ పైన థర్డ్ డిగ్రీ ని ప్రయోగించిన దుర్మార్గపు ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలు,అణచివేతల నుంచి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి రైతన్నలను కాపాడాలని,లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లలో నిర్భందించి,రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ,అణచివేత విధానాలను మానుకోవాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశా మన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి అంజయ్యతో పాటు రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి,రైతు బందు సమితి జిల్లా సభ్యుడు సాంబారి కొమురయ్య,మండల నాయకులు దుడ్డెల లక్ష్మినారాయణ,మండల పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం,బీసీ సెల్ అధ్యక్షులు హన్మాండ్ల సత్యనారాయణ,మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్,కొమ్ము కొమురయ్య సదానందం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నారు



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 17 తెలంగాణ పత్రిక**సమగ్ర శిక్ష ఉద్యోగులు కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నారు.%వీ=జ% లో పనిచేస్తున్న %వీ×ూ% కో ఆర్డినేటర్లు, %జు×ా% లు,మెసెంజర్లు,పాఠశాలలో పనిచేస్తున్న %జ=ా% లను రెగ్యులైజ్ చేయాలనీ, వారికీ ఉద్యోగభద్రత కల్పించాలని కోనపూర్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా అయ్యాల సంతోష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జూనియర్ కాలేజిలో కాంట్రాక్టు పద్దతిలో ఉన్నవారికి,గురుకులాల్లో %జ=% పనిచేసిన వారికీ కూడా రెగ్యులజ్ చేశారు.%జ=ా% లు, %వీ×ూ% కో ఆర్డినేటర్ లు,%జు×ా% లు,మెసెంజర్ లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గత 20 సంవత్సరాలనుండి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారు కావున వారికీ పే స్కేల్,ఆరోగ్య భీమా కల్పంచి,విధి నిర్వహణలో మరణించిన వారికీ 20 లక్షల ఎక్ష్ గ్రెషియాచెల్లించాలని అన్నారు.కావున తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా వారికీ ఉద్యోగ భద్రత కల్పించాలని,సరియైన వేతనం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్,ఉపాధ్యాయులు షహీద్, ప్రవీణ్,సాయిరాం,రాధా,విజయ్, హీరాలాల్,శ్రీకాంత్ రెడ్డి,సంతోష్ రెడ్డి,హన్మాండ్లు,శ్రీనివాస్,సునీత,భూమేష్ సత్యనారాయణ తదితరులు.

## భరతనాట్యం లో జాతీయ స్థాయి ప్రతిభ కనబర్చిన విద్యార్థినికి సన్మానం



**బెల్లంపల్లి డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక)** :కాసిపేట మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థిని కోట సాయి మనోజ్ఞ జాతీయ స్థాయి భరతనాట్య కళ ప్రతిభ కనబర్చి, ఇటీవల 24 గంటల గిన్నీస్ రికార్డు కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పాఠశాల లో సత్కరించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు.సోమవారం పాఠశాలలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి అంజయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ సన్మానించారు. ఈ సందర్భంగా సాయి మనోజ్ఞ ను డిఐఈఓ, ప్రిన్సిపాల్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమల్లయ్య, గణేష్, మోహన్, చైతన్య స్రవంతి, సుష్మా మాధురి, స్వప్న రాణి తదితరులు పాల్గొన్నారు.

## లాగచెర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17**:లాగచెర్ల గిరిజన రైతు లకు బేడీలు వేసి వారిపై థార్డు డిగ్రీ ప్రయోగించిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కీ వెతిరేకంగా మంగళవారం డా.అంబేద్కర్ కి వినతి పత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకులు మాచారెడ్డి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పగడాల బాలచంద్రం,

సీనియర్ బిఆర్ఎస్ నాయకులు భూక్యా నర్సింలు.అజీజ్.మాజీ సర్పంచులు హంజినాయక్ సుదర్శన్ గౌడ్, హెమ్లా నాయక్. శ్రీశైలం.మాజీ ఎంపీటీసీ ఏడపల్లి శ్రీనివాస్, ఘనపూర్ (ఎం) ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్ బిఆర్ఎస్ నాయకులు రాజు, బిక్షపతి, దేవయ్య, చంద్రం, సల్ల భూమయ్య, అబ్దుల్ ఖాన్, బట్టు రమేష్,అక్కాపూర్ ఉప సర్పంచ్ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పక్కాగా నిర్వహించాలి





### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17: మంగళవారం బిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ళ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని, లబ్ధిదారురాలు పూర్తి సమాచారాన్ని సేకరించి యాప్ లో పొందుపరచాలని తెలిపారు. ప్రస్తుతం నివసిస్తున్న ఇల్లుతో పాటు లబ్ధిదారురాలు ఫోటో, స్వంత ఇల్లు అయితే డాక్యుమెంట్లు, లేదా ఇంటి పన్ను చెల్లించిన రసీదు లను యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఇల్లు కట్టుకొనుటకు గల స్థలము దాని డాక్యుమెంట్లను యాప్ లో పోందుపరచాలని తెలిపారు. వారి జీవన స్థితి గతులను, కుటుంబ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని రజిత, డివిజనల్ పంచాయతీ అధికారి పి.వి.శ్రీనివాస్, తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామంతపూర్ బగాయత్ కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా





### -ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక)రామంతపూర్ భగయత్ బాలకృష్ణ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రత గా ఉండడం వలన విష జ్వరాల బారిన పడుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి 71,40,000 వ్యయంతో డ్రైనేజీ లైను మంజూరు చేయించడం జరిగింది వారు మంగళవారం మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్న నాగేశ్వరావు తో కలిసి కాలనీలో పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి కాలనీలో ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటన్నిటిని త్వరలో పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు జహంగీర్ -గౌరవ అధ్యక్షులు ,స్వామీ -కాలనీ అధ్యక్షులు ,మహేశ్వర్ రెడ్డి -గౌరవ అధ్యక్షులు ,నరసింహ రెడ్డి ,విజేందర్ రెడ్డి ,నాగేష్ ,రాములు ,మల్లేష్ ,జాన్ ముల్లార్ ,శోభన్ ,కాశం గౌస్ బిఆర్ఎస్ నాయకులు సురం శంకర్ ,చాంద్ పాషా ,నరేష్ ,బోసాని పవన్ ,ప్రశాంత్ గౌడ్ , మహేందర్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,అనంద్ , సాయి ,సురేష్ తదితరులు పాల్గోన్నారు

## తండాలను గ్రామ పంచాయతీలో నే కొనసాగించాలి..

### -అసెంబ్లీలో మంత్రిని కోరిన ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక) వర్ధన్నపేట మున్సిపల్ పరిధి లోని తండాల లో గత నా అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తండ వాళ్ళ దగ్గరికి వెళ్తే వాళ్ళు మమ్మల్ని మున్సిపాలిటీ లో నుంచి తీసి మా తండాలను గ్రామ పంచాయతీలు చేయాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. తాను ఎన్నికల ముందు వారి అభ్యర్థిత్వాన్ని స్వీకరించానని, నేను గెలిచిన తర్వాత పరిష్కరిస్తా అని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో తండా వాసుల ప్రస్తావన పై మాట్లాడి గ్రామ పంచాయతీ గా మార్చే విధంగా కృషి చేయాలని అసెంబ్లీ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సంబంధిత మంత్రి ని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో మా ప్రస్తావనపై మాట్లాడి గ్రామ పంచాయతీలుగా తీర్చిదిదెందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి తండ వాసులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిలుక నగర్ లో అధ్వాన్న పరిస్థితుల్లో డ్రైనేజీ సమస్యలు, పట్టించుకోని అధికారులు నాయకులు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక)చిలుక నగర్ డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయం బొడ్రాయి దగ్గరలో పెద్ద బాయి దగ్గర డ్రైనేజీ మ్యాన్వల్ పూర్తిగా కుంగిపోయిప్రమాధకరంగా మారింది ఈ దుస్థితి గురించి పలుమార్లు అధికారులకు రాజకీయ నాయకులకు తెలిపిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు ఇలాంటి పరిస్థితులు వార్డు మొత్తములో కోకొల్లలుగా వున్నాయి అయినా ముఖ్యంగా వార్డ్ ఆఫీసు పరిధిలోని చుట్టుపక్కల అన్ని దారులు ఇదేవిధంగా వుండడం చాలా దురదృష్టకరం ప్రతి కార్యక్రమానికి ఈ బొడ్రాయి దారి గుండానే అధికారులు రాజకీయ నాయకులు నిత్యం రాకపోకలు సాగిస్తారు కానీ పక్కనే వుండే ఈ దుస్థితులను మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అయినా కూడా ఏ ఒక్కరూ కూడా బాధ్యతగా పట్టించుకోవడం లేదు అధికారులు నాయకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు కావున ఇకనైనా మీరు కళ్ళు తెరుస్తారని భావిస్తున్నాము లేని యెడల ఈ పరిస్థితులపై జిహెచ్ఎంసి ఆఫీసు ముట్టడికి పిలుపునివ్వడం జరుగుతుంది అని చిలుక నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ అన్నారు, ఇకనైనా ఇలాంటివి వుండకుండా అధికారులు రాజకీయ నాయకులు బాధ్యతగా ఉంటారని భావిస్తున్నాము.

## అంబేత్కర్ విగ్రహాలకి వినతి పత్రం అందచేత





### – నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

నర్సంపేట డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాను సారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో అంబేత్కర్ విగ్రహాలకి వినతి పత్ర%శీ% అందచేసిన బిఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులు.లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓడీసీఎంస్ చైర్మెన్ , పట్టణ పార్టీ అద్యక్షులు,జిల్లా పార్టీ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు, సర్పంచ్లు,ఎంపిటిసి, కౌన్సిలర్స్, మండల నాయకులు మండల అనుబంధ కమిటీ బాధ్యులు,యూత్ నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమైన డ్రైవర్ కి సంవత్సరం ఆరు నెలలు జైలు శిక్ష.



కొనరావుపేట, డిసెంబర్ 17.(తెలంగాణ పత్రిక):నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమైన డ్రైవర్ కి సంవత్సరం ఆరు నెలలు(18 నెలల) జైలుశిక్ష విధిస్తూ ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సేసన్స్ జడ్జి ప్రేమలత తీర్పు వెల్లడించినట్లు చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు వివరాల మేరకు... తేదీ.12 జనవరి 2014న కొనరావుపేట మండలానికి చెందిన గడిపల్లి మల్లేశం, తాటకర్ల శంకర్లు పనిమీద సింగరవేణి కిషన్ అనే వ్యక్తి నడుపుతున్న ట్రాక్టర్ ఎక్కారు డ్రైవర్ కిషన్ ట్రాక్టర్ ని నిర్లక్ష్యంగా అతివేగంగా నడపడంతో ట్రాక్టర్ బోల్తాపడగా ట్రాలీలో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మృతుల బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి విచారణ అధికారి మాలకొండ రాయుడు కిషన్ పై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాకాలు చేశారు ప్రాస్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా కొనరావుపేట ఎస్సై సూచనల మేరకు కోర్ట్ కానిస్టేబుల్ మోహన్ సాక్ష్యులను ప్రవేశపెట్టగా కేసు యొక్క పూర్వాపరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఇదే తీర్పును సవాలు చేస్తూ నిందుతుని తరుపున న్యాయవాది జిల్లా కోర్టులో అప్పిలుకు వెళ్లగా ఈరోజు నేరస్తుడైన సింగరేణి కిషన్ కు సంవత్సరం ఆరు నెలలు (18 నెలల) శిక్ష విధిస్తూ జిల్లా జడ్జి తీర్పునిచినట్లు చందుర్తి సి.ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన తక్కల్లపల్లి రవీందర్ రావు



నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ డీసీసీ అధికార ప్రతినిధి
నర్సంపేట డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)
నర్సంపేట ఖానాపూరం మండలం అశోకనగర్ గ్రామనికీ చెందిన కుమ్మరి సమ్మయ్య మరణించగా వారి మృతదేహంపై పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన మరియు ఇటీవల మరణించిన జాడి వినయ్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన తక్కలపల్లి రవీందర్ రావు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులుఎల్ది శ్రీనువాస్ గౌడ్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపని అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్నా, సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ మాజి వార్డ్ మె%శీ%బార్ పొనుగోటి ప్రవీణ్, ఎస్ సి.సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్, కర్ల రాజేందర్ఈసం నరసయ్య కొంతం రాజు తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక)ఉప్పల్ డివిజన్ పరిధిలోని స్వరూప్ నగర్ కాలనీకి సంబంధించిన నర్సమ్మ గారి అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి ,నవీన్ తెలియజేయడంతో...అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ?1,50,000/- ,ఉప్పల్ భారత్ నగర్ కు చెందిన నిక్షయంతి ?1,00000/-రూపాయలు మంజూరు చేయించి, ఈరోజు ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి గారు అందజేశారుఈ కార్యక్రమం లో బజారు జగన్నాథ్ గౌడ్,తుమ్మల దేవి రెడ్డి కుమార్ ,హరి బాబు,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెక్ విత్ డ్రా పేరిట మోసం..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:17 బ్యాంకులో చెక్కు ద్వారా డబ్బులు విత్ డ్రా చేసేందుకు వచ్చిన ఓ వృద్ధుడిని గుర్తుతెలియని వ్యక్తి మాయమాటలతో మోసగించాడు. ఈ ఘటన నందిపేట్ లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ లో తన్నూరి నాగన్న అనే వృద్ధుడు నగదు డ్రా చేసేందుకు చెక్కు తీసుకొని రాగా, గమనించిన ఓ వ్యక్తి అతని వద్దకు వచ్చి.. తనకు క్యాషియర్ తెలుసని, డబ్బులు త్వరగా డ్రా చేసి ఇస్తానని నమ్మించారు. నాగన్న వద్ద ఉన్న చెక్కును తీసుకొని రూ 26 వేలు డ్రా చేసుకొని అక్కడినుంచి పారిపోయాడు. దీంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## భారీగా పడిపోయిన ఎండుమిర్చి ధర..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:17 ఎండు మిర్చి ధర క్వింటాకు రూ.7 వేల వరకు తగ్గడంతో రైతులు లబోది ఇవ్వమంటున్నారు. గత ఏడాది ఇదే నెలలో క్వింటాకు ఎండు మిర్చి గరిష్టంగా రూ 23 వేలు పలకగా, ప్రస్తుతం రూ 12 వేల నుంచి రూ 16 వేలు పలుకుతోంది విదేశీ మార్కెట్ కు మిర్చి ఎగుమతులు తగ్గడమే ధరల తగ్గింపునకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలో మిర్చి అత్యధికంగా సాగుతున్న సంగతి తెలిసిందే.

## యస్సి వర్గీకరణ పై ముఖ్యమంత్రి చొరవ చూపాలి



మఠంపల్లి, డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)సుప్రీం కోర్టు తీర్పుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి యస్సి వర్గీకరణ చేపట్టాలని మాదిగ జర్నలిస్టు ఫోరమ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మఠంపల్లి లో ఆయన విలేఖర్ల తో మాట్లాడుతూ కమీషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ఉద్యోగాల ప్రక్రియ మొదలు పెట్టాలని ప్రభుత్వం మాల సోదరుల ఒత్తిడికి తల ఒగ్గి మాదిగలకు అన్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయకుండా యస్సి వర్గీకరణ ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఈసమావేశంలో మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ పాల్గొన్నారు.

## వేగాంతంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



తెలంగాణ పత్రికనాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలములో వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుంది. 10 క్రమంలో శాంతిపురం గ్రామపంచాయతీలో ఇంద్ర మహిళ సర్వే నిర్వహించిన గ్రామపంచాయతీ సెక్రటరీ ఎండి అల్తాఫ్ . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ చారకొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనిశెట్టి నాగేంద్ర పాల్గొన్నారు.

# చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ మంజూరు



## -ఎమ్మెల్యే దొంతి కి ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

నర్సంపేట డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి) చెన్నారావుపేట మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంజూరు చేసినట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ గత 10 ఏళ్ల అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని కానీ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ సౌకర్యాన్ని తీసుకువచ్చారని ఆయన అన్నారు.పేద ప్రజలు ఇబ్బందులకు గురి కావొద్దని వైద్యం త్వరగా అందించాలనే దృడ సంకల్పంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ప్రత్యేక చొరవతో నేడు మండల కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర రాజ నర్సింహ కి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేసారు..నర్సంపేట నియోజకవర్గ అభి వృద్దే ధ్యేయంగా ఆహార్నిషలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే దొంతి కి మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధు సుధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ జోరు వీరయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్ నాయకులు చేవ్వ వెంకన్న మెంతుల రమేష్ నారాయణ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు..

# సాంస్కృతిక,చిత్రలేఖనం పోటీలలో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ



సుల్తానాబాద్,డిసెంబర్-17 (తెలంగాణ పత్రిక) : జిల్లా స్థాయి సాంస్కృతిక, చిత్రలేఖనం పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించారు.ఈ నెల 15 న గోదావరిఖని పట్టణం యైటింక్లయిన్ కాలనీలోని స్పందన మోడల్ స్కూల్ లో నిర్వహించిన జిల్లాస్థాయి సాంస్కృతిక, చిత్రలేఖనం పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ మాట్లాడుతూ, ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి జానపద నృత్యం, చిత్రలేఖనం పోటీలలో 3 మొదటి బహుమతులను పొందారని,విద్యార్థులకు కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నామని అన్నారు. చదువు, క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో సైతం మా విద్యార్థులు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు అభినవ శబరిమలలో మహా పడిపూజ, అయ్యప్ప జాతర మహోత్సవం



జిల్లా డిసెంబర్ 17(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ అభినవ శబరిమలగా పేరొందిన రాయికల్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వివిధ పూజలు చేయనున్నట్లు సాయి అయ్యప్ప ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెన్నమనేని నివేదిత కృష్ణారావు, వైస్ చైర్మన్ చెన్నమనేని హిమవంత రావు తెలిపారు.ఆలయంలో ఉదయం 6 గంటలకు గణపతి పూజ,9 గంటలకు మాతలచే కుంకుమ పూజ,10 గంటలకు అయ్యప్ప స్వాములతో లక్ష పుష్పార్చన, మధ్యాహ్నం 12:30 గంటలకు బిక్ష, రాత్రి 7గంటలకు నుంచి పూర్వ శబరిమల ఆలయ మేల్ శాంతి మనోజ్ ఎంబ్రాంత్రి చేతుల మీదుగా మహా పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తారు

# తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## -రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగుల పక్షపాతిగా ఉండాలి
## -ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా సమితి డిమాండ్





ఇబ్రహీంపట్నం డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక):-తెలంగాణ విద్యా శాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,తదితర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి కలెక్టరేట్ ముందు వారం రోజులుగా చేపట్టిన దీక్ష శిబిరాన్ని అఖిల భారత యువజన సవజిల్లా సమితిబృందంసందర్శించి,సంఘీభావంతెలియజేసారు.అనంతరం ఉద్యోగులు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ను రాష్ట్ర ప్రభుత్వానికి నివేధించాలని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి శివకుమార్,జిల్లా అధ్యక్షులు మధు లు సంయుక్తంగా మాట్లాడుతూ ద్వితీయ శ్రేణి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.గత 2023 సంవత్సరంలో బీఆర్ఎస్ హయాంలో నాటి తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెగ్యులర్ చేస్తామని హామీని ఇప్పుడు విస్మరించడం శోచనీయమన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మండల,జిల్లా స్థాయిలో సిస్టం అనలిస్ట్,టెక్నికల్ పర్సన్స్,ఆపరేటర్లు,డేటా ఎంట్రీ,క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్,పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్,స్పెషల్ ఆఫీసర్స్,అటెండెర్స్,తదితర వివిధ విభాగాలలో మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో ఉద్యోగులు పనిచేస్తున్నారని,రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పనిచేస్తున్నారన్నారు.వీరందరూ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నా,ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తంచేశారు.అదే విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని,ఉద్యోగ భద్రత తో కూడిన పే స్కేల్ ఇవ్వాలని,ప్రభుత్వ విద్యాశాఖ నియామకాలలో స్థిరత్వాన్ని కల్పించాలనే డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలు చేస్తున్న ప్రభుత్వం అలసత్వం వహించడం సిగ్గు చేటు అన్నారు.విద్యా శాఖను గాడిలో పెట్టాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి అదే విద్యా శాఖ ఉద్యోగుల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎద్దేవా చేశారు.రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ పరిధిలో గత వారం రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న ఉద్యోగులకు పరోక్ష మద్దతు ఇవ్వాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి,సమ్మె చేస్తున్న సమగ్ర ఆయా శాఖల ఉద్యోగులు కాకుండా వేరే ఇతర ప్రైవేట్ ఉద్యోగులతో శాఖ పనులు చేయించాలని నిర్ణయిస్తున్నారని,ఈ డీ ఈఓ చర్యలను ఏ ఐ వై ఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు అన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల ఉదాసీనత కనబర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్,మహిళా అధ్యక్షురాలు శ్రీలత,నాయకులు సాయి,ఆర్ లక్ష్మి,పద్మ ,జ్యోతి,శ్రీనివాస్ రెడ్డి,మల్లేష్,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు గణేష్,వీరేశ్,భగత్ సింగ్,మోహన్,భాను ప్రకాష్, యాకయ్య,శ్రావణ్,చిరంజీవి,సైదులు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ యోగి మందన్ స్కీం,వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత ఆర్థిక భరోసా సామాజిక భద్రత స్కీం వరం

## -కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల యుద్ధనౌక:వేముల మార్కండేయులు పిలుపు

సిరిసిల్ల, డిసెంబర్ 17.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ ప్రజలందరికీ 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల ఏజ్ గల వ్యక్తులందరూ పిఎఫ్ అవకాశం ఉంది. మనకు మనమే వ్యక్తుల కాంట్రిబ్యూషన్ ప్రభుత్వ కంట్రిబ్యూషన్ ద్వారా అసంఘటిత కార్మికులకు పెన్షన్ పథకం. చాలామంది వృద్ధులు పెన్షన్ల పై ఆధారపడుతూ జీవితం కొనసాగించడం జరుగుతుంది మందుల ఖర్చులు, కుటుంబ ఖర్చులు జీవనోపాధి నిత్యవసర ఖర్చులు పెరగడం. కుటుంబాలు కొన్ని కుటుంబాలు పిల్లల బాగుకోసం విద్య వైద్యం కోసం ఇంటి నిర్మాణం పెండ్లి ఖర్చులకు ఖర్చు చేసి చివరి క్షణాలలో ఏమి మిగల లేకపోవడం వల్ల పెన్షన్ల పై ఆధారపడుతున్న వృద్ధులను ఎంతోమందిని మనం చూడవచ్చు.. ఈ వయసులో ఆదాయం లేక పెన్షన్ లే పెద్ద ఆధారము పెద్ద దిక్కుగా మారుతున్న సమయంలో ప్రధానమంత్రి శ్రమ యోగి మందానవే పెన్షన్ పథకం ప్రతి ఒక్కరికి ఎంతో ఆధారమవుతుంది. ఈ స్కీము భవిష్యత్ తరాలకు ఒక మంచి బాటవుతుందని ప్రధానమంత్రి శ్రమ యోగి మంద పెన్షన్ స్కీమును విస్తృత ప్రచారం చేయడం జరుగుతుంది. ఇంటిముందు ప్రభుత్వం కంటి ముందు పాలన లాగా... మీ వాడలో మీ ఇంటి వద్ద సిఎస్సి సెంటర్లు ఉంటే అక్కడికి వెళ్లి మీ తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ శ్రమ కార్డు ఉన్నవాళ్లు తప్పకుండా చేసుకొనవలెను. మీ వెంట బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు తీసుకుని వెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. చాలామంది పిఎఫ్ లేదని బాధపడుతున్న వ్యక్తులు ఉన్నారు. ఈ స్కీం లో చేరడం వల్ల పిఎఫ్ ద్వారా పెన్షన్ కూడా పొందే అవకాశం ఉంది లబ్ది పొందే అవకాశం ఉంది. ఒకరి నుండి ఒకరికి కన్వర్ట్ చేసుకుని అవకాశం కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. మీ కంట్రిబ్యూషన్ చెల్లించగానే వెంటనే ప్రభుత్వం డబ్బులు వేస్తుంది. కేంద్ర ప్రభుత్వ స్కీమును ప్రతి ఒక్క అసంఘటిత కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము. పట్టణ గ్రామీణ ప్రాంతంలోని 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ స్కీములో చేరాలని కోరుచున్నాము.ఈ స్కీం పై పెద్ద ఎత్తున కరపత్రాలు పాదయాత్రలు సభలు సమావేశాలు ఏర్పాటు చేసి విస్తృ స్థాయిలో ఒక ఉద్యమం స్థాయిలో విస్తప్రచారం చేస్తామని మేము భావిస్తున్నాము ఒక ప్రణాళిక బద్ధంగా ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ర్యాలీలు కరపత్రాల ద్వారా అదేవిధంగా సభలు సమావేశాలు కూడా ఏర్పాటు చేసి లేబర్ ఆఫీసు ద్వారా విస్తప్రచారం చేస్తామని కోరుచున్నాము. మార్కెట్ మరి జన సమూహం ఉన్న ప్రాంతాలలో ఫ్లెక్సీలు కూడా అమర్చి విస్తప్రచారం చేస్తామని ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త వేముల మార్కండేయులు పిలుపునిస్తున్నారు. ఒక స్కీం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పకుండా రావాలి ప్రజలు ముందుకు వచ్చినప్పుడే ఆ స్కీం విజయవంతం అవుతుంది కేంద్ర ప్రభుత్వం ఎన్నో స్కీములు పెట్టినా కూడా అవి క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు కొందరు సామాజిక సేవా కార్యకర్తలు ఇంటింటికి గడపగడపకు తిరిగి ఇట్టి విషయాన్ని ప్రచారం చేయడానికి సంకల్పించడం అంటే ఎంతో సంతోషంగా విషయం దీనికి ప్రజల మద్దతు స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు అంబేద్కర్ సంఘాలు మహిళా సంఘాలు కూడా మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉంది సంఘీభావం తెలపాలని కోరుచున్నాము

# అంగన్వాడి కేంద్రాలు మరింత మెరుగ్గా నిర్వహించాలి

## –జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## - గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని రెగ్యులర్ గా మానిటర్ చేయాలి
## - ప్రీ స్కూల్ లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి
## - పోషక లోపం గల పిల్లలకు బాలామృతం ప్లస్ సరఫరా చేయాలి





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-17 (తెలంగాణ పత్రిక):జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ, అనేమియా నివారణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమ అధికారి అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు, అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర్వైజర్ లను ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్ వాడి కేంద్రాల నిర్వహణ మరింత మెరుగు కావాల్సిన అవసరం ఉందని, పిల్లలకు యూనిఫామ్ ఎక్కడా కనపడలేదని, అంగన్ వాడి టీచర్లు సమయపాలన పాటించడం లేదని, కేంద్రాల నిర్వహణ శుభ్రంగా లేదని, ఈ పరిస్థితుల్లో వెంటనే మార్పులు రావాలని కలెక్టర్ సూపర్ వైజర్ లకు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను సకాలంలో ఓపెన్ చేయాలని, పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేయాలని, పిల్లలు శుభ్రంగా ఉండాలని, బురద, చెత్త లో ఆడుకుంటున్నట్లు పిల్లలను గమనిస్తే టీచర్ల నుంచి సూపర్ వైజర్, సిడిపిఓ వరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. సామ్, మాల్ న్యూట్రిషన్ సంబంధించి వాస్తవిక పరిస్థితులు రిపోర్ట్ చేయాలని, ఎంత ఎక్కువ మంది గుర్తిస్తే అంత మంచిదని కలెక్టర్ తెలిపారు.గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారో లేదా, ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశం పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునేలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, అంగన్ వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా పరీక్షించాలని, పిల్లలకు యూనిఫామ్ సరిగ్గా ఉండాలని, ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఉన్నఅంగన్ వాడి కేంద్రాల సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించాలని, అనవసరమైన ధర్నాలకు ఆస్కారం ఇవ్వవద్దని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను 100% మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. అంగన్ వాడి కేంద్రాలలో గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు.పోషణ లోపంతో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లలను గుర్తించాలని, వారి కోసం నిర్దేశించిన సూపర్వైజడ్ సప్లిమెంట్ ఫీడింగ్ ప్రోగ్రాం సంబంధించిన వీడియోలు గ్రూపులలో షేర్ చేస్తూ, ఆ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు.సంక్రాంతి నాటికి జిల్లాలో అనాథ శరణాయాలకు, అనాథ పిల్లలకు సంబంధించిన సంపూర్ణ వివరాలను సేకరించి నివేదిక అందించాలని కలెక్టర్ అన్నారు. ఆర్.బి.ఎస్.కే వైద్యుల వచ్చి వైద్య పరీక్షలు నిర్వసిస్తున్నారా, పిల్లలకు ఎవరికైనా గుండె సంబంధిత జబ్బులు మొదలగు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని పిల్లలకు మెరుగైన వైద్యం తక్షణం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న సఖి కేంద్రం భవనాన్ని కలెక్టర్ సందర్శించి పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి, జనవరి 1 నూతన సంవత్సరంలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఈఈ పంచాయతీ రాజ్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ రెసిడెన్షియల్ హాస్టల్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను పరిశీలించారు. సుల్తానాబాద్ లో నిర్మాణం అవుతున్న వృథాశ్రమం, బాలల సదనం పనులు పరిశీలించి, త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు నోట్ బుక్స్, స్టేషనరీ, చార్ట్స్ పంపిణీ



డిసెంబర్ 17, ( తెలంగాణ పత్రిక) చేగుంటమెదక్ జిల్లా చేగుంట లోని పెద్ద శివనూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, మిలీనియం యూత్ ప్రెసిడెంట్ అమృత రావు, చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ ఐటమ్స్, ఛార్ట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ ,,కొరారి చెప్పినట్టు దేశ అభివృద్ధి అనేది తరగతి గదులలోనే నిర్మితమవుతుంది అన్నారు,మిలీనియం యూత్ ప్రెసిడెంట్ అమృత రావు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రత పైన వీడియో ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రోడ్డు భద్రతకు సంబంధించి తాను స్వయంగా పాడినటువంటి గేయమును పిల్లలకు పాడి వినిపించడం జరిగిందిపాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ కనీసం నోట్ బుక్స్ కొనుక్కొని స్థితిలో లేని విద్యార్థులు చదువుకునే మా పాఠశాలకు సహాయ సహకారాలు అందించిన జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు సంతోషి కృతజ్ఞతలు తెలిపారు, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు మా పాఠశాలలో చేయాలని వారుకోరారు,ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, మిలీనియం యూత్ ప్రెసిడెంట్ అమృతరావ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు సంతోషి, వాలంటీర్ పోచాలు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# మండల జీపీ సిబ్బంది, కార్మికుల ముందస్తు అరెస్ట్



రాయికోడ్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 17 . రాయికోడ్ మండల కేంద్రంలోని రెండవ పిఆర్సి పరిధిలోని గ్రామపంచాయతీ సిబ్బందిని చలో హైదరాబాద్ రావాలని రాష్ట్ర పిలుపు మేరకు ఉమ్మడి మండలాల జిపి కార్మికులు సిబ్బంది బయలుదేరే వెళ్లే సమయంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం బాధాకరమని పేర్కొన్నారు జిల్లా ఉపాధ్యక్షులు సత్తయ్య మండల అధ్యక్షురాలు నిరంజన్ మాట్లాడుతూ... ఎలక్షన్లు ఇచ్చిన హామీల మేరకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరి వారిగా చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ సభను జయప్రదం చేయడానికి వెళుతున్న సిబ్బందికి కార్మికులకు అరెస్టు చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ సిబ్బందికి పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వానికి ఆమె డిమాండ్ చేసింది. నిధులు కేటాయించి పంచాయతీల శాఖ ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బందికి జనవరి 25 సంవత్సరమున ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి కోరారు. కారోబార్ బిల్ కలెక్టర్లు సహాయ కార్యదర్శులుగా నియమించాలని, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి వేతనాలు చెల్లించాలన్నారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఇన్సూరెన్స్ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి కోరారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ మండల గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సభ్యులు నిరంజన్ , సంగమేష్ మల్లమ్మ .సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ధ్యాన శిక్షణ తరగతులు

### - హార్ట్ ఫుల్ ఫౌండేషన్ మెంటర్ మంచాల కృష్ణ



కొడిమ్యాల డిసెంబర్ 17.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున హార్ట్ ఫుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు మూడు రోజుల ధ్యాన శిక్షణ తరగతులు కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా హార్ట్ ఫుల్ ఫౌండేషన్ మెంటర్ మంచాల కృష్ణ విద్యార్థులకు ధ్యానం చేసే పద్ధతిని నేర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ధ్యానం చేయడం వల్ల జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు మానసిక ఒత్తిడి దూరమవుతుందని పేర్కొన్నారు.విద్యార్థులు తమ లక్ష్యసాధనలో ముందుండాలంటే తప్పకుండా ధ్యానం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. వేణు, అధ్యాపకులు విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నిర్వాసితుల సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాలి

### - నిర్వాసితులకు న్యాయం చేసేందుకు కదిలిన ధారా సింగ్



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి తెలంగాణ పత్రిక 17ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం జరగాలని వారికి న్యాయం జరిగేందుకు పార్లమెంటులో ప్రస్తావించాలని బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ ను రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ ఢిల్లీలో కలవడం జరిగింది. ఇటీవల హైకోర్టు తీర్పు ప్రకారం వారికి ఉద్యోగాలు కల్పించాలని చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఈటెల రాజేందర్ జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని హైకోర్టు తీర్పు ప్రకారం వారికి ఉద్యోగాలు కల్పించాలని 8 వారాల్లో దీనిపై నిర్ణయం తీసుకోవాలని ఈటల రాజేందర్ సూచించారువారికి న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ ఉద్యమిస్తుందని ఆయన కలెక్టర్ కు సూచించారు.త్వరలో వనపర్తి జిల్లా అదే విధంగా చిన్నంబావి మండలంలో పర్యటించాలని ఈటల రాజేందర్ ను రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ కోరడంతో త్వరలోనే వస్తానని కార్యక్రమ ఏర్పాట్లు చేసుకోవాలని ఈటెల సూచించారు.అనంతరం ఈటల రాజేందర్ తో కలిసి భోజనం చేశారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్ క్షతగాత్రులను భారత్ కు రప్పించండి. కేంద్ర మంత్రిని కోరిన ఎంపీ అరవింద్...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:17 బతుకుదూరి కోసం దుబాయ్ వెళ్లి రోడ్డు ప్రమాదానికి గురైన శత గాత్రులను భారత్ రప్పించాలని కేంద్రమంత్రి ఎంపీ అరవింద్ కోరారు. దుబాయ్ లో రెండు రోజుల క్రితం జరిగిన బస్సు ప్రమాదంలో భారత్కు చెందిన కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు గాయపడిన వారిని భారత్ కు రప్పించే విధంగా తక్షణం చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి జయశంకర్ కు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ లేఖ రాశారు. దుబాయ్ లోని ధర్వేష్ కంపెనీలో పనిచేసే 75 మంది కార్మికులు అజ్మన్ నుండి కోర్ పక్కాన్ బస్సులో వెళ్తుండగా బ్రేక్ ఫెయిల్ అయి ఈ ప్రమాదం జరిగింది. ఈ విషాద సంఘటనలో కొంతమంది చనిపోగా అనేకమంది గాయపడ్డారు. గాయపడిన వారిని తక్షణమే స్వదేశానికి రప్పించి ఆదుకోవాలని కేంద్ర మంత్రి జయశంకర్ ను ఎంపీ అరవింద్ లేక ద్వారా కోరారు. గాయపడిన వారిలో నిజాంబాద్ పార్లమెంట్ పరిధిలో క్షతగాత్రులు ఉండడంతో అరవింద స్పందించారు.

# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ మేడారపు సుధాకర్



పాలకుర్తి డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక): మంగళవారం రోజు హరిహర కళాభవన్, సికింద్రాబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టిఆర్పిఎస్ రీ.నెం. 98/2023) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ మేడారపు సుధాకర్ ను టిఆర్పిఎస్ రాష్ట్ర విద్యార్థి విభాగ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ నియమించారు, తదనంతరం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, వికారాబాద్ జిల్లా స్పెషల్ మెజిస్ట్రేట్ నామాల అశోక్ అఖిల భారత పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఈగ మల్లేషం, నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్ మార్త రమేష్ లు డాక్టర్ మేడారపు సుధాకర్ తో ప్రమాణ స్వీకారం చేయించారుతదనంతరం డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక విద్యార్థి ఉద్యమాలు, కుల సంఘ ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించడాన్ని గుర్తించి టి ఆర్ పి ఎస్ విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారని, వెనుక బడిన పద్మశాలి, చేనేత కుటుంబాలకు చెందిన విద్యార్థులను సమీకరించి వారికి అందాల్సిన ఫలాల కోసం ఉద్యమిస్తూ, రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ సూచన మేరకు ముందుకెళ్తామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో ఏర్పడ్డ ఏకైక సంఘంలో కీలక భాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు,నా నియమానికి సహకరించిన అసోసియేట్ అధ్యక్షులు దుస్స శివశంకర్, టి.ఆర్.పి.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బాలరాజు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ డా.చందా మల్లయ్య, జనగామ జిల్లా పోపా కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, పద్మశాలి సంఘం నాయకులు చిలుకమారి వెంకటేశ్వర్లు, చిలుకమారి సోమేశ్వర్, కాటబట్టిని రమేష్, బిల్లా యాదగిరి, పాసిగంటి రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు

# మఠంపల్లి తహసీల్దార్ ను సన్మాన్నించిన ప్రెస్ క్లబ్ సభ్యులు



మఠంపల్లి, డిశంబర్ 17(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి తహసీల్దార్ మంగనాయక్ ను మంగళవారం ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు దేవపంగు బాబు ఆధ్వర్యంలో గౌరవంగా ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈసందర్భంగా తహసీల్దార్ మంగ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న విలేఖరుల సమస్యలపై ప్రభుత్వ పరంగా తాను స్పందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గోలి లచ్చిరెడ్డి, మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ పాల్గొన్నారు.

# యస్సి వర్గీకరణ పై ముఖ్యమంత్రి చొరవ చూపాలి



మఠంపల్లి, డిసెంబర్ 17,(తెలంగాణ పత్రిక) సుప్రీం కోర్టు తీర్పుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి యస్సి వర్గీకరణ చేపట్టాలని మాదిగ జర్నలిస్టు ఫోరమ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మఠంపల్లి లో ఆయన విలేఖర్ల తో మాట్లాడుతూ కమీషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ఉద్యోగాల ప్రక్రియ మొదలు పెట్టాలని ప్రభుత్వం మాల సోదరుల ఒత్తిడికి తల ఒగ్గి మాదిగలకు అన్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయకుండా యస్సి వర్గీకరణ ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఈసమావేశంలో మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ పాల్గొన్నారు.

# భాజపా బూత్ సంస్థాగత ఎన్నికల పై సమీక్షా సమావేశం

### -ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల రిటర్నింగ్ అధికారి దుబ్బ రాజశేఖర్ గౌడ్

### -జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్



పాలకుర్తి,డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో పాలకుర్తి మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన బూత్ కమిటీల పునర్నిర్మాణం పై సమీక్ష సమావేశ%శీ% ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా దుబ్బ రాజశేఖర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు నడుస్తూ బూత్ కమిటీలను ప్రతిష్ట పరచి మండలంలో ప్రతి ఒక్క గ్రామంలో బూతు పునర్నిర్మాణానికి శక్తి కేంద్రం ఇన్చార్జిలు పూర్తి సమయానికి కేటాయించి పనిచేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్.సీనియర్ నాయకులు మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు మారం రవి, పెనుగొండ సోమేశ్వర్ వేల్పుల దేవరాజు,పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్,మండల ఉపాధ్యక్షులు ఎస్ఎస్పిఎస్ డైరెక్టర్ ఈర్ల రాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు లకావత్ రవి,బీజేవైఎం నాయకులు పూజారి మహేష్ గౌడ్ పాల్గొన్నారు..

# స్వశక్తితోనే క్రీడలలో రాణించాలి...





### - క్రీడలతో పూర్తి ఆరోగ్యం.
### - ప్రతి ఒక్కరూ గొప్ప క్రీడాకారులుగా ఎదగాలి.
### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:విద్యార్థినీ, విద్యార్థులు గ్రామస్థాయి క్రీడల నుండి జాతీయస్థాయి క్రీడల వరకు ఎదగాలని, స్వశక్తితోనే క్రీడలలో రాణించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా క్రీడల అధికారి తుల రవితో కలిసి సీఎం కప్ - 2024 జిల్లా స్థాయి క్రీడలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.కలెక్టర్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలలో రాణించినప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి డబ్బే ప్రధానం కాదని ఆరోగ్యం ముఖ్యమని, క్రీడా నైపుణ్యం స్వంత శక్తితో వస్తుందని అన్నారు. గ్రామస్థాయి, మండల స్థాయి క్రీడలలో రాణించి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా యంత్రాంగం మంచి గుర్తింపునిస్తుందని తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ, హ్యాండ్ బాల్, అథ్లా%శీ%టిక్, యోగ , కిక్ బాక్సింగ్ క్రీడల్లో పాల్గొంటున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. క్రీడాకారుల కోసం ఎంత ఖర్చయినా వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని, క్రీడాకారులు పదిమందికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రతిభ కనపరచి జిల్లా స్థాయికి వచ్చిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో ఇక్కడ నుండి రాష్ట్ర స్థాయి కి వెళ్లలని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ క్రీడాల వల్ల దేహదారుధ్యం, క్రమశిక్షణ ఏర్పడుతుందను, ఈ క్రీడాలు అందరు ఉత్సాహంగా పాల్గొన్నరని, క్రీడలో గెలుపు ఓటమిలు సహజం ఓడినా వాళ్లు కుంగి పోకుండా గెలుపు కై ముందుకు సాగాలన్నా రు. సీఎం కప్ మన జిల్లా కి వచ్చేలా మిగతా క్రీడాకారులతో పోటీ పడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్, ఎంపీ డి ఓ లు, పి టి లు, 9 మండలాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్ దినదిన గండం బిజెపి మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 17 ( తెలంగాణ పత్రిక)మేడ్చల్ నియోజకవర్గం కీసర బీసీ బాలికల గురుకులంలో విద్యార్థినులకు విద్యార్థినిలకు ఎలకలు కరిచిన ఘటనపై గురుకులంలోకి బాధిత విద్యార్థినులను బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి కీసర మండల నాయకులు నల్ల వెంక రెడ్డి గార్లతో కలిసి పరామర్శించే ప్రయత్నం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, విద్యార్థినులను కలిసే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అనునిత్యం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం పరిపాటి అయ్యింది.. తెలంగాణలో మనుషులు ఎనుకున్న ప్రభుత్వం ఎలకలు పిల్లలు లాంటి జంతుజాలం వైపున ఉన్నటుగా వ్యవహరిస్తుంది,సంక్షేమ హాస్టళ్ళు విద్యను అభ్యసించే విద్యార్థినుల కొరకు కాకుండా ఎలుకలకు నివాసాలు ఉన్న పరిస్థితి తేటతెల్లం అవుతుంది అని పోలీసుల ద్వారా తమను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు..ఇట్టి విషయాలు ప్రజా బహుళ్యంలోకి వస్తె రేవంత్ సర్కారు పతనం కాయం అవుతుందనే బయంతో వాటిని మరుగున పరిచే ప్రయత్నం చేస్తున్నారు,ఎలుకలు కరిచి 7 మంది విద్యార్థినులు టీటీ ఇంజెక్షన్లు తీసుకున్నట్టు ప్రభుత్వ ఆసుపత్రి రికార్డులు స్పష్టం చేస్తుంటే పోలీసులు,అధికార్లు మాత్రం బొంకుడు సమాధానాలతో మభ్య పెడుతున్నారు,ఒకవైపు ఇట్లాంటి హీనమైన పరిస్థితులు ఉంటే డైట్ చార్జీల పెంపు,కామోస్టిక్ చార్జీల పెంపు అని పాలభిషేకాలు చేయించుకోవడం సిగ్గుమాలిన చర్య.పరిస్థితులు మెరుగు పడే వరకు తెలంగాణ విద్యార్థి సమాజం పక్షాన పోరాటం కొనసాగుతుంది.

# స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా నాయకుడు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక):జిల్లా ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ రామ్ భావ్ ను తన ఛాంబర్ లో మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు, న్యాయవాది ఆడెపు కుమారస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పెషల్ పిపి కి మొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ బి ఎస్ లా అసోసియేట్స్ న్యాయ సలహాదారు, న్యాయవాది డా రాజలింగు మోతె, విజిలెన్స్ అండ్ యాంటి కరప్షన్ కౌన్సిల్ విభాగం సోషల్ డిటెక్టివ్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆడెపు సురెంధర్ లు పాల్గొన్నారు.



# రాష్ట్ర నాయకులు పుట్టినరోజు సందర్భంగా వృద్ధురాలుకు దుప్పట్లు పంపిణీ...

కోటగిరి( తెలంగాణపత్రిక )డిసెంబర్ 17. కోటగిరి మండల కేంద్రంలోని రజక సంఘ అధ్యక్షులు ప్యాట్ల పెంటయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ చేస్తూ వృద్ధురాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్యాట్ల పెంటయ్య మాట్లాడుతూ.. పోచారం సురేందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉంటూ ఎల్లవేళలా ప్రజల మనసులో ఉంటూ ప్రజా సేవలు చేయాలని మనసారా కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేత్రి సత్యనారాయణ సాయిలు ప్యాట్ల బాలయ్య శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు భిక్ష...

చిగురుమామిడి,డిసెంబర్17 (తెలంగాణ పత్రిక):చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం పెండెం కిషన్ అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అయ్యప్ప స్వాములకు స్వయంగా భిక్ష వడ్డించారు.అయ్యప్ప స్వాములు కిషన్ స్వామిని గురు స్వాములు ఘనంగా ఆశీర్వదించారు.కిషన్ మాట్లాడుతూ ఈ ఆలయంలో ప్రతి ఏటా ఈ బిక్ష సంప్రదాయం కొనసాగిస్తున్నానని,తెలిపారు 25 మంది స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు స్వాములకు బిక్ష ఏర్పాటు చేసే కార్యక్రమం నాకెంతో సంతృప్తిని ఇచ్చిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు,గురుస్వామి శేషం నరసింహ చార్యులు,అలాగే అయ్యప్ప స్వాములు బొల్లి



శ్రీనివాస్,స్వామి పెసరు సంతోష్,స్వామి బుల్లి రంజిత్,స్వామి రాజ్ కుమార్, స్వామి బాలయ్య,స్వామి గోపీనాథన్,స్వామి సందబోయిన హరీష్,స్వామి నాగరాజు,స్వామి శ్రీనివాస్, స్వామి సదానందం, స్వామి అనిల్,సాయి,అనిల్, తదితరులు స్వాములుపాల్గొన్నారు.

# సోమన్న ఆలయానికి తలనీలాలు వేలం ద్వారా రూ.9,22,000 లక్షల ఆదాయం

పాలకుర్తి,డిసెంబర్17 (తెలంగాణ పత్రిక): శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో 2024-2025 సంవత్సరం తలనీలాలు పోగు చేసుకునే హక్కు కోసం నిర్వహించిన బహిరంగ వేలం పాట ద్వారా రూ.9,22,,000 లక్షలు దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. మంగళవారం కమిషనర్, దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యాలయం హైదరాబాద్ యందు తలనీలాలు పోగుచేసుకునే హక్కు కోసం బహిరంగ వేలం పాట నిర్వహించగా ఆంధ్రప్రదేశ్, రాష్ట్రం, ప్రకాశం జిల్లా, అద్దంకి గ్రామానికి చెందిన దాసరి నాగయ్య రూ.9,22,000 లక్షల హెచ్చు పాట పాడి తలనీలాలు పోగుచేసుకునే హక్కును దక్కించుకున్నాడు.తలనీలాలు గత సంవత్సరము పాట ముగిసిన రోజు నుండి ఇప్పటివరకు పాటకు మధ్యలో వచ్చిన వెంట్రుకలను కిలో చొప్పున వేలం ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గ్రామానికి చెందిన బొజ్జ ఏడుకొండలు 1 కేజీకి రూ. 11,100/- లకు హెచ్చు పాట పాడి కొనుగోలు



చేసినట్లు ఈవో తెలిపారు.కొబ్బరి చిప్పలు చేసుకోను హక్కు కోసం ఎవరు టెండర్ షెడ్యూల్ కొనుగోలు చేయకపోవడంతో వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు .ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి,,సూపరిడెంట్ కొత్తపల్లి వెంకటయ్య, పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని కలిసిన మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి

నూతనకల్ డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక) మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లో మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. అనంతరం మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డిని మాజీ మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



# వివాహిత ఆత్మహత్య...

మంగపేట,డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక) మంగపేట మండలం మల్లూరు గ్రామానికి చెందిన పూజారి దివ్య (38) వివాహిత వరంగల్ ఏంజిఏం ఆసుపత్రిలో లో చికిత్స పొందుతూ మృతి చెందింది వివరాల్లోకి వెళితే ఇటీవల బంధువుల పెళ్లి వేడుకలో భర్త కోశోర్ తో చిన్న గొడవ పడి పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడింది వెంటనే వరంగల్ ఆసుపత్రికి తరలించి రెండు రోజుల నుండి వైద్యం అందింస్తుండగా మంగళవారం మృతి చెందింది అని కుటుంబ సభ్యులు తెలిపారు కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్ :17మద్యం తాగి బైక్ నడిపిన కేసులో ఒకరికి జైలు శిక్ష విధించారు. ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం..నగరంలో తనిఖీలు చేస్తుండగా ఎండి హనీఫ్ అనే వ్యక్తి మద్యం తాగి బైక్ నడుపుతూ పట్టుబడ్డాడు. అతడికి కౌన్సిలింగ్ చేసి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా. ఒకరోజు జైలు శిక్ష విధించారు. అలాగే మరో 9 మందికి 13,500 మందికి జ్వరమాన విధించారు



# రక్తదానం చేయడం వల్ల ప్రమాదంలో ఉన్న వారిని కాపాడగలుగుతాం...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:17ఈరోజు శ్రీ ఇందురు మదర్ హుడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మూడవ వార్షికోత్సవ సందర్భంగా మెగా రక్తదాన శిబిరన్ని నూడ చైర్మన్ కేశవేణు ప్రారంభించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో తలేసేమియా వ్యాధిగ్రస్తులకు బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు కొరత గుర్తించి వారి కొరకు ఇందూరు మదర్ హుడ్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్: తేజస్వి. డాక్టర్: రాజేష్ ప్రత్యేకంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు, రక్తదానం చేసిన. వారిలో ముఖ్యంగా చెప్పుకోవలసిన ఏమిటంటే జిల్లాకు చెందిన ఎక్సైజ్ శాఖ చెందిన. ఎం. చంద్రమోహన్.ఎం. ఉత్తం. ఎం. భోజన్న. విష్ణు. రాజు.రక్తదానం చేశారు. ప్రతి రక్తదాత కు రియల్ హీరో జ్ఞాపిక తో సన్మానించారు, దాదాపు 68 మంది రక్తదానం చేశారు, మదర్ హుడ్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ తేజస్వి మాట్లాడుతూ మా హాస్పిటల్ వార్షికోత్సవం ఎటువంటి ఆడంబరాలు లేకుండా కేవలం తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ కు అందజేయడం జరుగుతుందన్నారు, 18 సంవత్సరాల పైబడి నుండి 65 సంవత్సరాల వరకు ఆరోగ్యవంతులు ఆడ మగ తేడా లేకుండా ఎవరైనా కనీసం సంవత్సరానికి ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల ప్రమాదంలో ఉన్నవారిని కాపాడగలుగుతమన్న ఆత్మ సంతృప్తి, కలుగుతుంది, మరియు ఆరోగ్యానికి మంచిది, సమాజానికి ఎంతో ఉపయోగపడిన వారావుతారన్నారు,ఈ కార్యక్రమంలో ఇందూర్ మదర్ హుడ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కరిపే అక్షయ్ కుమార్, జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కరిపే రవీందర్, రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు తోట రాజశేఖర్, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల ప్రసాద్, వంజరి సంఘం జిల్లా అధ్యక్షులు బోనేకర్ భూమయ్య, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విక్కీ యాదవ్, నార్త్ మండల్ యూత్ ప్రెసిడెంట్ దినేష్ కుమార్, లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం, బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, బసవరాజ్, చింతల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

## - కామారెడ్డి బిఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో నిరసన

## - అంబేద్కర్ కు విగ్రహంకు వినతి పత్రం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17:లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలలో నిర్బంధించిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కామారెడ్డిలో బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.లగచర్ల రైతుల చేతులకు బేడీలు వేసినా కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానవీయ అనచివేత విధానాల నిరసనకు ఆందోళన చేస్తున్నట్లు కామారెడ్డి బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి గైని శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డిలు అన్నారు. రైతన్నల పై నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దినల ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రైల్వే కమాన్ బ్రిడ్జి వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం నిరసన



తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికారి ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మినారాయణ, కృష్ణాజీరావు, యూత్ అధ్యక్షులు భానుప్రసాదు, జాగృతి జిల్లా అధ్యక్షులు అనంత రాములు సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, లద్దురి కృష్ణ యాదవ్, సంగి మోహన్, వేంకటి, నిట్టు లింగరావు, రాజేందర్, షౌకత్ అలీ, శ్రీనివాస్, నర్సింలు, నరేందర్, రాజు, శ్యాం, వడ్ల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి...

కోరుట్ల డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక )జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు కల్వగడ్డ తేదీ 17 12 2024 సోమవారం రోజున పాఠశాల కాంప్లెక్స్ స్థాయి మీటింగ్ సమావేశానికి జిల్లా విద్యాధికారి, కె రాము, సందర్శించారు ఇట్టి సమావేశంలో విద్యాధికారి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యా బలపడాలంటే ఉపాధ్యాయులు పిల్లల స్థాయిని గుర్తించి తగువిధంగా విద్యాబోధన జరిగే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. యూ పి లెవెల్ లో ఆంగ్ల ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆంగ్లంలో మాట్లాడే విధంగా బోధన చేస్తూ ,అదే విధంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించి పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు .ఇట్టి సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అడ్డగట్ల శ్రీనివాస్ ,మండల విద్యాధికారి గంగుల నరేశం ,ఏం ఎన్ ఓ మార్గం



రాజేంద్రప్రసాద్ ,సెక్టోరియల్ ఆఫీసర్ రాజేశం సార్ ,రిసోర్స్ పర్సన్స్ గా పాటిల్ ధరమ్ దీప్, శివప్రసాద్, మహేష్ ,దామోదర్, రణధీర్, హరినాథ్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దశదినకర్మకు ఆర్థిక సాహాయం అందజేసిన పరంజ్యోతి

డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక ) చేగుంట దశదినకర్మకు బియ్యం అందజేసిన పురంజ్యోతి చేగుంట. చేగుంట మండల కేంద్రానికి చెందిన జంగాల గణేష్ మరణించిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి దశదినకర్మ కోసం ప్రముఖ సంఘ సేవకులు వాసవి క్లబ్ జాయిన్ చైర్మన్ అయిత పరంజ్యోతి తన వంతుగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఎర్ర యాదగిరి, ఎండి సాదుల్లా,జంగాల సత్తయ్య, పోచయ్య, భూమయ్య టి మహేష్, అయిత రఘురాములు, గాండ్ల శ్రీనివాస్, అఖిల్ యాదవ్, మనీ యాదవ్ ,జంగాల నాయకులుతదితరులు పాల్గొన్నారు.



# దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ జన్మదిన వేడుకలు...

## - వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దళిత జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థాపకులు కాశ పోగు జాన్ జన్మదిన వేడుకలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల దళిత జర్నలిస్టు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో కేక్ కటింగ్ చేసి అందరికి స్వీట్లు అందజేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతీ జిల్లాలో అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని దళిత బంధు



పేరుతో గత ప్రభుత్వం మోసం చేసిందని తెలంగాణ ప్రస్తుత రాష్ట్రంలో అంబేద్కర్ అభయా హస్తం ద్వారా 12 లక్షల రూపాయలు మొదటి విడతలో దళిత జర్నలిస్టులకు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మొదటిగా దళితులకే కేటాయించాలని దళితుల జర్నలిస్టుల హక్కుల కొరకు అనేక పోరాటాలు చేస్తున్న వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జాన్ అన్న పుట్టినరోజు వేడుకలు కొత్తగూడెంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బస్టాండ్ రైల్వే స్టేషన్లలో బీదవారికి యాచకులకు ఆహారం, త్రాగునీరు అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు ఈదునూరి బాలకృష్ణ, జిల్లా నాయకులు బరిగెల భూపేష్ , శెట్టి గోపి, కూరపాటి రవీందర్, గొర్రె వినోద్ కిరణ్ , దూడపాక వికాస్,తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# దళిత బందు నాయకులు ముందస్తూ అరెస్ట్

**-అక్రమ ముందస్తూ అరెస్ట్ ను ఖండించిన, దళిత బందు రాష్ట్ర కన్వీనర్ చిట్టీమల్ల సమ్మయ్య**

మంగపేట,డిసెంబర్,17 (తెలంగాణ పత్రిక)దళిత బందు రాష్ట్ర కన్వీనర్ చిట్టీమల్ల సమ్మయ్యని మంగపేట స్థానిక పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల బాగు కొరకు దళిత బంధు నిధులు మంజూరు చేయగా, ఎలక్షన్ కోడ్ వల్ల ఆగిపోయిన దళిత బంధు నిధులను వెంటనే దళిత బంధు లబ్ధిదారులకు అకౌంట్లో జమ చేయాకుంట కాలయపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దళిత బంధు నిధులు విడుదల చేయాలని వారు ప్రశ్నిస్తే అరెస్టు చేయడం తగిన చర్య కాదని దళిత బంధు రాష్ట్ర కన్వీనర్ చిట్టీమల్ల సమ్మయ్య అన్నారు అరెస్టు అయినా



దళిత బంధు, నాయకులు పూసల నర్సింహరావు, గాందేర్ల నర్సింహరావు, ముగల రాము, దుర్గం ఏకాంతం, పగిడిపేల్లి సూరిబాబు,తదితరులు ఉన్నారు .

# సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఒలంపిక్ సంఘం కార్యవర్గం

సుల్తానాబాద్, డిసెంబర్-17 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంగళవారం జూబ్లీహిల్స్ లోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన తెలంగాణ ఒలంపిక్ సంఘం కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు పుష్పగుచ్చాన్నందించి శాలువాతో ఒలంపిక్సంఘంఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. సీఎంను కలిసిన వారిలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, పెద్దపెల్లి జిల్లా జూడో సంగం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఒలంపిక్ సంఘం కార్యవర్గ సభ్యులు సిలివేరి మహేందర్ తో పాటు తెలంగాణ ఒలంపిక్



సంఘం అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కోశాధికారి, మెంబర్లు ఉన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల సిఐటి యుఆధ్వర్యంలో ధర్నా





**-మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం,**
**-గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలని,**
**-ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు 10000, రూపాయలు డిమాండ్**

సిరిసిల్ల, డిసెంబర్ 17.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే వేతనం, విద్యార్థులకు ఇచ్చే మెను చార్జీలు పెండింగ్ లో ఉన్నాయి. నెలలు తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసే ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, విద్యార్థులకు వంట చేసి పెడుతున్నారు. దీంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో చేసిన వాటికి బిల్లులు రాలేదు, పైగా రాగి జావా పోయాలి. బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. బిల్లులు విడుదల చేయకుండా వండటం ఎలా, కనుక ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని కోరుతున్నాము. డిమాండ్లు:1, పెండింగ్లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి, ప్రభుత్వమే కోడిగుడ్లు నేరుగా అందించాలి. 2, పెరిగిన ధరలకు అనుగుణంగా పిల్లలకిచ్చే మెను చార్జీలు పెంచాలి. 3, తక్షణమే పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి. 4, ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 10000 రూపాయలు అమలు చేయాలి. 5, ప్రతి స్కూలుకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలి, అవసరమైన గ్యాస్ను సరిపరి చేయాలి. 6, ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. 7, మధ్యాహ్న భోజనం నిర్వహణను అక్షయపాత్రలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదు. 8, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు కల్పించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి, మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురిజల శ్రీధర్, సిఐటియు జిల్లా నాయకులు రాజశేఖర్, కెవిపిఎస్ నాయకులు ఎర్రవెల్లి నాగరాజు, డివైఎఫ్ఐ నాయకులు అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లార ప్రశాంత్,మధ్యాహ్న భోజన మండల అధ్యక్షురాలు బాలమణి, మ్యకళ కవిత, గడప సంధ్య, మాసం రజిత, పులి వసంత, మాట్ల దేవేంద్ర తదితర మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# మహిళ రక్షణయే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ మరో ముందడుగ.

**-జిల్లా షీ టీం ఆధ్వర్యంలో ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీస్ అక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ..**
**-ప్రతి పోలీస్ స్టేషన్లో "పోలీస్ అక్క" పేరుతో మహిళ కానిస్టేబుల్ ఎంపిక.**
**-షీ టీంతో కలసి పని చేస్తూ పోక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్,ఈవ్ టీసింగ్,మహిళ చట్టాలపై ఆవాహన కల్పించనున్న పోలీస్ అక్క**



సిరిసిల్ల, డిసెంబర్ 17.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ పరిధిలోని మంగళవారం రోజున పద్మనాయక కల్యాణ మండపంలో జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన "పోలీస్ అక్కా" కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మహిళా రక్షణకు ప్రథమ బాధ్యతగా తీసుకుంటూ మహిళ రక్షణయే దెయ్యంగా జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో విన్నూత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే "పోలీస్ అక్క" పేరుతో జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ పోలీస్ అక్కగా ఎన్నిక కాబడిన వారు షీ టీమ్ కి సహాయకంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తూ విద్యార్థులకు పోక్సో యాక్ట్, సెక్సువల్ హార్స్మెంట్, ఈవ్ టీసింగ్,గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటుగా విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారు సంప్రదించే విధంగా షీ టీమ్, డయల్ 100, పోలీస్ అక్క నంబర్లు ఆయా పాఠశాలల్లో, కళాశాలల్లో ఏర్పాటు చేయాలన్నారు.విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని,సోషల్ మీడియాలో వేదికగా విద్యార్థినుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో ఆకతాయిల అటకట్టిస్తూ సత్ఫలితలు సాధిస్తున్న జిల్లా షీ టీమ్.జిల్లాలో ఏర్పాటు చేసిన షీ టీం విద్యార్థులమహిళల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ఈ సంవత్సరం 52 మంది ఆకతాయిలను రెండ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని,ఈ సంవత్సరం మహిళలను,విద్యార్థులను వేధిస్తున్న వారిపై 60 పెట్టి కేసులు,44 %ఖీ×=% లు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ట్రెని ఎస్.ఐ వీనిత, షీ టీం ఏ.ఎస్.ఐ ప్రమీల, షీ టీమ్ సిబ్బంది, పోలీస్ అక్కగా ఎన్నిక కాబడిన మహిళ కానిస్టేబుల్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచారం సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

కోటగిరి (తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 17.కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి 49వ. జన్మదిన వేడుకలను మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి టపాకాయలు కాల్చి సంబరాలు చేశారు అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా మాజీ సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ... ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని దేవుని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దు ఉపాధ్యక్షులు బొట్టే గజేందర్ గంగా ప్రసాద్



గౌడ్ శంకర్ గౌడ్ కప్ప సంతోష్ ఆనంద్ జెండా దినేష్ పెగ్గ లాలయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ కు అంతఃకరణశుద్ధి ఉంటే నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి వంద కోట్ల నిధులు విడుదల చేయాలి.

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:17 నియోజకవర్గ అభివృద్ధి నిధుల విషయంలో పక్షపాతం వహిస్తున్నారంటు అసెంబ్లీలో గర్జించిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ నియోజకవర్గం అభివృద్ధి నిధుల విషయం పై అసెంబ్లీలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు..ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అవుతున్న నియోజకవర్గల అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కేటాయించకపోవడం సిగ్గు చెటన్నారు, వెంటనే సకాలంలో సీడీపీ నిధులు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.స్పెషల్ ఫండ్ కింద నియోజకవర్గనికి 10 కోట్లు ప్రకటిస్తే స్థానిక ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా ఆ నిధులను పక్కదారి పట్టి దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్నారు ప్రజలు గెలిచిన ఎమ్మెల్యేలను అడుగుతారు కాని ఓడిపోయిన వారికీ కాదని అన్నారు...ముఖ్య మంత్రి రేవంత్ నియోజకవర్గం కొడంగల్ కు 4వేల కోట్లు, కొందరి మంత్రుల నియోజకవర్గలకు వందల కోట్లు పోతుంటే ఇందూర్ అర్బన్ నియోజకవర్గనికి ఒక్క రూపాయి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు, బిజెపి ఎమ్మెల్యేలు ఉన్న దగ్గర ఎందుకు ఇంత పక్షపాత



వైఖరి అని ప్రభుత్వన్ని నిలదీసారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతఃకరణ శుద్ధితో పక్షపాతం లేకుండా పరిపాలన చేస్తానని ప్రమాణం చేసి బిజెపి ఎమ్మెల్యేల నియోజకవర్గల పై ఎందుకు పక్షపాతం చూపెడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతఃకరణశుద్ధి ఉంటే నిజామాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి 100 కోట్ల స్పెషల్ ఫండ్ నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి.

**-అంబేద్కర్ విగ్రహాని కి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**

కొడిమ్యాల డిసెంబర్ 17. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలో బుధవారం రోజున టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు కొడిమ్యాల టిఆర్ఎస్ పార్టీ మండల పక్షాన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకి వినతి పత్రం అందజేసిన కొడిమ్యాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు.లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్ళలో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానవీయ అణిచివేత విధానాలను నిరసిస్తూ లగచర్ల రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాని కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, యువజన విభాగం మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు



సల్మాన్, సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం,పార్టీ ఉపాధ్యక్షులు పర్లపల్లి ప్రభుదాస్, మాజీ ఉప సర్పంచ్ లు, అబ్దుల్ శుకూర్, బైరివెంకటి,యువ నాయకులు రాచకొండ చంద్రమోహన్,రామంచ లక్ష్మణ్, కంచర్ల మనోజ్,హమీద్, రసూల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో 34వ రోజు మహా అన్నదాన ప్రసాద వితరణ

**-శబరిమల కై ఇరుములతో నర్సంపేట స్వాములు**

నర్సంపేట డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణం యందు ఈరోజు 17 డిసెంబర్ 2024 మంగళవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ ఆలయ అర్చకులు ఫ్రాన్స్ దేవిష్ మీశ్రా బృందం పూజా నిర్వహణలో దాతలు గట్ల సాయిరాం నవ్యశ్రీ మట్టపల్లి శ్రీకర్ రావు సాహసి రావు జన్మదిన సందర్భంగా పసునూటి వెంకటేశ్వర్లు శోభ లక్కెర సంపత్ రాధిక దంపతుల కుమారుడు పవన్ జన్మదినం జున్నూరు వెంకటేశ్వర్ శ్రీదేవి దంపతుల పెళ్లిరోజు కార్తీక్ శృతి కౌశిక్ బండారి వైకుంఠం ధనలక్ష్మి మాటూరి దక్షిణామూర్తి ధనలక్ష్మి విప్లవ చార్యులు హరిని మొగిలిచర్ల రాజానంద్ మేఘన సతేంద్ర విజయలక్ష్మి సునీల్ మొగిలిచర్ల రాజశేఖర్ తోట్ల హరిప్రసాద్ గణేష్ జన్మదినం కొర్ర తిరుపతయ్య పెంచలమ్మ కీసర రామయ్య జ్యోతి లు ఆలయం నుండి నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సమేతంగా పదినేమిట్టాంబడి పై జోతులు వెలిగిస్తూ శిరస్సుపై నైవేద్యం స్వీకరించి శరణు ఘోష కీర్తనలతో స్వామివారికి నైవేద్యం సమర్పించగా మాలదర స్వాములకు భక్తులకి అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ డిసెంబర్ 22 ఆదివారం రోజున స్థానిక నర్సంపేట డివిజన్ శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తో పాటుఆలయ విశిష్ట స్థల ఆలయ అభివృద్ధితో అన్నదాత లు అతిపెద్ద సంఖ్యలో పడిపూజ లో పాల్గొంటూ అన్నదాతలుగా ఉంటున్నారు ప్రతి మాలదర స్వాములు



ఎక్కడ పడిపూజ, బిక్ష ఉన్న కానీ ఆలయంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని మాలదార స్వాములను వివిధ గ్రామాల భక్తులను బంధుమిత్ర కుటుంబ సమేతంగా పాల్గొనాలని కోరారు ఈరోజు వరకు 150 పై ఇరుముడులు ధరించిన స్వాములు ఉండగా రేపు బుధవారము ఇరుముడి కట్టుకును స్వాములు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు కాబట్టి గురుస్వాములు ఆలయ కమిటీ మరియు సిబ్బంది ఆలయంలో పూర్తి బాధ్యతలతో సమయపాలన పాటిస్తూ ఇరుముడి స్వీకరించి స్వాములు తమ ప్రయాణాలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య భూపతి లక్ష్మీనారాయణ రాజశేఖర్ దొడ్డ వేణు మల్యాల రాజు శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచారావు భరత్ కార్తీక్ లతోపాటు ఆలయ కమిటీ అర్చకులు గురుస్వాములు గుమస్తా దేశి రాము శ్రీధర్ మర్రి రాజు సాయి పటేల్ దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులుపలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# అంబేత్కర్ విగ్రహాలకి వినతి పత్ర అందచేసిన బిఆర్ఎస్ నాయకులు

**- నర్సంపేట రూరల్ మండల పార్టీ ప్రధాన**
**-కార్యదర్శి ఈర్లనర్సింహరాములు**

నర్సంపేట డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాను సారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు మేరకు నర్సంపేట రూరల్ మహేశ్వరం గ్రామంలో అంబేత్కర్ విగ్రహాలకి వినతి పత్ర%శీ% అందచేసిన బిఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శిఈర్లనర్సింహ రాములులగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వనిరంకుశ,అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జిలు మోతే పద్మనాభ రెడ్డి, మోతే జైపాల్ రెడ్డి, మచ్చిక నరసయ్య గౌడ్, కడారి కుమార్ స్వామి, భూక్య వీరన్న మండల కమిటీ ఉపాధ్యక్షులు అల్లి రవి, మచ్చిక రాజ్ గౌడ్, స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షుడు చేరాల



గోవర్ధన్, పార్టీ నాయకులు బండారి రమేష్, అంగోతు సుధాకర్ లాల్, భూస రాజు, ధార రాజేందర్, కందుల రాజిరెడ్డి, పెద్ది శ్రీనివాస్ రెడ్డి మిరల ఐలయ్య, కొమ్ముక పాణి, గడ్డం కొమురయ్య, దుడల ప్రకాష్, బండారి వెంకటేశ్వర్లు, ఆరే సుధాకర్, సంగం శ్రీకాంత్, ముసుగుల దేవేందర్ రెడ్డి, వడ్ల సత్తి, రామగిరి సాంబయ్య, బండి సారయ్య, చేరాల ప్రతాప్, మాజీ సర్పంచ్లు,ఎంపిటిసిలు, మండల నాయకులు మండల అనుబంధ కమిటీ బాధ్యులు,యూత్ నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

# ఇందిరామ్మ రాజ్యంలోరైతులకు సంకెళ్లు.ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ

**-ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం లాటి రాజ్యం లూటీ రాజ్యం**

**-ఇందిరమ్మ రాజ్యం రైతుల పాలిట శాపం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక)బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఉప్పల్ శాసనసభ సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రాగిడి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ల ఆధ్వర్యంలో నల్ల కండువాలతో లగచర్ల రైతుల అక్రమ అరెస్టులకు నిరసనగా ఉప్పల్ రింగ్ రోడ్డులోని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు బాధ్యులు రాగడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ లోని లగచర్ల రైతులు తమ భూమినితామేసాగుచేసుకుంటామంటే, లేదు కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి నియంతృత్వ అరాచక పరిపాలన లో దళిత రైతులను అక్రమంగా అరెస్టు చేసి గత నెల రోజులుగా వారిపైన థార్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ ఒక టెర్రరిస్టుల్లాగా జైల్లో బంధించి హింసిస్తున్నారు, రాజ్యాంగబద్ధంగా వారికి న్యాయం చేసి, వెంటనే విడుదల చేయాలని, బేశరతుగా ముఖ్యమంత్రి వారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కార్పొరేటర్లు జర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయిజన్ శేఖర్, మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వరరావు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ,ఉద్యమ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగ నాయకులు, మహిళ నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సౌలభ్యం కోసం కొత్తగా మూడు మండలాలను ఏర్పాటు చేయండి.

**- అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే రామారావు పటేల్**



నిర్మల్ జిల్లా ముధోల్ (లోకేశ్వరం) డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక): ప్రజా సౌలభ్యం కోసం ముధోల్ నియోజకవర్గంలో 3 కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ కోరారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ బేల్తరోడ, పల్సి, మాలేగాం గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల 30 మండలాలను ఏర్పాటు చేస్తున్నట్లు జారీ చేసిన జీవోలో తమ నియోజకవర్గానికి సంబంధించిన నూతన మండలాల పేర్లు లేవని, తక్షణమే జాబితాలో చేర్చి కొత్త మండలాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విన్నపాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.

# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన పీర్జాదిగూడ బీఆర్ఎస్ నాయకులు





**-మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక)అరాచక, దుర్మార్గ, ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నలుపు రంగు కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెయ్యని తప్పునకు,కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం జైల్లో పెట్టిందని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, మహిళాఅధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభుత్,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, ఆంజనేయులు, గడీల జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, బుల్లెట్ శంకర్, పింగళి జోగిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రమేష్, బత్తుల కిరణ్, శ్రీరాములు, సరస్వతి, పల్లవి, ఇందిరా, లవణ్య, కళ్యాణి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశ్ముఖ్ పాలిట దర్గ్యా నాయక్ ఫిరంగి గుండు

**-సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



పాలకుర్తి,డిసెంబర్17 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సాక్షిగా మిగిలిన పోరాట వీరుడు దర్గ్యా నాయక్ ఓ ఫిరంగి గుండు అని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.మంగళవారం దేవరపుల మండలం ధర్మపురం గ్రామంలో దర్గ్యా నాయక్(107) మృతి దేహం పై పుష్పగుంచ ఉంచి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఫిరంగులై దేశ్ముఖ రాపాక రామచంద్రారెడ్డిని ఊరికించిన గొప్ప యోధుడు దర్గ్గా నాయక్. అతని అన్న రాను నాయక్ కూడా పోరాటం చేసి అమరుడయ్యాడని. ఆ త్యాగాల కుటుంబంలో జన్మించిన గొప్ప వీరుడు దర్గ్యా నాయక్ అని కొనియాడారు. దర్గ్యా నాయక్ పెద్ద కోడలు పూలమ్మ తో పాటు సోదరులందరూ యుద్ధ వీరులై కదం తొక్కి. విష్ణు రామచంద్ర రెడ్డి ని మూత్రం పోయిన ఘనత ఈ కుటుంబానికే దక్కిందని వీర తెలంగాణ పోరాట యోధురాలు ఐలమ్మ పోరాటానికి కూడా దర్గ్యా నాయక్ అండగా ఉన్నాడని గుర్తు చేశారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు మల్లె స్వరాజ్యం కూడా దర్గ్యా నాయక్ గొప్పవీరుడని విసునూరు దేశముకు కుమారుడు జగన్మోహన్ రెడ్డిని జనగామ రైల్వే స్టేషన్ లో నరికి చంపిన గొప్ప వీరుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి దర్గ్యానాయకులు మిగిలారన్నారు.దర్గ్యా నాయకులు పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఈ సమాజంలో నెలకొందని పిలుపునిచ్చారు. 2015 సెప్టెంబర్ 10న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ కాంస్య విగ్రహ ఆవిష్కరణకు పొలిటి బ్యూరో సభ్యులు బృందాకారతతో పాటు దర్గ్యా నాయకు కూడా పాలకుర్తిలో పాల్గొని విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ధర్మానాయక్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు శోభాన్ నాయక్,జిల్లా కార్యదర్శి మూకు కనకా రెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, చిట్యాల సోమన్న, జోగు ప్రకాష్, మండల కార్యదర్శిలు ఇంటి వెంకటరెడ్డి, మాచర్ల సారయ్య, ఏదునూరి మదర్ తదితరులు పాల్గొన్నారు.

# డిబిఎఫ్ మండల మహిళ అధ్యక్షురాలి గా బౌతు రాధ నియామకం



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)దళిత బహుజన ఫ్రంట్ హసన్‌పర్తి మండల మహిళ అధ్యక్షురాలిగా సీతంపేట గ్రామానికి చెందిన బౌతు రాధను నియమించడం జరిగిందని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, కార్యదర్శులు మేకల అనిత, చుంచు నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బౌతు రాధ గత కొన్ని సంవత్సరాలుగా డిబిఎఫ్ సంఘంలో చురుకైన కార్యకర్తగా అంకిత భావంతో పనిచేస్తూ, మహిళల హక్కులపై, జోగిని, బసివిని, మాతాంగి, శివసత్తుల న్యాయమైన డిమాండ్ల సాధనకై, భారత రాజ్యాంగ పరిరక్షణకై, రాజ్యాంగం వెలుగులో వారి సమస్యలను గుర్తిస్తూ, మహాత్మ సావిత్రి బాయి పూలే, అమ్మ రమాబాయి, బాబా సాహెబ్అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో పని చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బౌతు రాధ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన గౌరవాన్ని వమ్ము చేయకుండా సంఘ కట్టుబాట్లకు పని చేస్తానని, మహనీయుల అలోచన విధానంతో హక్కులకై కలిసి ఉద్యమిస్తానని తెలిపారు.

# బాదిత కుటుంబానికి "మా అమ్మా - నాన్న ఫౌండేషన్" చేయూత..

**- ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయి రోడ్డున పడ్డ కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేత**

**- 5000 ఆర్థిక సాయం చేసిన శ్రీరామ యూత్**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక): లోకేశ్వరం మండలంలోని బిలోలి గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి బుర్ల సాయన్న నివాసం ఉంటున్న రేకుల షెడ్డు పూర్తిగా కాలి బూడిదయింది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదం సంభవించడంతో ప్రాణహాని తప్పిందని కానీ ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులతో పాటు బీరువాలోని బట్టలు, డబ్బులు తదితర వస్తువులు కాలి బూడిద అయ్యాయని తెలిపారు. విషయం తెలుసుకున్న మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం తో పాటు నిత్యావసర సరుకులను మరియు కప్పుకోవడానికి దుప్పట్లను అందజేసి ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో ప్రతి మనిషి సాటి మనిషికి అండగా నిలవాలన్నారు. బాధిత కుటుంబం ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.5000 ఆర్థిక సాయం చేసిన శ్రీరామ యూత్..అదేవిధంగా గ్రామానికి చెందిన శ్రీ రామ యూత్ సభ్యులు ఐదువేల రూపాయలతో పాటు 50 కేజీల బియ్యాన్ని బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నర్సింగరావు, మాజీ సర్పంచ్ ముత్తన్న, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్రావు, శ్రీనివాసరావు, భోజన్న, జలంధర్, గంగన్న యువజన సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

# క్షీరగిరి క్షేత్రం సోమేశ్వరాలయంలో ఘనంగా ఆరుద్రోత్సవం

**-108లీటర్ల ఆవుపాలతో రుద్రాభిషేకం**



పాలకుర్తి,డిసెంబర్17 (తెలంగాణ,పత్రిక):పాలకుర్తిలోని ప్రముఖ క్షీరగిరి క్షేత్రమైన 'శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి' ఆలయంలో మార్గశిర మాసం అందులో సోమవారం రోజున ఆరుద్ర నక్షత్రం కలిసి రావడంతో గర్భాలయంలోని స్వయంభు సోమేశ్వరుడుకి ఆరుద్రోత్సవం నేత్రపర్వంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు, భజన, శివ నామ సంకీర్తనలతో సోమేశ్వరాలయం మార్మోగింది. వేదమంత్రాలతో గణపతి పూజ, కలశపూజ వేద పండితులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ శర్మ, దేవగిరి సునీల్ శర్మ లు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉపవాస దీక్షలతో భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. 58 కలిశాలతో సోమేశ్వరుడికి 108లీటర్ల ఆవుపాలతో క్షీరాబి షేకం ఘనంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం గర్భాలయంలో స్వయంభు సోమేశ్వరుడికి విశేష పుష్పాలంకరణ చేశాక, గర్భాలయంలో 1016 నెయ్యి దీపాలు వెలిగించారు ద్వీప కాంతులతో పరమశివుడు దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. శంభో శంకర...హర హర శంకర.. జయ జయ శంకర నామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది

# కబడ్డీ క్రీడాకారులకు అటికం ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ షర్ట్స్ పంపిణీ

**-అటికం రవీందర్ హసన్ పర్తి జోనల్ చైర్మన్**



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)అటికం ఫౌండేషన్ చైర్మన్, హసన్ పర్తి కబడ్డీ అసోసియేషన్ జోనల్ చైర్మన్ అటికం రవీందర్ ఆధ్వర్యంలో పరకాలలో జరుగుతున్న సిఎం కప్ క్రీడలలో పాల్గొన్న కబడ్డీ క్రీడాకారులైన బాల, బాలికలకు అటికం ఫౌండేషన్ తరుపున చైర్మన్ రవీందర్ టీ షర్ట్స్ అందజేయడం జరిగింది. ఈ క్రీడా పోటీలలో హసన్ పర్తి జోనల్ టీం ద్వితీయ బహుమతి గెలుచుకోవడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో సీనియర్ కబడ్డీ ప్లేయర్ చెట్లపల్లి లింగమూర్తి, నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్, సంగాల విక్టరీ బాబు, కొండపలకల దేవరరాజ్, గుంజ సాయికుమార్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల జీపీ సిబ్బంది,కార్మికుల అధ్యక్షురాలు హౌస్ అరెస్ట్.



కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 17 .కోటగిరి మండల కేంద్రంలోని రెండవ పిఆర్సి పరిధిలోని గ్రామపంచాయతీ సిబ్బందిని చలో హైదరాబాద్ రావాలని రాష్ట్ర పిలుపు మేరకు ఉమ్మడి మండలాల జిపి కార్మికులు సిబ్బంది బయలుదేరే వెళ్లే సమయంలో హౌస్ అరెస్టు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. మండల అధ్యక్షురాలు వాగ్మారి రాజేశ్వరి మాట్లాడుతూ... ఎలక్షన్లు ఇచ్చిన హామీల మేరకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరి వారిగా చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ సభను జయప్రదం చేయడానికి వెళుతున్న సిబ్బందికి కార్మికులకు అరెస్టు చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ సిబ్బందికి పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వానికి ఆమె డిమాండ్ చేసింది. నిధులు కేటాయించి పంచాయతీల శాఖ ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బందికి జనవరి 25 సంవత్సరమున ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి కోరారు. కారోబార్ బిల్ కలెక్టర్లు సహాయ కార్యదర్శులుగా నియమించాలని, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి వేతనాలు చెల్లించాలన్నారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఇన్సూరెన్స్ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి కోరారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ మండల గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సభ్యులు శేఖర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ ను అభినందించిన మాజీ మంత్రి దామోదర్ రెడ్డి



నూతనకల్ డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక) మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లో మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. అనంతరం మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డిని మాజీ మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# త్రిష రేర్ రికార్డ్!



సీనియర్ బ్యూటీ త్రిష.. ప్రస్తుతం ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న విషయం తెలిసిందే. ఒకానొక టైమ్ లో టాలీవుడ్ ను ఓ రేంజ్ లో ఏలిన ముద్దుగుమ్మ.. ఇక్కడి స్టార్ హీరోలందరి సరసన సినిమాల్లో నటించి మెప్పించారు. ఇండస్ట్రీలో హీరోయిన్ ఫ్రెండ్ క్యారెక్టర్స్ లో నటిస్తూ కెరీర్ స్టార్ట్ చేసిన త్రిష.. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా మారిపో యారు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో యాక్ట్ చేశారు. మరెన్నో హిట్స్



అందుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ నటించి సత్తా చాటారు. అప్పట్లో మోహిని, నాయకి వంటి సినిమాలతో వరుస ఫ్లాపులు మాటుగట్టుకోగా.. త్రిష కెరీర్ క్లోజ్ అయిపోయిందని అంతా అనుకున్నారు. కానీ 96 సినిమాతో ఆమె కెరీర్ మలుపు తిరిగింది. అప్పటి నుంచి సరైన ప్రాజెక్టులు ఎంపిక చేసుకుని అదరగొడుతున్నారు.

సెకండ్ ఇన్నింగ్స్ లో వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. బడా ప్రాజెక్టుల్లో నటిస్తూ సందడి చేస్తున్నారు. ఆచితూచి ప్రాజెక్టులు ఎంచుకుంటున్నారు.

అదే సమయంలో మంచి హిట్స్ కూడా అందుకుంటున్నారు త్రిష. ఇటీవల పొన్నియన్ సెల్వన్, లియో సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్న త్రిష.. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ తో రెండు చిత్రాలు చేస్తున్నారు. విడా ముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీలో యాక్ట్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో త్రిషకు సంబంధించిన ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. తమిళనాడులో రూ.200 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన కోలీవుడ్ మూవీస్ అన్నింటిలో త్రిష భాగమవ్వడం విశేషం. ఇదొక రికార్డు అనే చెప్పాలి. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన లియో మూవీ.. తమిళనాడులో దాదాపు రూ.230 కోట్లకు పైగా వసూలు చేసింది. అందులో త్రిష.. దళపతి విజయ్ కు జోడీగా నటించిన విషయం తెలిసిందే. స్టార్ క్యాస్టింగ్ విక్రమ్, ఐశ్వర్యా రాయ్, కార్తీతో కలిసి త్రిష నటించిన.. పొన్నియన్ సెల్వన్-1 రూ.220 కోట్లు రాబట్టింది.

# లండన్ వీధుల్లో రాశీ ఖన్నా దుమారం



టాలీవుడ్ టు బాలీవుడ్ రాశీఖన్నా జర్నీ గురించి తెలిసినదే. ఇక్కడ అడపాదడపా అవకాశాలు అందుకుంటున్న రాశీ ఇటీవల హిందీ చిత్రసీమపైనా గురి పెట్టింది. అక్కడ షాహిద్ లాంటి స్టార్ సరసన నటించింది. పెద్ద తెర, ఓటీటీ రెండు చోట్లా అవకాశాలు అందుకుంటూ కెరీర్ ని బ్యాలెన్స్ చేస్తోంది. మరోవైపు తమిళంలోను ఈ బ్యూటీ నటిస్తోంది. హిందీలో వరుసగా ప్రయోగాలు చేస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ట్వల్త్ ఫెయిల్ నటుడు విక్రాంత్ మాస్సేతో కలిసి మరో ప్రయోగాత్మక చిత్రంలో నటిస్తోంది. ఇది నిజ ఘటనల ఆధారంగా రూపొందుతోంది.గుజరాత్ అల్లర్లు, గోద్రాలో సబర్మతి ట్రెయిన్ దహనం నేపథ్యంలో రూపొందుతున్న సబర్మతి రిపోర్ట్ తన కెరీర్ లో పెద్ద మలుపునిస్తుందని రాశీ భావిస్తోంది. గోద్రా సంఘటన, గుజరాత్ అల్లర్ల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. గతంలో ఖ్రూా ఆఫీసర్ మనోజ్ శర్మగా నటించిన విక్రాంత్ మాస్సే ది సబర్మతి రిపోర్ట్‌లో హిందీ జర్నలిస్ట్‌గా నటిస్తున్నాడు. విక్రాంత్- రాశితో పాటు, జవాన్ నటుడు రిద్ధి డోగ్రా కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు. లండన్ లో రాశీ రియల్ క్వీన్ ని తలపిస్తోందంటూ అభిమానులు ఈ లుక్ కి కాంప్లిమెంట్లు ఇస్తున్నారు.

# మోడ్రన్ ట్రెండీ లుక్‌లో.. కృతి శెట్టి

కృతి శెట్టి దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో ప్రముఖ నటి. నాని, నాగార్జున, నాగ చైతన్య వంటి ప్రముఖులతో కలిసి పని చేసింది. ఆమె బలమైన ప్రదర్శనలకు ప్రసిద్ధి చెందిన కృతి తన ఫ్యాషన్ ఎంపికల కోసం కూడా దృష్టిని ఆకర్షిస్తుంది. ఇటీవల, ఆమె తన ప్రత్యేకమైన



శైలిని ప్రదర్శిస్తూ తన మోడ్రన్ మరియు ట్రెండీ లుక్‌లతో వార్తల్లో నిలిచింది. ఆమె రాబోయే చిత్రం 'వా వాతియారే' అభిమానులలో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. నలన్ కుమారసామి దర్శకత్వం వహించిన ఈ భారతీయ తమిళ-భాష యాక్షన్ కామెడీలో కార్తీతో పాటు కృతి ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రం హాస్యం మరియు యాక్షన్‌ను మిళితం చేస్తుంది, ఆమె కెరీర్ చుట్టూ ఉన్న అంచనాలను పెంచుతుంది. కృతి తన టాలెంట్ మరియు స్టైలిష్ ప్రెజెంటేషన్‌తో మరోసారి ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడానికి సిద్ధంగా ఉంది. కృతి యొక్క ఇటీవలి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ఆమె ఫ్యాషన్ వైపు హైలైట్ చేస్తుంది. తన పోస్ట్‌లో, ఆమె కల్వోన్ బ్యూటీ మరియు దక్ష్ షిధిని అంగీకరిస్తూ మేకప్ మరియు హెయిర్‌స్టైలింగ్ బృందానికి కూడా ఘనత ఇచ్చింది. అదనంగా, ప్రతిభావంతులైన ఫోటోగ్రాఫర్ నికిల్ హైప్సా ఆ క్షణాన్ని సంపూర్ణంగా సంగ్రహించినందుకు ఆమె ఘనత పొందింది. ఆమె హృదయపూర్వక శీర్షిక ఆమె అభిమానులతో కనెక్ట్ అవుతుంది, ఆమె స్టైలిష్ ఈవెంట్‌ల సంగ్రహావలోకనం అందిస్తుంది.



## ఫ్యాషన్ బ్రిలియెన్స్‌తో

# ప్రగ్యా జైస్వాల్

నటి ప్రగ్యా జైస్వాల్ చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేస్తోంది మరియు ఆమె స్టైల్ సెన్స్ ఆమెకు పెరుగుతున్న కీర్తిని జోడిస్తుంది. ప్రతి ప్రదర్శనతో, ఆమె తన ప్రతిభను నటనలోనే కాకుండా ఫ్యాషన్‌లో కూడా ప్రదర్శిస్తుంది. ఆమె ఇటీవలి ఫోటోలు ఆమె బోల్డ్ మరియు సొగసైన ఎంపికలను చూపుతాయి, సాంప్రదాయ మరియు ఆధునిక శైలులను మిళితం చేయడంలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాయి. వర్క్ ఫ్రంట్‌లో, ప్రగ్యా అద్భుతమైన ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఆమె ఇటీవల ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహించిన "ఖేల్ ఖేల్ మే" చిత్రంలో నైనా తన్వర్ పాత్రను పోషించింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, అమ్మీ విర్క్ మరియు వాణి కపూర్ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. సిరీస్ ఫిల్మ్స్ మరియు వాకావో ఫిల్మ్స్ ద్వారా విడుదలైన ఈ చిత్రం పరిశ్రమలో ప్రగ్యా పేరు ప్రతిష్టలు పెరగడానికి దోహదపడింది. తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, ప్రగ్యా ప్రకాశవంతమైన ఎరుపు రంగు దుస్తులలో ఆమె ఫ్యాషన్ సెన్సిబిలిటీని ఖచ్చితంగా హైలైట్ చేస్తుంది.

"ఇందులో కొంచెం, కొంచెం" అనే శీర్షిక, ఆమె శైలి పట్ల ఉల్లాసభరితమైన విధానాన్ని సూచిస్తుంది. ఈ సరళత, ఆమె రంగు ఎంపికతో కలిపి, ఫోటో యొక్క సొగసైన నేపథ్యానికి వ్యతిరేకంగా అందమైన వ్యత్యాసాన్ని సృష్టిస్తుంది. ఆమె దుస్తులు మరియు సెట్టింగ్ కలయిక ఆమె దయ మరియు ఆధునికతను నొక్కి చెబుతుంది. అభిమానులు ఆమె స్టైల్‌ని మెచ్చుకుంటూ, ప్రశంసల వర్షం కురిపించారు.

# పింక్ బ్యూటీలో శామా మెరుపు మురిపం..

బాలీవుడ్ హాట్ బ్యూటీ శామా సికిందర్ ఇన్ స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నిత్యం డిజైనర్ దుస్తుల్లో శామా సెగలు నె ట్టింట చర్చకొస్తుంటాయి. ఎలివేషన్ లో తనదైన మార్క్ తప్పనిసరి ఎన్నోసార్లు ప్రూవ్ చేసింది. హీటెక్కించే ఘాటు ఫోజులతోకుర్రకారుని అలరించడం అమ్మడి ప్రత్యేకత. డిజైనర్ దుస్తులేసినా.. సంప్రదాయ దుస్తులైనా షామా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవ్వాల్సిందే. మార్కెట్ లో పోటీని తట్టుకుని నిలవాలంటే? ఆ మాత్రం తప్పదంటూ ముందుకు సాగిపోతుంది. సినిమా ఛాన్సులు తగ్గినా ఇంకా మీడియాలో ఫాంలో కనిపిస్తుందంటే? కారణం ఈ రకమైన ఎలి వేషన్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజాగా అమ్మడు గులాబీ వర్ణం టైట్ ఫిట్ దుస్తుల్లో సెగలు పుట్టిస్తోన్న వైనానికి ఫిదా అవ్వాల్సిందే. పింక్ దుస్తులపై మ్యాచింగ్ యాక్సరసీస్..అమ్మడి అలంకరణ ప్రతీది శామిని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఈ ఫోటో పై ఇంట్రెస్టింగ్ కామెంట్ కూడా వదిలింది. మీరు నన్ను చూస్తున్నారా? లేదా? నేనుమీ ద్వారా చూస్తున్నానా! అ ంట చమత్కరించింది. మరి ఎవరు ఎవరి ద్వారా చూస్తున్నారా? కు ర్రాళ్లంతా కామెంట్ బాక్స్‌లో చెప్పాల్సిన సమయం వచ్చేసింది. ఎ లాంటి కామెంట్లు వస్తాయో చూద్దాం. కానీ శామా అందానికి కుర్రాళ్లం తా ఫిదా అవుతున్నారు. తమదైన శైలిలో ప్రపోజల్స్ గుప్పిస్తున్నారు. ఇక షామా కెరీర్ సంగతి చూస్తే ప్రేమ్ అగాన్ సినిమాతో బాలీవుడ్ లోఎంట్రీ ఇచ్చింది.ఆతర్వాత -మన్..ది డెడ్లీ పార్ట్..బస్తీ..దూమ్ ధడా కా..కాంట్రాక్ట్ ..సెక్సాహోలిక్ లాంటి సినిమాల్లో నటించింది.



## మెగాస్టార్ 'విశ్వంభర' సినిమాకు

# ఓటీటీ సమస్య..?





ప్రస్తుతం సినిమాలకు థియేట్రికల్ హక్కుల బిజినెస్‌తో సమానంగా జరుగుతుంది ఓటీటీ వ్యాపారం. ఓ సినిమా నిర్మాణంలో ఖర్చుపెట్టిన వ్యయంలో దాదాపు అరవై శాతం పైగా ఓటీటీ హక్కుల రూపంలో వస్తుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అయితే ఇది ఆ సినిమాలో నటీనటులు, దర్శకుడు ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. చిన్న సినిమాల ఓటీటీ హక్కులు తీసుకోవడంలో కాస్త బెట్టు చేసినా ఓటీటీ సంస్థలు ముఖ్యంగా అగ్రతారలు నటించే సినిమాల హక్కులు కొనడంలో పోటీ పడుతుంటాయి. అయితే ఇప్పుడు అగ్రతారల విషయంలో కూడా హక్కులను కొనే ధర విషయంలో ఓటీటీ సంస్థలు అచితూచి అడుగులేస్తున్నాయట. ఇప్పుడు విశ్వంభర ఓటీటీ హక్కుల విషయంలో నిర్మాతలు కోట్ చేసిన అమౌంట్‌ను ఇవ్వడానికి ఓటీటీ సంస్థలు ఆలోచనలో పడ్డారని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట మల్లిడి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. సినిమా నిర్మాణ వ్యయం పెరగడంతో విశ్వంభర హక్కుల కోసం పోటీపడుతున్న ఓటీటీ సంస్థలకు నిర్మాతలు అత్యధిక అమౌంట్‌ను కోట్ చేశారు. అయితే నిర్మాతలు ఆశిస్తున్న దానిలో సగం ధరకే ఓటీటీ సంస్థలు విశ్వంభర హక్కులు తీసుకోవడా నికి మొగ్గు చూపు తున్నారని సమాచారం.





Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# 20న ల జరిగే ఏం ఎస్ పి ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయండి

**-ఎస్సి వర్గీకరణను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలి.**

**-మాదిగ విద్యార్థుల మహాసభకు జిల్లా నలుమూలల నుంచి తరలిరావాలి.**

**-ఏం ఎస్ పి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి తోకల చిరంజీవి మాదిగ**

**- ఏం ఎస్ పి వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రణయ్ దీపు మాదిగ,**



**నర్సంపేట డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో ఒకటి, చేతల్లో మరొకటి చేస్తూ మాదిగ జాతికి తీరని అన్యాయం చేస్తున్నదని, సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉద్యోగ నియామకాల్లో న్యాయబద్ధంగా రావాల్సిన వాటా దక్కనీయకుండా మాదిగ, మాదిగ ఉపకులాల విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నాడని ఎమ్మెస్ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి తోకల చిరంజీవి మాదిగ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రణయ్ దీపు మాదిగ,అన్నారు.నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక కాకతీయ కళతోరణం చౌరస్తా ఈనెల 20వ తారీకున హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా మాదిగ విద్యార్థుల మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ అధ్యక్షతన ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో నేనే మొదట వర్గీకరణ ఆములు చేయిస్తానని గత నోటిఫికేషనులకు ప్రస్తుత నోటిఫికేషన్లకు వర్తించే విధంగా అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ నియామకాలు చేపట్టి తీరని ద్రోహం చేశాడని మండిపడ్డారు. ఇప్పటికే చాలా ఉద్యోగ నోటిఫికేషన్లలో న్యాయబద్ధంగా రావాల్సిన వాటా దక్కక తీవ్రంగా

నష్టపోయామని ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు పరీక్షలు నిర్వహిస్తూ యదేచ్చగా ఉద్యోగ నియమాకాలు చేపడుతూ పైకి వర్గీకరణ అనుకూలమని వారం రోజుల్లో నివేదిక రాగానే అమలు చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఎందుకని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణను అమలు చేయించుకునే బాధ్యత మాదిగ విద్యార్థులదైనని అందుకోసం మాదిగ విద్యార్థులు యుద్ధ సైనికులుగా మారి జాతి ఆకాంక్షను అమలు చేసుకోవాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తు చేశారు అందులో భాగంగానే 20 తారీకున హనుమకొండ పల్లా రవీందర్ రెడ్డి భవనంలో

నిర్వహించే మాదిగ విద్యార్థుల ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని అందుకు జనగామ

జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ పై దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ నాయకులు మాసాని ప్రదీప్ మాదిగ ఏంఎస్ ఆఫ్ వరంగల్ సీనియర్ నాయకుడు వేదికలు వేల్పుల భార్గవ్, అజయ్ మాదిగ, పాలమూర్తి మాదిగ, శివ, వంశీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## 500 రూ... ఎల్పిజి గ్యాస్ కు దరఖాస్తు చేసుకొని వారు ఎంపీడీవో కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 17:**తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకు ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పొందగోరేవారు గతంలో దరఖాస్తు చేయని వారు ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయాలలో ఉన్న ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు తో పాటు,ఎల్పీజీ వినియోగదారు నంబరు, ఆధార్ కార్డు వివరాలు, జిరాక్స్, ఎల్పిజి గుర్తింపు ధ్రువపత్రాలతో సహా దగ్గరలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయం లేదా ఎంపీడీవో కార్యాలయాలలో ని ప్రజా పాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## మాచారెడ్డి చౌరస్తాలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17:**మాచారెడ్డి చౌరస్తాలో కోపరేటివ్ బ్యాంకు సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి వయస్సు 60 ఏళ్లు ఉంటుందని పేర్కొన్నారు. మృ తదేహం ఎవరన్నది తెలియాల్సి ఉంది మృతుని సమాచారం తెలిసినట్లయితే మాచారెడ్డి పో లీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఎస్సై అనిల్ కుమార్ కోరారు.

# తయారీలో సమస్యలు..!

## మందులు రీకాల్ చేసుకుంటున్న ఫార్మా కంపెనీలు




న్యూఢిల్లీ: డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీస్, సన్ ఫార్మా, అరబిందో ఫార్మా, ఎఫ్డీసీ కంపెనీలు అమెరికా నుంచి కొన్ని మందులను రీకాల్ చేసుకుంటున్నాయి. యూఎస్ ఎఫ్డీఏ డేటా ప్రకారం, తయారీలో సమస్యలు ఉండడంతో మందుల రీకాల్ చేపడుతున్నాయి. బ్లడ్ ఫెనైలలనైన్ కంట్రోల్ చేయడంలో వాడే జావైగ్టర్ (సాప్రోప్టెరిన్ డైహైడ్రోక్లోరైడ్) పౌడర్ (100 ఎంజీ) 20,000 కార్టన్లను డాక్టర్ రెడ్డీస్ రీకాల్ చేసుకుంటోంది. ఈ మెడిసిన్స్ సమర్థత అనుకున్నదాని కంటే తక్కువుగా ఉండడంతోనే రీకాల్ చేపడుతోంది. ఇదే కారణంతో మరికొన్ని లాట్‌ల సాప్రోప్టెరిన్ డైహైడ్రోక్లోరైడ్ డ్రగ్‌ను రీకాల్ చేస్తోంది. కిందటి నెల 8 న డాక్టర్ రెడ్డీస్ క్లాస్1 రీకాల్ మొదలుపెట్టిందని యూఎస్ ఎఫ్డీఏ ప్రకటించింది. ప్రొడక్ట్‌లు సరిగ్గా లేకపోతే క్లాస్ 1 రీకాల్ చేపడతారు. ఇంజెక్షన్లలో వాడే 11,016 వయల్స్ అంఫోటెరిసిన్ బీ లిపోసమ్ డ్రగ్‌ను యూఎస్ నుంచి సన్ ఫార్మా రీకాల్ చేసుకుంటోంది. ఫంగల్ ఇన్‌ఫెక్షన్స్‌ను ట్రీట్ చేయడంలో ఈ మందును వాడుతున్నారు. సన్ ఫార్మా యూఎస్ సబ్సిడరీ క్లాస్ 2 రీకాల్‌ను కిందటి నెల 19 న మొదలు పెట్టింది. అదే విధంగా అరబిందో ఫార్మా 13,605 బాటిళ్ల క్లోరజెపటే డైపొటాషియం ట్యాబ్లెట్లు (3.75 ఎంజీ, 7.5 ఎంజీ) రీకాల్ చేస్తోంది. ట్యాబ్లెట్లపై పసుపు మచ్చలు ఉండడంతో ఈ డ్రగ్‌ను కంపెనీ రీకాల్ చేస్తోంది. కిందటి నెల 24 న క్లాస్ 2 రీకాల్‌ను అరబిందో ఫార్మా మొదలు పెట్టింది. మరో ఫార్మా కంపెనీ ఎఫ్డీసీ లిమిటెడ్ 3,82,104 యూనిట్ల టిమోలోల్ మలియేట్ ఆఫ్తాల్మిక్ సొల్యూషన్‌ను రీకాల్ చేస్తోంది. ఈ మందును గ్లాకోమా ట్రీట్‌మెంట్‌లో వాడుతున్నారు. కంటైనర్‌లో సమస్యలు ఉండడంతో ఈ కంపెనీ డ్రగ్స్‌ను రీకాల్ చేసుకుంటోంది. కాగా, మందుల ప్యాకింగ్ బాగోలేకపోతే క్లాస్ 2 రీకాల్‌ను చేపడతారు.

# వసతులు సరే.. మరి స్వచ్ఛత..?



రాజపేట:సర్కారు బడుల్లో విద్య బలోపేతానికి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందున సకల సదుపాయాలు కల్పించాలని ముందస్తు ప్రణాళికలు రచించి కార్యాచరణ చేపడుతోంది. ప్రతి పంచాయతీకి ఒక బడి ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశంతో గతంలో మూతబడిన పాఠశాలలను తిరిగి తెరిపించేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆ క్రమంలోనే సర్కారు పాఠశాల విద్యార్థులకు తొలిరోజే ఏకరూప దుస్తుల పంపిణీ, పాఠ్యపుస్తకాలు అందజేసే కార్యక్రమానికి పూనుకోవడం విశేషం. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మొత్తం 3,210 పాఠశాలలుండగా అందులో సుమారు 2.11 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రస్తుతం పట్టభద్రుల ఉపపోరు ముగిసిన నేపథ్యంలో బడిబాట కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖ షెడ్యూల్ ప్రకారం గత నాలుగు రోజులుగా చురుకుగా కొనసాగిస్తోంది. అంతా బాగానే ఉన్నా పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికుల నియామకంపై ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడం విచారకరం. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే తొలిరోజే సర్వాంగ సుందరంగా, సకల సౌకర్యాలతో విద్యార్థులను ఆకర్షించేలా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారు. సర్కారు బడుల్లో మన ఊరు-మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో పలు వసతులతో పాటు మరమ్మతులు చేపడుతున్నారు. ముఖ్యంగా తాగునీరు, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, గదుల్లో ఫ్యాన్లు, బెంచీలు, బోర్డులు, డ్యూయల్ డెస్కులు, డైనింగ్‌హాల్స్ నిర్మాణాలు చురుకుగా సాగుతున్నాయి. మరికొన్ని ఈపాటికే పూర్తయ్యాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి సదుపాయాలు కల్పించిన బడుల్లో.. స్వచ్ఛత కార్మికుల నియామకం ప్రత్యేకంగా చేపట్టకపోవడంతో పాఠశాలల్లో పారిశుద్ధ్యం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2020వ సంవత్సరంలో పాఠశాలల్లో స్వచ్ఛత కార్మికుల వేతనాలను స్థానిక పంచాయతీలే భరించాలని అప్పటి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈక్రమంలో కొన్ని ప్రాంతాల్లో సకాలంలో పంచాయతీలు స్వచ్ఛత కార్మికులకు వేతనాలు చెల్లించగా.. మరికొన్ని చోట్ల ఆర్థికభారంతో చెల్లించలేక కొన్ని పంచాయతీలు చేతులెత్తేశాయి. స్వచ్ఛ కార్మికులు తమ విధులను చేయకపోవడం, నామమాత్రంగా చేపట్టడం జరుగుతుందనే వాదన వినిపిస్తోంది. ఫలితంగా పాఠశాలల సమయంలో ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అధిగమించేందుకు కొన్ని చోట్ల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులే స్వచ్ఛత పనులు చేపట్టిన సందర్భాలు ఉన్నాయి.

# రికార్డు స్థాయిలో లాభాలు.. ఉద్యోగులకు బోనస్‌గా 8 నెలల జీతం




న్యూఢిల్లీ: ఆశించిన దానికంటే అధికంగా లాభాలు రావడంతో ఎనిమిది నెలల జీతానికి సమానమైన మొత్తాన్ని బోనస్‌గా ఇవ్వాలని సింగపూర్ ఎయిర్‌లైన్స్ నిర్ణయించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆ విమానయాన సంస్థ రికార్డు స్థాయిలో 1.98 బిలియన్ డాలర్ల నికర లాభం ఆర్జించింది. దీంతో లాభాల్లో కొంత భాగాన్ని ఉద్యోగులకు బోనస్ రూపంలో చెల్లించనున్నట్లు సంస్థ ప్రకటించింది. కరోనా మహమ్మారి వల్ల మూతపడిన చైనా, హాంకాంగ్, జపాన్, తైవాన్ సరిహద్దులు ఏడాది క్రితం పూర్తిస్థాయిలో తెరచుకోవడంతో ఇది సాధ్యమైందని ఎయిర్‌లైన్ ఆర్థిక నివేదిక వెల్లడించింది. ఏడాది పొడవున విమాన ప్రయాణాలకు డిమాండ్ ఏర్పడిందని పేర్కొంది.

గతేడాది సింగపూర్ ఎయిర్‌వేస్ ప్రపంచంలోనే అత్యుత్తమ విమానయాన సంస్థగా ది స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌లైన్ అవార్డును సొంతం చేసుకుంది. దీంతో గత 23 ఏండ్లలో సింగపూర్ ఈ పురస్కారన్ని గెలుచుకోవడం ఇది ఆరోసారి. ఉద్యోగుల అవిశ్రాంత కృషి ఫలితంగానే ఈ అవార్డు దక్కిందని సింగపూర్ ఎయిర్‌లైన్స్ సీఈఓ గో చూన్ ఫాంగ్ అన్నారు. ఎయిర్ ట్రావెల్‌లో మరింత పుంజుకోవడానికి ఇది సహాయపడుతుందని చెప్పారు. కాగా, ఎమిరేట్స్ గ్రూప్ కూడా తమ ఉద్యోగులకు 20 వారాల జీతాన్ని బోనస్‌గా ప్రకటించింది. మే నెల జీతాలతో ఈ మొత్తాన్ని చెల్లించనున్నట్లు వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో లాభాలు ఆర్జించినట్లు తెలిపింది.

# విద్యుత్తు నియంత్రికల ధ్వంసం



నల్గొండ :విద్యుత్తు సరఫరాలో కీలకమైన నియంత్రికలను నల్గొండ జిల్లాలో కొన్నాళ్లుగా గుర్తు తెలి యని దుండగులు ధ్వంసం చేస్తున్నారు. రూ.లక్షల విలువైన నియంత్రికలు చెడిపోవడంతో సంస్థపై పెనుభారం పడుతోంది. మరో పక్క రైతులకు, వినియోగదారులకు కరెంటు సరఫరాలో అంతరాయం చోటు చేసుకుంటోంది. ఇలాంటి ఘటనలు వరుసగా చోటు చేసుకుంటున్నా విద్యుత్తు యంత్రాంగం చోద్యం చూస్తోంది. దుండగుల ఆగడాలు జిల్లాలో రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి. 25 కేవీ విద్యుత్తు నియంత్రిక విలువ సుమారు రూ.1.03 లక్షలు ఉంది. అందులో ఐదు కిలోలకు పైగా రాగి తీగతో పాటు 25 లీటర్లకు పైగా ఆయిల్ నింపి ఉంటుంది. సదరు దొంగలు మాత్రం రాగి తీగ, ఆయిల్‌ను లక్ష్యంగా చేసుకుని ధ్వంసాలకు పాల్పడుతున్నారు. జిల్లాలో ప్రధానంగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో భారీ స్థాయిలో అపహరణ చోటు చేసుకుంటోంది. దామరచర్ల మండలంలో -27, త్రిపురారం-12, అడవిదేవులపల్లి-3, నిడమనూరు-3, జిల్లా కేంద్రమైన నల్గొండ వల్లభరావు చెరువు సమీపంలో,నకిరేకల్ నియోజకవర్గాల్లో-2 చొప్పున విద్యుత్తు నియంతికలు విధ్వంసానికి గురయ్యాయి. వాటి విలువ సుమారు రూ.50 లక్షల వరకు ఉంటుందని విద్యుత్తు అధికారులు అంచనా వేశారు. జిల్లాలో ప్రధానంగా జాతీయ, రాష్ట్ర రహదారులు పక్కన ఏర్పాటు చేసిన నియంత్రికలతో పాటు, వ్యవసాయ పొలాల్లో ఉన్న 25 కేవీ సింగిల్ ఫేజ్ నియంత్రికలను లక్ష్యం చేసుకుని ధ్వంసం చేస్తున్నారు. చిల్లర దొంగల పనా... లేక ఇంటి దొంగల హస్తం ఉందా.. అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

విద్యుత్తు శాఖ అధికారులు మాత్రం పోలీసులకు ఫిర్యాదు చేసి వదిలేస్తున్నారు. కానీ రక్షణ చర్యలు తీసుకోవడంలో మాత్రం విఫలం అవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. వీటికి ఎవరు రక్షణగా ఉండాలి.. పోలీసులా... లేక విద్యుత్తు అధికారుల అనే మీమాంస ప్రజల్లో నెలకొంది.

విద్యుత్తు శాఖ అధికారులు మాత్రం నియంత్రికల పరిధిలోని వినియోగదారులు రక్షణ బాధ్యత చూసుకోవాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. విద్యుత్తు నియంత్రికలు ధ్వంసం చేసిన దొంగలను పట్టుకునేలా చర్యలు చేపట్టాం. అయినా కొన్ని ప్రాంతాల్లో దుండగులు వాటి హెడ్జ్ ఫీజులను కర్రలతో కొట్టి విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నారు.

మరో ప్రాంతంలో విద్యుత్తు నియంత్రిక వద్ద ఉన్న ఆన్‌ఆఫ్‌స్విచ్ ఉపయోగించి విద్యుత్తు నిలిపివేసి అందులో ఆయిల్, రాగి తీగలు అపహరిస్తున్నారు. నియంత్రికను ఎందుకు పనికి రాకుండా విధ్వంసం చేస్తున్నారు. ఈ విషయంపై విజిలెన్స్‌కు, పోలీసులకు మా సిబ్బంది ఫిర్యాదులు చేశారు. కేసులు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నారు.

# అసంపూర్తి పనులు.. మౌలిక వసతుల కరవు..?



పెద్దపల్లి :సుల్తానాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు-మన బడి కింద రూ.20 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు నిర్మాణం గోడలకే పరిమితమైంది. పెద్దపల్లి పట్టణం మచిలిఖేడ ప్రాథమిక ఉర్దూ పాఠశాల ముందు మురుగు నీటి దుర్వాసన విద్యార్థులను అనారోగ్యానికి గురి చేస్తోంది. ఇక్కడ 24 మంది విద్యార్థులుండగా అమ్మ ఆదర్శ కమిటీలో వంటశాల, మూత్రశాలల నిర్మాణం గోడలకే పరిమితమైంది. పట్టణంలోని మురుగు నీరు ఈ కాలువ నుంచే ప్రవహిస్తోంది. ఓదెల మండలం హరిపురం ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పశువులు సంచరిస్తున్నాయి. శ్మశాన వాటిక సమీపంలో బడి ఉండటం శవాలను కాల్చివేసే సమయంలో గదుల్లోకి పొగ వస్తుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. రెండేళ్లుగా 'మన ఊరు-మన బడి' పనులు ఎక్కడికక్కడే అసంపూర్తిగా వెక్కిరిస్తున్నాయి. ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. జిల్లాలో 539 పాఠశాలల్లో 26,215 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీటి,ఆట స్థలాలు అందుబాటులో లేవు. బడుల్లో ప్రహరీ లేకపోవడంతో పందులు, పశువులు సంచరిస్తున్నాయి.

# ఖరీఫ్ సాగుకు ప్రణాళిక



ములుగు: వారం రోజుల్లో రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించనున్న నేపథ్యంలో పంటల సాగుపై కార్యాచరణకు జిల్లా వ్యవసాయశాఖ సిద్ధమవుతోంది. వ్యవసాయానికి ములుగు జిల్లా పెట్టింది పేరు. ఈ జిల్లాలో పరిశ్రమలు, ఇతర వాణిజ్య వ్యాపారాలు తక్కువగా ఉండటంతో.. ఇక్కడి ప్రజలు ఎక్కువ శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తుంటారు. ప్రధానంగా వరి, పత్తి, మిర్చి మొక్కజొన్న పంటలు పండిస్తుంటారు. త్వరలో ఖరీఫ్ ఆరంభం కానుండగా రైతులకు సేద్యంపై దిశా నిర్దేశం చేసేందుకు వ్యవసాయాధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సాగు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఎంత మోతాదులో ఎరువులు, విత్తనాలు అవసరమవుతాయనేది కూడా అంచనా వేశారు. జిల్లా పరిధిలోని మొత్తం 1,77,670 ఎకరాల్లో సేద్యం జరుగుతుందనేది అధికారుల అంచనా. ఈ భూముల్లో సుమారు 85,990 మంది రైతులు వివిధరకాల పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో వరి, పత్తి, మిర్చి, జొన్నలు, మొక్కజొన్న, వేరు శనగ, మినుములు, పెసలు, కందులు, తదితర మొదలగు పంటలు పండిస్తున్నారు. అత్యధికంగా చెరువులు, కుంటల ఆధారంగానే జిల్లాలో సాగు చేస్తున్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 17: పిఎం కేంద్రీయ విద్యాలయం మిర్యాలగూడలో వారం రోజుల పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు.డిసెంబర్ 17న ప్రారంభమైన ఈ కార్యక్రమం డిసెంబర్ 23న ముగుస్తుంది, హైదరాబాద్ రీజియన్‌లోని 72 కేంద్రీయ విద్యాలయాల నుండి 120 మంది పాల్గొన్నారు.ఈ ఇంటెన్సివ్ శిక్షణ కార్యక్రమం విద్యార్థులకు నాణ్యమైన స్కౌట్స్ ,గైడ్స్ విద్యను అందించడానికి అవసరమైన నైపుణ్యాలు జ్ఞానంతో ఉపాధ్యాయులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

వర్క్‌షాప్‌లు, ప్రాక్టికల్ సెషన్‌లు ఇంటరాక్టివ్ చర్చల శ్రేణి ద్వారా, పాల్గొనేవారికి స్కౌటింగ్ , గైడింగ్‌లోని వివిధ అంశాలలో శిక్షణ ఇవ్వబడుతుంది, వీటిలో బహిరంగ నైపుణ్యాలు, నాయకత్వ అభివృద్ధి, పాత్ర నిర్మాణం సామాజిక సేవ ఉన్నాయి.ప్రారం భోత్సవ కార్యక్రమానికి మిర్యాలగూడ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కె.నాని ప్రసాద్, టి. సుధాకర్, ఎల్.స్వామి, బి.రమేష్ బాబు, బూమయ్య, వెంకటేశ్వర్లు,ఇతర విద్యాలయ అధ్యాపకులు సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి స్థలం విరాళం

వెంకటాపురం, ( తెలంగాణ పత్రిక) డిసెంబర్ 17 ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ నూతన భవ నానికి నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అయితే భవనం నిర్మాణం కోసం స్థలం ప్రధాన సమస్యగా మారింది ఈ మేరకు స్థలం సేకరణ నిమిత్తమై మంగళవారం అధికారుల సమక్షంలో గ్రామసభ నిర్వహించారు అదే గ్రామానికి చెందిన నిమ్మల కొండలరావు నాయకుడు అనే ప్రముఖ రైతు సొక్కాల మునసూబు కుటుంబం వారసుడు పంచాయితీ భవన నిర్మాణం కొరకు స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు కీర్తిశేషులు స్వర్గీయ తమ తల్లిదండ్రుల పేరు మీద పంచాయతీ భవన నిర్మాణానికి తన సొంత పట్టా కలిగిన భూమిలో స్థలాన్ని ఐదు గంటలకు పైగా ఇస్తున్నట్లు సంబంధిత పత్రాలు పై సంతకాలు చేసి పంచాయతీ ప్రజల సంక్షేమంలో స్వాధీన పరుస్తూ సంబంధిత పత్రాలను అధికారులకు అందజేశారు కాగా పంచాయతీ ప్రజలందరూ నిమ్మల కొండలరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తాసిల్దార్ మహేందర్,వ్యవసాయ అధికారి నవీన్, గ్రామపంచాయతీ



రాజేందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి దర్రా దామోదర్, మాజీ సర్పంచ్ పోనే శ్రీదేవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కళాధర్ నాయుడు, దర్ర రవి, మాజీ ఉపసర్పంచ్ శివరాణి,నారాయణ,వెంకటేశ్వర్లు,మరియు మహిళలు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వ శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగ, కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి

## పాలడుగు నాగార్జున కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్



తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 17:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చిన మెరకు సమగ్ర సర్వ శిక్ష ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని కులావివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.మంగళవారం రోజున నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె శిబిరానికి హాజరై మద్దతు ప్రకటించి మాట్లాడటం జరిగిందిఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఈ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగ ,కార్మికులను రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, మరియు రాత పరీక్ష ద్వారా జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉన్న కమిటీ చే ఇంటర్వ్యూలలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి వివిధ స్థాయిలలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.గత 18 సంవత్సరాల నుండి సర్వ శిక్ష ఉద్యోగులు 19600 మంది పాఠశాల విద్య అభివృద్ధి కోసం వారి నైపుణ్యాన్ని మరియు కృషిని అందిస్తున్నారని అన్నారు. ఈ రంగంలో వివక్ష,ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలా వరనని. వీరి స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.వెంటనే పే స్కేల్ వర్తింపచేయాలని, ప్రతి ఉద్యోగి కి జీవిత బీమా 10 లక్షలు ,ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, పదవి విరమణ చేస్తున్న వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హనుమకొండ సభలో ఇచ్చిన హామీ ప్రకారం సర్వ శిక్ష ఉద్యోగుల ను వెంటనే రెగ్యులైజేషన్ కు కావలసిన చర్యలను చేపట్టాలని అనేకమార్లు ముఖ్యమంత్రిని వివిధ రాష్ట్ర ,జిల్లా అధికారులకు విన్నవించినప్పటికీ వారి నుండి ఎలాంటి స్పందన రాలేదని అన్నారు. ఓడాక్కినంక ఓడ మల్లయ్య ఓడ దిగినాక బోడి మల్లయ్య లాగా పరిస్థితి ఉందని అన్నారు. న్యాయమైన పోరాటానికి వీరు చేస్తున్న పోరాటానికి %నిజజూం% సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మెలుగురి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజు, వివిధ కేటగిరి ల ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లు మార్పు.. ఇక ఐదేళ్లకు ఒకసారి చేంజ్

తుంగతుర్తి : ప్రతినిధి (తెలంగాణపత్రిక)డిసెంబర్17: గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఐదేండ్లకోసారి రిజర్వేషన్లు మారనున్నాయి. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లు ప్రస్తుత ఎన్నికల్లో చేంజ్ కానున్నాయి. రిజర్వేషన్లు వరుసగా రెండు సార్లు కాకుండా ఒకే సారి ఉండే విధంగా పంచాయతీ రాజ్చట్టం 2018లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారు సైతం గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో మూడు గంటల పాటు జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నది.

**ప్రతి సారీ రిజర్వేషన్లు మార్పు తెలంగాణ పత్రిక**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలలో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి వరకు ఒక సారి రిజర్వేషన్ ఖరారు అది పదేండ్ల పాటు (రెండు టర్ములు) కొనసాగేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని ఒక టర్మ్‌కు కుదించింది. దీని ప్రకారం ప్రతి ఐదేండ్లకోసారీ రిజర్వేషన్లు మారనున్నాయి. రిజర్వేషన్‌ను ఒక సారరే (ఒక టర్మ్) అమలు చేయాలని వినతులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు చట్టానికి ప్రతిపాదించిన సవరణలకు కేబినేట్‌ఆమోదం తెలిపింది. చట్ట సవరణతో గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్‌లకు సంబంధించిన అన్ని రిజర్వేషన్లు మారనున్నాయి.

**ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా పోటీ**

ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లిదండ్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటి వరకు అనుమతి లేదు. దీంతో ముగ్గురు, అంత కన్నా ఎక్కువగా పిల్లలున్న వారు పోటీ చేసేందుకు అనర్హులుగా ఉండేవారు. అలాంటి వారికి సైతం ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని కొంత కాలంగా వినతులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చట్టానికి ప్రభుత్వం సవరణలు చేసింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చు.

**ప్రతి మండలానికీ కనీసం ఐదు ఎంపీటీసీ స్థానాలు**




ప్రతి మండలంలో కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండేలా ప్రభుత్వం చట్టానికి సవరణలు తీసుకొచ్చింది. ఈ నిర్ణయం ద్వారా తక్కువ జనాభా ఉన్న గ్రామీణ మండలాల్లోనూ కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండనున్నారు. ఎంపీపీ ఎన్నిక సమయంలో ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల్లో ఓటరు జాబితాలో ఓటరు చేరడానికి అర్హత తేదీని సైతం మార్చారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతి ఏడాదికి ఒకసారి అవకాశం కల్పించేది. కానీ తాజాగా ఏప్రిల్, జూలై, అక్టోబరు ఒకటో తేదీని (ఏడాదిలో మూడు సార్లు) అర్హత తేదీగా మార్చారు. కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా చట్టంలో మార్పులు చేశారు.

**సర్పంచ్‌లను తొలగించేందుకు కలెక్టర్లకు మరిన్ని పవర్స్**

సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను తొలగించే విషయంలో కలెక్టర్‌లకు మరిన్ని అధికారాలు ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. దీనితో పాటుగా అనర్హత వేటు వేసే విషయంలోనూ చట్ట సవరణ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఖర్చు, ఈవీఎంలు, బ్యాలెట్బాక్సుల వినియోగం విషయంలోనూ చట్ట సవరణకు ఆమోదం తెలిపారు. వీటితో పాటుగా అసెంబ్లీలో ఆమోదించనున్న పలు బిల్లులకూ కేబినెట్ ఆమోదం తెలపనున్నది. ఓఆర్ఆర్లోపలి 51 గ్రామ పంచాయతీలను దగ్గర్లోని మున్సిపాలిటిల్లో వీలినం చేయడం, హైడ్రా చట్టానికి సైతం కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# ఎలాంటి ఫైల్ నెంబర్ లేకుండా నోటీస్ జారీ

- తహశీల్దార్ తలుచుకుంటే భూమి లేకున్నా, తప్పుడు పాస్ పుస్తకమైనా సర్వేకు రెడీ
- తీరు మారని చింతలపాలెం తహశీల్దార్ మరియు సర్వేయర్
- ఎవరి ప్రోద్బలంతో రీ-సర్వేకి నోటీసిచ్చిన చింతలపాలెం తహశీల్దార్
- తహశీల్దార్ అండతో వారసత్వ ఆస్తిని కాజేయాలని చూస్తున్న వైనం



తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ శాఖ
తహశీల్దార్ కార్యాలయం, చింతలపాలెం మండలం

ISSUED UNDER RTI / ACT - 2005
NAIB TAHSILDAR
Chinthalapalem(M)
Suryapet Dist

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 17:సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం వజినేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 106 లో దొండపాడు గ్రామానికి చెందిన రామకోటమ్మ భర్త రాంరెడ్డి రెవెన్యూ రికార్డులను ట్యాంపరింగ్ చేసి తప్పుడు ధ్రువపత్రాలు మరియు రెవెన్యూ అధికారుల సంతకాల ఫోర్జరీ చేశారని బి/251/2021, 2021 ఆగస్టు 6న నాటి చింతలపాలెం తహసీల్దార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వారిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం జరిగింది. ఇట్టి విషయమై నాటి చింతలపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ 204/2022/ఎఫ్ ఐ ఆర్ 5/2022 తేదీ 30.12. 2022న కలగొట్ల రామకోటమ్మ భర్త రామిరెడ్డికి సర్వే నెంబర్ 106 నందు భూమి ఉన్నదా? ఉంటే వారికి ఏ విధంగా సంక్రమించిందని విషయంపై నివేదిక ఇవ్వవలసిందిగా చింతలపాలెం తహశీల్దార్ కార్యాలయాన్ని కోరగా నాటి తహశీల్దార్ ఎండి వాజిద్ అలీ లేఖ నెంబర్ బి/22/2023 తేదీ 20.01.2023న నాటి సర్వే నివేదిక మరియు మండల అదనపు గిర్ధవార్ నివేదికలను జతపరిచి వదినేపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 106 లో కలగొట్ల రామకోటమ్మ భర్త రామిరెడ్డి పేరున ఎలాంటి భూమి లేదని తేల్చి చెప్పడం జరిగింది. అయినా తాతల, తండ్రుల నుండి కాచిరాజు ఐతరాజు ప్రమీల భర్త రాం మోహన్ రావు సంక్రమించిన ఆస్తిని అప్పనంగా కొట్టేయాలని రెవిన్యూ రికార్డులు ట్యాంపరింగ్ చేసిన వ్యక్తి మరలా అదే నకిలీ పాస్ పుస్తకం జత చేసి సర్వేకి పెడితే చింతలపాలెం తహశీల్దార్ సురేందర్ రెడ్డి మండల సర్వేయర్ తో కలిసి ఎలాంటి ఫైల్ నెంబర్ లేకుండా నోటీస్ జారీ చేయగా చింతలపాలెం తహశీల్దార్ , సర్వేయర్, హుజూర్నగర్ ఆర్డిఓ సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు సర్వేయర్ నోటీస్ జారీ చేయడం సరికాదని తెలియపరిచి సర్వే నిలుపుదల చేయాల్సిందిగా విన్నవించడం జరిగింది. అయినా తీరు మారని చింతలపాలెం తహశీల్దార్ మరియు సర్వేయర్ మరల బి/565/2024, ది 13.12.2024 న సర్వేకు నోటీస్ జారీ చేసి ది 20.12.2024న భూమికి సంబంధించిన రికార్డులతో సర్వేకు హాజరుకావాలని నోటిసిచ్చారు. అసలు భూమేలేని వ్యక్తి, రికార్డులను తారుమారు చేసి ట్యాంపరింగ్ చేసిన వ్యక్తి, నకిలీ పాస్ పుస్తకం సృష్టించిన వ్యక్తి అదే పాస్ పుస్తకాన్ని పెట్టి సర్వేకు పెడితే తహశీల్దార్ (ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్) తలుచుకుంటే తప్పుడు పాస్ పుస్తకమైన సర్వేకు రెడీ అన్నట్లుగా సర్వేయర్ ఇచ్చిన నోటీసుకు సమాధానం చెప్పినా సర్వేను ఆపనని రీ సర్వేకు మళ్ళీ మళ్ళీ నోటీసులిచ్చిన ఇంచార్జ్ సర్వేయర్ ఎవరి ప్రోద్బలంతో రీ-సర్వేకి సిద్ధమవుతున్నారో వేచి చూడాలి.తాతల,తండ్రుల నుండి సంక్రమించిన ఆస్తిని కొట్టేయాలని చూస్తున్న వారికి సపోర్ట్ చేస్తున్న అధికారులపై ఉన్నతాధికారుల స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# అంగన్వాడి టీచర్లకు ట్రాకర్ యాప్ పద్ధతిపై శిక్షణ - సిడిపిఓ ఎల్లయ్య

దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక):అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే టేక్ హెూమ్ రేషన్ ను ఓషన్ ట్రాకర్ యాప్ లో ముఖ ధ్రువీకరణ పద్ధతి ద్వారా పంపిణీ చేసేందుకు అంగన్వాడి టీచర్లకు దుబ్బాక ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ ఎల్లయ్య ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, సూపర్వైజర్లు చంద్రకళ, రాజేశ్వరి, స్వరూపలు ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం గుడ్లు సక్రమంగా అందేలా ఓషన్ ట్రాకర్ ఆప్ లో ముఖ ధ్రువీకరణ పద్ధతిపై శిక్షణ ఇచ్చారు. భవిష్యత్తులో గర్భిణీ, బాలింతలు ప్రీస్కూల్ కూడా అమలు చేసే అవకాశం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 20 20 ఏప్రిల్ నుంచి వినియోగంలోకి తెచ్చిన ఓషన్ ట్రాకర్ ఆప్ తో లబ్ధిదారులకు సకాలంలో సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రతినిత్యం అంగన్వాడి కేంద్రం తెరిచిన వేళలు, పిల్లల హాజరు, హౌస్ విజిట్, కోడిగుడ్లు, బాలామృతం తదితర సమాచారం కూడా ఎప్పటికప్పుడు చేరుతుందన్నారు. అంతేకాకుండా అదనంగా పోషణ్ అభియాన్ యాప్ లో కేంద్ర ప్రభుత్వం తాజాగా ముఖ గుర్తింపు ధ్రువీకరణ సౌకర్యం జోడించిందన్నారు. దీంతో లబ్ధిదారుల ఫోటోలను నిక్షిప్తం



చేసి మరింత పారదర్శకంగా సేవలు అందించేందుకు మార్గం సుగమయిందని.. పోషన్ ట్రాకర్ యాప్ లోని ఫేస్ అతేంటికేషన్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు అన్ని స్థాయిల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా సంక్షేమ అధికారులు చెడిపోయే వాళ్ళు సూపర్వైజర్లకు ఆన్లైన్ ద్వారా అవగాహన పూర్తయింది అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో బుధవారం మిరుదొడ్డి మరియు భూంపల్లి, గురువారం తోగుట, శుక్రవారం దౌల్తాబాద్ మండలాల వారిగా అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని సిడిపిఓ ఎల్లయ్య తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకై ఎలక్ట్రికల్ వెహికల్ వాడాలి

- ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాల్లో దూసుకుపోతున్న ఏడిఎంఎస్..
- చిన్నముల్కనూర్ లో ఏడిఎంఎస్ వాహనాలపై అవగాహన..



చిగురుమామిడి,డిసెంబర్17 (తెలంగాణ పత్రిక): పర్యావరణ పరిరక్షణకై ఎలక్ట్రికల్ వెహికల్ వాడాలని ఏడిఎంఎస్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ రాణా ప్రతాప్ సింహ పిలుపునిచ్చారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న మూల్కనూర్ గ్రామంలో విద్యుత్ వాహనాల అవగాహన సదస్సు ఏడిఎంఎస్ డిస్ట్రిబ్యూటర్ల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని రాణా ప్రతాప్ సింహ వివరించారు.అదేవిధంగా నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాన్ని కల్పించే దిశగా కంపెనీ ఎండి అశోక్ తంగడి దేశవ్యాప్తంగా 1500కు పైగా షో రూమ్‌లను ఏర్పాటు చేశారని కంపెనీ డిస్ట్రిబ్యూటర్ రాణా ప్రతాప్ సింహ వివరించారు.ఇందుకుగాను ప్రతి ఒక్కరూ ఏడిఎంఎస్ విద్యుత్ వాహనాలనే వాడాలని పిలుపునిచ్చారు. ఎలక్ట్రిక్ వెహికిల్ ను వాడుతూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూనే ఆదాయాన్ని తగ్గించుకోవాలని వారు కోరారు.ఈ సమావేశం పిన్నింటి శంకర్ రెడ్డి అధ్యక్షతన స్థానిక గ్రామ ప్రజలంతా పాల్గొని విజయవంతం చేశారు.ముఖ్య అతిథులుగా మధు,సుతారి శ్రీనివాస్,పసుల శ్రీనివాస్, గ్రామ పెద్దలు ముస్కుల ప్రభాకర్ రెడ్డి,మర్రి రాజు,చిరంజీవి వెంకన్న,బూస బాలయ్య, కయ్యం మల్లయ్య పాల్గొన్నారు. ఈ యొక్క అవగాహన సదస్సు కు చిన్న ముల్కనూర్ తోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గజ్వేల్ ఔటర్ పై మరో రోడ్డు ప్రమాదం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ శివారులోని గజ్వేల్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మరువక ముందే మంగళవారం మరో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్ నుంచి సిద్దిపేటకు వెళ్తున్న సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జగదేవపూర్ మండలం మునిగడప గ్రామం నుంచి మేకల లోడుతో కూడిన అశోక్ లేలాండ్ వాహనం దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి వెళుతున్న క్రమంలో రిమ్మనగూడ వద్ద గల గజ్వేల్ ఔటర్ రింగ్ రోడ్డుపై బస్సును ఢీకొట్టడంతో అశోక్ లేలాండ్ వాహనంలో ప్రయా ణిస్తున్న ఆసిఫ్ (30) సుధీర్ (25) నవీన్ (22) సాజిద్ (28) నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారంతా జగదేవపూర్ మండలం మునిగడప గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



ప్రమాదంలో అశోక్ లేలాండ్ వాహనం అదుపుతప్పి గుంతలో కోరుకుపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, బస్సు డ్రైవర్ సమయ స్ఫూర్తితో వ్యవహ రించడంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారని ప్రత్యక్షంగా చూసిన ప్రయాణికులు తెలిపారు. ఈ ఘటనపై గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయిలో నిజామాబాద్ జిల్లాకు ఐదవ స్థానం

## సైబర్ క్రైమ్ కేసులను "జాతీయ లోక్ అదాలత్"ద్వారా సత్వర పరిష్కారం :ఇన్చార్జిపోలీస్ కమిషనర్ వెల్లడి...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్ :17 నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ కేసులు గత కొంతకాలంగా పరిష్కారం కాకుండా కోర్టులో మరియు బ్యాంకులలో అపరిస్మృతంగా ఉన్నాయి. ఇలాంటి 174 కేసులలో మొత్తం రూ 71,52,505-00 లను ఇప్పించడానికి తేదీ 14-12-2024 నాడు నిర్వ హించిన జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. వివిధ బ్యాంకులలో హెూల్డ్ అయి ఉన్న డబ్బులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఫిర్యాదుదారులకు వారి డబ్బులను ఇప్పించడానికి ఉత్తర్వులను జారీ చేయడం వేల కన్నా ఎక్కువ నష్టపోయిన 131 కేసులలో రూపాయలు 67,00221-0025 వేల కన్నా తక్కువ నష్టపోయిన 43 కేసులలో రూపాయలు 4,52,284-00, కోర్టులో ఫైల్ చేసిన మొత్తం 174 కేసులలో రూపాయలు ఆగిపోయిన డబ్బులను బాధితు లకు ఇప్పించడం కోసం ఎలాంటి ఆటంకాలు లేకుండా తగు చర్యలు తీసుకొని జాతీయ లోక్ కదల ద్వారా వివిధ రకాల సైబర్ నేరాలలో మోసపోయిన బాధితులకు పరిష్కరించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో నిజామాబాద్ జిల్లాకు సైబర్ క్రైమ్ కేసుల్లో సత్వర పరిష్కారం చేయడం వలన ఐదవ స్థానం వచ్చింది.

సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

1. లోని యాప్ లకు దూరంగా ఉండాలి. 2. కస్టమర్ కేర్ నెంబర్లను గూగుల్ లో అసలు వెతకవదు. ఆయా సంస్థల అధికారిక వెబ్సైట్ నుంచి మాత్రమే కస్టమర్ కేర్ నెంబర్లను పొందాలి.

3. అపరిచిత నెంబర్ల నుంచి ఫేస్బుక్ వాట్సాప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కు స్పందించవద్దు.

4. లాటరీ ఆఫర్ లంటూ వచ్చే మెసేజ్లను నమ్మవద్దు.

5. అన్వేరిఫైడ్ యాప్స్. వెబ్ సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దు. వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించి మోసపోవద్దు.

6. ఇది రిటర్న్ కమిషన్% బెస్ట్ సైట్లలో పెట్టుబడి పెట్టవద్దు.

7. ఫాస్ట్ ఫార్వర్డ్. ఓటిపి. పిన్ లాంటి వివరాలను ఎట్టి పరిస్థితులలో ఎవరికి షేర్ చేయవద్దు.

8. ఒక పోలీస్ అధికారి పేరుతో మీకు ఫోన్ చేసి మీ ఆధార్ గురించి మాట్లాడితే స్పందించకండి ఇది ఒక స్కాం.

9. మీరు "డిజిటల్ అరెస్ట్" లో ఉన్నారని వారు మీకు చెబితే స్పందించవద్దు ఇది ఒక స్కాం.

10. మీకోసం ఉద్దేశించిన లేదా మీరు పంపిన ప్యాకేజీలో డ్రగ్స్ కొనబడిందని వారు మీకు చెబితే ప్రతి స్పందించవద్దు. ఇది ఒక స్కాం.

11. ఎవరైనా మీకు కాల్ చేసి, వారు పొరపాటు న మీ యూ.పీ.ఐ. ఐ.డీ.కి డబ్బు పంపారని మరియు వారు తమ డబ్బును తిరిగి ఇవ్వాలని



కోరితే. ప్రతిస్పందించవద్దు. ఇది ఒక స్కాం

12. సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే ఒక గంటలోపు ఫిర్యాదు చేసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులు సాధ్యమైనంత వరకు ఎక్కువ రికవరీ చేసే అవకాశం గలదు. కావున సైబర్ క్రైమ్ బారిన పడినవారు ఈ "గోల్డెన్ అవర్"లో 1930 కు త్వరితగతిన ఫోన్ చేసి సమాచారం అందించగలరని. నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సి. హెచ్. సింధు శర్మ ఐ.పీ.ఎస్. తెలియజేశారు.

## అభివృద్ధి అంశాలపై సమీక్షించిన కలెక్టర్



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం కాకతీయ మేఘ టెక్స్టైల్ పార్క్ విమానాశ్రయం ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్డు, నేషనల్ హై వే గ్రీన్ కారిడార్ తదితర అంశాల పురోగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులతో సమీక్షించి నిర్దేశిత గడువులోగా ఆయా లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో చేపట్టవలసిన ఉపాధి ఉద్యోగాలు అవకాశాలు, తదితర అంశాల పై ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమా రాణి, టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ స్వామి, జిఎం ఇండస్ట్రియల్ సల్మాన్ రాజ్ సంబంధిత మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్17(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట-భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి నూతన గృహప్రవేశానికి మంగళవారం దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సుజాత, జిల్లా నాయకులు రంగయ్య రాజిరెడ్డి, పలు మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్



పెబ్బేరు డిసెంబర్ 17 ( తెలంగాణ పత్రిక):పెబ్బేరు పోలీస్ స్టేషన్లో గత నెల 11-11-2024 రోజు దవాజ్ పల్లి గ్రామానికి చెందిన పెద్దముక్కుల నందమ్మ ను ఇద్దరు వ్యక్తులు ఫోన్లో పరిచయం చేసుకొని పెబ్బేరుకు రమ్మని పిలిపించి మాయమాటలు చెప్పి బీచ్ పల్లి ప్రాంతంలో తీసుకపోయి నందమ్మ వద్ద ఉన్న కడియాలు, కమ్మలు, మ్యాటీలు ఇప్పించుకొని వారిని అక్కడే వదిలేసి వెళ్లిపోయారు వెంటనే పెబ్బేర్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా పెబ్బేర్ ఎస్ ఐ హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంక్వయిరీ చేసి ఇద్దరు దొంగలను %ూ%1 బోయ శివ, %ూ%2 జయన్న గద్వాల జిల్లాకు చెందిన ఇద్దరిని వ్యక్తులను మంగళవారం రోజు అరెస్టు చేసి కోర్టుకు తరలించమని పెబ్బేర్ ఎస్ఐ సిహెచ్ హరిప్రసాద్ రెడ్డి తెలియజేశారు

## బీఆర్ఎస్ ప్రభుత్వమే సర్పంచులకు బకాయిలు చెల్లించలేదు

### - దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్

దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్17(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజక వర్గం అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 సంవత్సరం నుండి సర్పంచులకు బిల్లులు చెల్లించక సర్పంచులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యలు చేసుకునేలా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాద అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిన సర్పంచుల పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొంత వరకు విడుదల చేసిందని, మరిన్ని విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. గురుకుల హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయని బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు.పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉ ండి అధికారం కోల్పోయి సంవత్సరం కాగానే గురుకులాలలో ఉన్న సమస్యలు కనబడుతున్నాయ పది సంవత్సరాలలో గురుకుల హాస్టల్ల కు, పాఠశాలలకు ఏమి చేసింది లేదని వారే ఒప్పుకున్నట్టు అయిందని తెలిపారు. మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## తొగుట పీఠాధిపతిశ్రీ మాధవనంద సరస్వతి ఆధ్వర్యంలో

### శ్రీ భ్రమరాంబిక సైతం మల్లికార్జున దేవాలయంలో ఘనంగా మహా రుద్రాభిషేకం





మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం డిసెంబర్17 తెలంగాణ పత్రికవెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామ సమీపం లో నెలకొని వున్న శ్రీ మల్లికార్జున దేవాలయంలో తోగూట ఫీటాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి ఆధ్వర్యం మహారుద్రాభిషేకం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు ,మదన్ రెడ్డి ,జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, లుపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయంలో కొలువైన శివలింగానికిపంచామృత అభిషేకాలుచేశారు,లోక కళ్యాణర్థం మహారుద్రం ను నిర్వహిస్తున్నట్లుపీఠాధిపతి మాధవానంద సరస్వతి భక్తులకు ప్రవచనాలుచేశారు ఎమ్మెల్యేసునితరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పాడీ పంటలు సుభిక్షంగా వుండాలని మహారుద్రభిషేకం నిర్వహించారన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ,మాజీ ఎంపీపీ స్వరూపా నరేందర్ రెడ్డి,బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అనంత రెడ్డి , వెన్నవరం మోహన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, పడిగే నర్సింలు ,నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 17 ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని మంగళవారం భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా లగచర్ల భూసేకరణ బాధితులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతాంగానికి న్యాయం చేయాలని రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు..ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ ఫార్మాసిటీ కోసం హైదరాబాద్ శివారు ప్రాంతంలో కేసీఆర్ ప్రభుత్వంలో 14000 ఎకరాలు సేకరించి పెడితే ఇప్పుడు అది కుదరదని గిరిజన రైతాంగం సాగు చేసుకుంటున్నా భూములపై కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సొంత ఫార్మసిటీ కోసం రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కుని ప్రయత్నాన్ని వ్యతిరేకించి భూములు కాపాడుకున్న రైతాంగానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని తెలియజేశారు ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు 600 అబద్దాలతో గద్దెనెక్కిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మొండి చెయి చూపించిందని రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని రైతులకు పదిహేను వేల రూపాయల రైతుబంధు ఏ రైతు ఎకౌంట్లో పడ్డాయో చూపించాలని ప్రశ్నించారు సంగారెడ్డి జిల్లా జైల్లో ఉన్న రైతులను తక్షణమే విడుదల చేయాలని గిరిజన పేద రైతాంగం పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు ,బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి డర్ర దామోదర్, ఉద్యమ సీనియర్ నాయకులు చిడెం రవికుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, ముదుంబా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, జాగర శాంతమూర్తి యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, మాజీ అధ్యక్షురాలు జానకమ్మ, జక్కుల సమ్మయ్య, గద్దం వివేక్, మాజీ వార్డు సభ్యులు కిరణ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీను, కొప్పుల వినోద్, బద్ది ఆదినారాయణ, ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనంలో అవకతవకలు జరుగొద్దు.!?

### - ప్రధానోపాధ్యాయునితో చర్చించిన చిరంజీవి యాదవ్






సిద్దిపేట/చిన్నకోదూరు, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మ ధ్యాహ్న భోజనాన్ని ఓబిసి సెల్ మండల అధ్యక్షులు బంక చిరంజీవి యా దవ్ మంగళవారం పరిశీలించారు.

నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాల న్నారు.భోజనం అం దించే విషయంలో ఒకత ఒకలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని.. ఇకమీదట భోజనం విషయంలో ఎలాంటి అవకత లేకుండా చూసుకో వాలని ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డికి తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనంఎలా అందిస్తున్నారని విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఓబిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి కోనేటి కరుణాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ మహిళలు ఉచిత కుట్టుమిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోండి

### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్. రమాదేవి

కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 17, తెలంగాణ పత్రిక :తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మైనారిటీ మహిళలు (ముస్లిం,సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు) అందిస్తున్న ఉచిత కుట్టుమిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల మహిళలు ఈనెల 31వ తేదీ సాయంత్రం 5.30 గంటల లోగా టి. జి. ఓ. బి. ఎం. ఎం. ఎస్. వెబ్ సైట్ www.tgob mms. cgg.gov.in లో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ప్రతిని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. అభ్యర్థులు తెల్ల రేషన్ కార్డు / ఆహార భద్రత కార్డు కలిగి గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయలు,పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయలు వార్షిక ఆదాయం కలిగి ఉండాలని, ఆధార్ కార్డు, 18-55 సంవత్సరాల వయసు, తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ / ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా శిక్షణ పొందిన టైలర్ సర్టిఫికెట్, కనీస విద్యార్హత 5వ తరగతి కలిగి ఉండాలని, ఆసక్తి, అర్హత గల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## క్రిస్మస్ వేడుకలు నిర్వహణపై కలెక్టర్ సమీక్ష




వరంగల్ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)క్రిస్టమస్ పండుగ 2024 ను పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మైనారిటీ శాఖ అధికారి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి,పాల్గొని జిల్లాలోని వివిధ మండలాల తహసీల్దార్లు ,మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించడమైనది. ఈ సంవత్సరానికి క్రిస్మస్ వేడుకల ఫెస్టివల్ నిర్వహించుటకు ప్రభుత్వం నియోజక వర్గానికి 2 లక్షల చొప్పున 6 లక్షలు విడుదల చేయడమైనదని, క్రిస్టమస్ పండుగ ప్రశాంతంగా నిర్వహించుటకు నియోజక వర్గ స్థాయిలో ఏర్పాటు చేసి కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగ ఘనంగా నిర్వహించుటకు నియోజక వర్గ ప్రత్యేక అధికారులను నియ మించడమైనదని అన్నారు. నియోజక ప్రత్యేక అధికారులు నియోజక వర్గం పరిదిలో సీసీఓసి కమిటీ ఎంపిక చేసి కమిటీ నిర్ణయం మేరకు డిసెంబర్ 23 లోగా ఫెస్ట్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్టీవో ఉమరాణి, సంబంధిత అధికారులతో పాటు చర్చి ఫాస్టర్లు పాల్గొన్నారు.

## ఈ నెల 19న మినీ జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ. రవికృష్ణ

కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 17, తెలంగాణ పత్రిక :జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో ఈనెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా ఉ పాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ. రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ కరీంనగర్ సంస్థ వారి ఆధ్వర్యంలో మంచిర్యాల, గోదావరిఖని, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాలలో పని చేసేందుకు 40 ఫార్మసిస్ట్ పోస్టులకు పి. సి. ఐ. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తో కూడిన డి/ బి ఫార్మసీ కలిగి ఉండాలని, 50 కస్టమర్ సపోర్ట్ అసోసియేట్, 100 జూనియర్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్ పోస్టులకు ఎస్. ఎస్. సి./ ఇంటర్/ ఏదేని డిగ్రీ కలిగి ఉ ండాలని, 18-30 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9440514962, 9502786438, 9160608476 నెంబర్ లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అమ్మవారి ఆలయ దొంగలు ఎవరు ?

**- సన్నిధానం హుండీలో పడ్డ కానుకలు ఏమైనట్లు !- నేటికీ లెక్కలోకి రాని విదేశా డాలర్లు.- అమ్మవారి చీరలు అమ్మకాలలో చేతు వాటాలా ?- ఆలయ ప్రాంగణంలో పూజలు నిర్వహిస్తే వేలు రూపాయలేనా !- అమ్మవారి ఉండి లెక్కింపులో సీసీ కెమెరా పనిచేయవా ?- ఆలయ ఈవో ఉన్న లేనట్టేనా !- కమిటీ కాని కమిటీ తో హుండీలు లెక్కింపుల?- అమ్మవారి ఆలయం సన్నిధిలో దొంగల వాటాల- ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో వింత పోకడి**






అశ్వారావుపేట డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక):తెలంగాణలోని రాజకీయంతో పాటు దైవభక్తి కూడా ఎక్కువే ఇటువంటి దైవభక్తిని కొన్ని కొన్ని దేవాలయంలో కొందరు అనేక రకాలుగా దొంగల అవతారం ఎత్తి భారీ స్థాయిలో భక్తుల నుండి జలగల్లా రక్తాన్ని పీల్చుకుంటున్నారు. నిజానికి దేవుడు సొమ్ము అంటే ఎవరికైనా భయం ఎక్కువే కొందరు మాత్రం అటువంటి సొమ్మును సైతం మింగేస్తూ కంటికి కనిపించకుండా దోచుకుపోతున్నారంటే ప్రజల నుండి భక్తిని చూపించి ఏ రకంగా దొండుకుం టున్నారో తెలియని ప్రశ్నగా మిగిలింది చివరికి అమ్మవారి చీరలను సైతం రహస్యంగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నా సంఘటనలు లేకపోవటం లేదు ఆలయంలో ఎవరైనా భక్తులు తమ వాహనాలకు ఎలాంటి హాని జరగకుండా ఉండేందుకు దైవ కరుణ కావాలని ఆలయ ప్రాంగణంలోకి పూజ కోసం వెళితే 5016 రూపాయల నుండి వసూళ్ల పర్వం మొదలవుతుంది.ఆలయంలో ప్రతి నెలకొకసారి ప్రధాన ఉండి లెక్కింపులో సీసీ కెమెరాలు సైతం పనిచేయకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది ఆలయానికి ప్రభుత్వ అధికారి అయిన ఈవో ఉన్న లేనట్టుగానే వ్యవహారం కొనసాగుతుంది. ఇక ఆలయం నికి కమిటీ కానీ కమిటీ సభ్యులతో ఆలయాలు లెక్కింపులు ఇతరేతర పనుల కార్యక్రమాలు జరిపించడం మండలంలోని భారీ స్థాయిలో పలు విమ ర్శలకు తావనిస్తుంది అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ ఆలయం లోని కొందరు సిబ్బంది దొంగల అవతార వ్యక్తి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారు.

**ప్రధాన హుండీలో కానుకలు లెక్కింపులో లేనట్టేనా !**

ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ ఆలయం పచ్చని అరణ్యం మధ్యలో ప్రశాంతమైన వాతావరణం లో ఉండటం ప్రజలు చేసుకున్న వరం ఇటువంటి దేవాలయానికి అనేకమంది సుధీర ప్రాంతాల నుండి కూడా అమ్మవారి దర్శనానికి వస్తూ ఉంటారు. ఇటువంటి దర్శనానికి వచ్చే సందర్భంలో కొందరు విదేశాల నుండి కూడా వచ్చిన సందర్భాలు లేకపోలేదు ఇటువంటి సందర్భంలో అనేకమంది ఆస్ట్రేలియా నుండి గాని అమెరికా నుండి గాని విదేశాల నుండి స్వదేశానికి వచ్చే సమయంలో డాలర్లను సైతం తీసుకువచ్చిన సందర్భాలు లేకపోలేదు గత 15 సంవత్సరాల నుండి అమ్మవారి ఆలయంలోని ప్రధాన ఉండి లో కానుకలుగా భక్తులు సమర్పించిన విదేశాల డాలర్లను సైతం నేటికీ లెక్కింపుకు రాకపోవడం ఎంతో ఆశ్చర్యకరం గురిచేస్తుంది. నిజానికి ఒక డాలర్ విషయమే కాకుండా అలాగే బంగారం వెండి ఇతర ఇతర వస్తువులు వంటివి భక్తులు కానుకలుగా సమర్పించిన వస్తువులు లెక్కింపులోకి నేటికీ జమకపోవడం కొసమెరుపు నిజానికి 15 సంవత్సరాల నుండి స్వదేశ డాలర్ను పల్లెటూరు ప్రజలు ఎప్పుడన్నా లెక్కింపు విషయంలో పత్రిక ప్రకటనలో కానీ లేక లెక్కింపు విషయంలో గానీ ప్రజలకు చూపిస్తూ చూడాలని పల్లెటూరు భక్తి జనాలకి ఉన్నప్పటికీ ఆలయంలో ఉన్న కొందరు అటువంటి డాలర్లను లెక్కింపు సమయం ముందే వాటిని తెరచాటుకి తరలించడం జరుగుతుందని విశ్వసనీయ సమాచారం

**అమ్మవారి చీరల లో చేతువాట ప్రదర్శించింది ఎవరు?**

గిరిజన మహిళ అయిన శ్రీశ్రీశ్రీ చిలకల గండ ముత్యాలమ్మ అమ్మవారికి అనేక భక్తులు కానుకలతో పాటు మొక్కుబడిగా చీరలు జాకెట్ వంటి కానుకలను సైతం సమర్పించుకోవడం సాంప్రదాయం ఇటువంటి సాంప్రదాయాన్ని ఆలయంలోని కొందరు వ్యక్తులు రహస్యంగా చీరలను తమ సొంత గృహాలకు తరలించి వ్యాపారాలను కొనసాగించటం అది కాస్త గ్రామస్తులకు తెలవటం తో ఎక్కడ తన రహస్య చీరల వ్యాపారం బయటపడుతుందోనని పసిగట్టిన ఆ ప్రబుద్ధుడు గుట్టి చప్పుడు కాకుండా అమ్మి సొమ్ము చేసుకున్న వాటికి బదులుగా మరికొన్ని చీరలను కొనుగోలు చేసి వాటిని ఆలయానికి రహస్యంగా సమర్పించారన్నట్లు విశ్వసనీయ సమాచారం దేవుడు సొమ్ము కాజేయడానికి ఎందరో మహా నుభావులు గుంట నక్కలాగా కాపేసుకొని జీవిస్తున్నారని తేటతెల్లమ వుతుంది.

**ఆలయం ప్రాంగణంలో అనేక దందాలు**

నిజానికి ఆదివారం వచ్చిందంటే శ్రీశ్రీశ్రీ చిలకలగండ ముత్యాలమ్మ ఆలయం ప్రాంగణంలో అనేకమంది రకరకాలుగా తమ మొక్కులను తీర్చుటకు సుధీర్ ప్రాంతాల నుంచి వస్తుంటారు ఇటువంటి సందర్భంలో ఆలయానికి సంబంధించిన కొందరు వారు తిరిగి ప్రయాణం చేసే సందర్భంలో సంఘటన స్థలానికి చేరుకొని చెట్టు వద్ద విందు ఏర్పాటులకు అమ్మవారి రసీదును పొంది ఉండాలని నిబంధనలను పెట్టి ఒక కొరవద్ద నుండి 600 రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకు అనాధికారకంగా వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ఆలయ ప్రాంగణంలోని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన కేవలం 50 నుండి 150 రూపాయల మాత్రమే ప్రభుత్వం నిబంధన ప్రకారం వసూలు చేసే కార్యక్రమం ఉన్నప్పటికీ కొందరు మాయదారి దొంగలు వారికి నచ్చిన రీతిలో భక్తులు వద్ద నుంచి దుండుకుంటున్నారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఆలయం పై జరుగుతున్న అక్రమాలపై విచారణ కొనసాగించి అమ్మవారిని సొమ్మును కాజేస్తుని మింగేస్తున్న వారిని కట్టడి చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అశ్వారావుపేట మండల ప్రజలు కోరుకుంటున్నారు

ఆల ఈవో సూర్య ప్రకాష్ రావును చరవాణి ద్వారా సమాచారం కొరకు ప్రయత్నించగా తమ విధులకు హాజరైన నాటినుండి నేటి వరకు ఒక్క విదేశాలరు సైతం హుండీలో పడలేదని అలాగే అమ్మవారి చీరలు విషయంలో నేను ఉన్న సమయంలో జరగలేదని ఆలయానికి సంబంధించిన ఏ విషయమైనా నేను కొనసాగుతున్న సందర్భంలోనే బదులు ఇస్తానని సమాధానం చెప్పడం జరిగింది.

## ..ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన యువకులకు సన్మానం..
## ..భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన యువ కిరీటాలు నరాని శ్రీకాంత్ యాడవరపు మధు తల్లిదండ్రుల కలలు సహకారం చేసినటువంటి ఇద్దరు యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందినందుకు మంగళవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు భారతీయ జనతా పార్టీ మండల శాఖ నాయకులు మాట్లాడుతూ యువత కష్టపడి చదువుకొని తల్లిదండ్రుల యొక్క కలలను సహకారం చేసే విధంగా ముందుకు వెళ్లి అన్ని రంగాల్లో ఉద్యోగాలు సాధించి స్ఫూర్తిదాయకంగా మారాలని ఘనంగా సన్మానించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గంట అశోక్ జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్ రెడ్డి మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి



కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్ సీనియర్ నాయకులు రాజు గౌడ్ సత్యనారాయణ నాగరాజు శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ రాజిరెడ్డి మెట్టు శ్రీనివాస్ కాట నరేష్ తదితరులు పాల్గొన్నారు

## రహదారి ప్రమాదాల నివారణకు
# పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 17, తెలంగాణ పత్రిక :జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అధికారులు సమన్వయంతో పనిచేసే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు,మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రత కమిటీ సమావేశానికి జిల్లా ఎస్. పి. శ్రీనివాస్ రావు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి హాజరై జాతీయ రహదారుల శాఖ, రోడ్లు భవనాల శాఖ, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, రవాణా, పురపాలక, పంచాయితీ రాజ్ శాఖల అధికారులతో రహదారులపై ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారుల ప్రమాదాల నివారణకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రహదారులపై ప్రయాణించే వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ లలో ప్రయాణించే వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రహదారులు, కల్వర్టులు, వంతెనల వద్ద ఏర్పడిన గుంతలను పూడ్చివేయాలని,హౌ అనుబంధ రహదారుల వద్ద వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారులపై స్పీడ్ గన్ లు ఏర్పాటు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని తెలిపారు. రాంగ్ రూట్ లో వచ్చే వారి అధికంగా ప్రమాదాలకు గురవుతున్నారని, రహదారులపై పశువులు సంచరించకుండా ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జూనియర్ కళాశాల లలో



ప్రమాదాల నియంత్రణపై పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు.హౌ రహదారులను అనుకొని ఉన్న జన్నింగ్ మిల్లుల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, రహదారులు ఆక్రమణకు గురికాకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఎస్. పి. మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం 139 ప్రమాదాలు జరిగాయని, ఈ సంవత్సరం జనవరి నుండి నవంబర్ నెల వరకు 133 ప్రమాదాలు సంభవించాయని, అధికారుల సమన్వయంతో ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విస్తృతస్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, రాంగ్ రూట్, హెల్మెట్ లేని ప్రయాణం, ఇతర రోడ్డు భద్రత నియమాలు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాహనదారులు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ. ఈ. ప్రభాకర్, రోడ్డు భవనాల శాఖ ఈ. ఈ. శైలేందర్, జిల్లా రవాణా శాఖ అధికారి రాంచందర్, జాతీయ రహదారుల సంస్థ, పంచాయతీరాజ్, ఆర్. టి. సి. అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రూ. 40 లక్షల అల్ప్రోజలం పట్టి వేత

**- రెండు రోజుల వ్యవధి లో రూ.40 లక్షల అల్ప్రోజలం స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట నుంచి కిష్టాపూర్‌కు తీసుక వెలుతున్న ప్రమాదకమైన అల్ప్రోజలం సిద్దిపేట ఎక్సైజ్ ఎస్‌హెచ్ఓ శ్రీనివాస్, డి టి ఎఫ్ సీఐ శ్రీధర్ సిబ్బందితో కలిసి ఈ నెల 13న 2.50 కిలోల అల్ప్రోజలంను సిద్దిపేట నుండీ కిష్ట సాగర్ వెళ్తున్న గడ్డమీది రాజు గౌడ్ వద్ద పట్టుకున్నారు. పట్టుకున్న అల్ప్రోజోలం విలువ రూ. 25 లక్షలు ఉంటుందని ఎస్‌హెచ్ఓ శ్రీనివాస్ తెలిపారు. ఇదిలా ఉండగా సిద్దిపేట పట్టణంలోని కాకతీయ కాలనీలో మరుపల్లి అర్జున్ ఇంట్లో ఈ నెల 16న రూ. 15 లక్షల విలువ చేసే 1.50 కిలోల అల్ప్రోజలం పట్టు బడింది. అల్ప్రోజలం మహారాష్ట్ర నుంచి తెలంగాణలోని పలుప్రాంతాలకు అల్ప్రోజోలం వచ్చిందనే సమాచారం అందుకున్న ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్‌లు నిజామాబాద్ జిల్లా బోధన్‌లో 4.20 కిలోల అల్ప్రోజోలంను ఎస్ టి ఎఫ్ ఎక్సైజ్ సూపరిండెంట్ ప్రదీప్‌రావు, డీఎస్పీ తుల శ్రీనివాసరావులు నాలుగు రోజుల క్రితం పట్టుకున్నారు. మహరాష్ట్ర నుంచి 20 కిలోల అల్ప్రోజోలం వచ్చిందనే సమాచారం మేరకు 8.20 కిలోల అల్ప్రోజోలం అంటే రూ. 85 లక్షల విలువ గల అల్ప్రోజలంను పట్టుకున్నారు. మిగిలిన అల్ప్రోజలం




కోసం ఎక్సైజ్ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. అల్ప్రోజోలంను పట్టుకున్న ఎక్సైజ్ టీమ్‌లను ఎక్సైజ్ ఎన్ ఫోర్సమెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు. మెదక్ డిప్యూటి కమిషనర్ జె.హరికృష్ణ అసిస్టెంట్ కమిషనర్ జి. శ్రీనివాసరెడ్డిలు అభినందించారు.

## దేశానికి అన్నం పెట్టే రైతన్నను థర్డ్ డిగ్రీ తో వేధిస్తారా
## కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను అరికడతాం

**నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 17: దేశానికి అన్నం పెట్టే రైతన్నను థర్డ్ డిగ్రీ తో వేధిస్తారని కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను అరికడతామని హుజూర్నగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు శ్రీ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజవర్గం కొడంగల్ లో తన అల్లుడు ఏర్పాటు చేసే ఫార్మా కంపెనీ కోసం లగచర్ల గిరిజన రైతులు తమ భూములు ఇవ్వబోమనందుకు ఏ తప్పు చేయని వారిపై అక్రమంగా కేసులు బనాయించి చిత్రహింసలు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి 40 రోజులుగా జైళ్లలో నిర్బంధించి, గుండె నొప్పితో బాధపడుతున్న హీరియా నాయక్ అని గిరిజన రైతు చేతికి బేడీలు వేసి ఆస్పత్రికి తీసుక పోయిన కాంగ్రెస్ ప్రభుత్వ పాశవిక నియంతృత్వ , అమానవీయ, అణిచివేత చర్యలను తీవ్రంగా ఖండిస్తూ హుజూర్నగర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది అనంతరం వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో అబద్ధపు హామీలతో రైతన్నల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశానికి అన్నం పెట్టే అన్నదాత చేతికి బేడీలు వేసిందని మండిపడ్డారు ఒకపక్క ఫార్మా విలేజ్ ను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం మరొకపక్క పారిశ్రామిక కారిడార్ పేరుతో రైతన్న భూములను గుంజుకోవాలని ప్రయత్నం చేస్తుందని ఇది దుర్మార్గమైన చర్య అన్నారు లగచర్ల రైతుల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వక అధ్యక్షులు కేటీఆర్ శాసనసభ పక్ష ఉప నేత హరీష్ రావు



మాజీ మంత్రి జగదీష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం చట్టసభలను అవమానించడమే అని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజా పాలన ముసుగులో ప్రజా కంటక పాల నడుస్తుందని ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియో జకవర్గ నాయకులు మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు డిసిసిబి డైరెక్టర్లు దొండపాటి అప్పిరెడ్డి కొమ్ము కరుణ సైదులు మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్ వివిధ మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య సయ్యద్ అబ్దుల్ నబీ బచ్చు శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రెక్కల శ%శీ%బిరెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు ములకలపల్లి రాంబాబు నగేష్ రాథోడ్ చంద్రమౌళి తోట బిక్షం పరుశురాం మట్టారెడ్డి వెంకటరమణ అంజి యాదవ్ రామ్ శెట్టి రాము మహిళ నాయకురాలు రత్నశ్రీ పల్లె సంతోష్ బచ్చ లకూరి నాగశేకర్ అభిమల్ల నాగరాజు లక్క వెంకన్న కోల శీను గురవయ్య రవీందర్ లక్ష్మి రామకృష్ణ సాయి నాగరాజు మైసయ్య బాల సైదా సత్యనారాయణ నరసింహారావు వసంత నాగరాజు చంద్రగిరి రాము సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 17, తెలంగాణ పత్రిక :మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం లతో కలిసి రాజంపేట తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తో పాటు ఇతర తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖల ద్వారా జిల్లాలోని 105 స్వయం సహాయక సంఘాలకు మంజూరైన 6 కోట్ల 89 లక్షల రూపాయల చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ కమిటీ క్రింద ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులలో స్వయం సహాయక సంఘాల



మహిళలకు భాగస్వామ్యాన్ని కల్పిస్తూ పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పన పనులను అప్పగించడం ద్వారా సంఘాల బలోపేతానికి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా క్యాంటీన్లు, ఇతర గుర్తించబడిన వ్యాపారాలలో అభివృద్ధి చెందేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ పరిధిలో బాల్యవివాహాలు జరగకుండా పర్యవేక్షిస్తామని మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు, సెర్ప్ అధికారులు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శారద, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతి కథనభేరి గోడపత్రిక ఆవిష్కరణ




కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక)టీఎస్ సిపిఎస్ఇయు ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో కాకతి కథనబేరి గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 22న ఆదివారం రోజున వరంగల్ ఇస్లామియా గ్రౌండ్స్ లో ఉద్యోగులతో కాకతీయ కథన బేరి సభను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిపిఎస్ ఉద్యోగులు తాసిల్దార కార్యాలయంలో కాకతీ కథన బేరి గోడ పత్రికను సంఘం నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ ఈ యు జిల్లా అధ్యక్షులు నాగ ముని, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్,శంకర్, కేసముద్రం ఆర్ఐ బాబు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు నూతన సంవత్సర డైరీలు అందజేత



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక): సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్రాజ్ పండరిల ఆధ్వర్యంలో న్యాయవాదులందరికీ మంగళవారం నూతన సంవత్సరం డైరీలను అందజేశారు. ఈ సంధర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్ రాజ్ పాండరి మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డి గత నాలుగైదు సంవత్సరాల నుండి ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్నటువంటి న్యాయవాదులు అందరికీ ఉచితంగా డైరీలను , బ్యాగులను అందజేస్తూ ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేస్తున్నారని, ఆయన సేవానిరతిని కొనియాడారు.

## వ్యక్తి అదృశ్యం



శంషాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 17, తెలంగాణ పత్రిక:శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం. కవ్వ గూడ గ్రామానికి చెందిన మెట్టు భాస్కర్ (37) హిమాయత్ సాగర్ లో చేపలు పట్టడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు భాస్కర్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించినట్లు తెలిపారు. తప్పిపోయిన మెట్టు భాస్కర్ ఆరెంజ్ కలర్ టీ షర్ట్ ధరించినాడని కాఫీ కలరు నైట్ ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు.ఇట్టి విషయము పై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## విద్యుత్ షాక్ తో కార్మికుడు మృతి



తెలంగాణ పత్రిక ఖమ్మం: తల్లాడ (డిసెంబర్ 17)కరెంటు షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం తల్లాడ లో జరిగింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లా, బుచ్చి పాపన్నపాలెం గ్రామానికి చెందిన అలుగుల వెంకటేశ్వర్లు (35) కుటుంబ సభ్యులు మరి కొంతమంది కుటుంబాలు కలిసి గత 2 నెలల క్రితం కొత్తగూడెం రోడ్డులో గల సప్తగిరి వెంచర్ లో ఉంటూ సిమెంట్ కాంక్రీట్ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ప్రధాన రహదారి వెంట సైడ్ డ్రైనేజీ నిర్మించేందుకు కాంక్రీట్ మిషన్ (ఎజాక్సర్)తొ సిమెంట్, కంకర, ఇసుక మిశ్రమం సైడ్ బాక్సుల్లో పోసే క్రమంలో మిషన్ కు 11 కె.వి విద్యుత్ తీగల తగలడంతో మిషన్ ను పట్టుకున్న వెంకటేశ్వర్లు విద్యుత్ షాక్ కు గురయ్యాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని తల్లాడ పీహెచ్ సీ తరలించగా డాక్టర్ పరిశీలించి ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా వెంకటేశ్వర్లు అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ప్రమాద స్థలాన్ని తల్లాడ ఎస్సై బి కొండలరావు పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులు ఖండించండి

### - సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక): కేసముద్రం,ఇనుగుర్తి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్నా సందర్భంగా పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడం బాధాకరమని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో పనులు చేస్తున్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ వెనుకబడిన తరగతులకు చెందిన వారే అధికంగా ఉన్నారన్నారు.గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్మికులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని,కానీ ప్రభుత్వాలు,పాలకులు గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోకపోవడం,వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారంగా గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు రూ 18 వేల వేతనం ఇవ్వాలి,పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,పది లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో జాటోత్ మంగీలాల్,కొమురయ్య, బోళ్ళ రాములు, ఉమా, ప్రసాద్, దర్గయ్య, యాకమ్మ, సోమక్క, పార్వతమ్మ,భిక్షం చందు తదితరులు పాల్గొన్నారు.




### యుఎస్ఎలోని టెక్సాస్ ఏ మరియు ఎం యూనివర్సిటీ, శాన్ ఆంటోనియోతో

## కిట్స్ వరంగల్ కు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం





హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక): ఎం.ఓ.యూ ఈ ఒప్పందంహౌకిట్స్ డబ్ల్యు క్యాంపస్ లోనిహౌఅడ్మినిస్ట్రేటివ్ కమిటీహౌహాల్లోవిద్యార్థులకు ఇన్స్టిట్యూట్ నుండి శిక్షణ,హౌనూతనహౌ పరిశోధనలకు, వ్యవస్థాపకత,హౌ పరిశ్రమ నిర్మాణ నైపుణ్య, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించే సాంకేతిక విద్య వంటి పలు సేవలను అభివృద్ధికి తోడ్పడుతుంది అనిహౌడాక్టర్ విజయ్ గొల్లహౌటెక్సాస్ ఏ మరియు ఎం యూనివర్శిటీ శాన్ ఆంటోనియో లో రీసెర్చ్ అండ్ హెల్త్ సైన్సెస్ వైస్ ప్రెసిడెంట్ మరియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి సంయుక్తంగా ప్రకటించారు.వరంగల్ లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ కిట్స్-వరంగల్ స్టూడెంట్ స్కాలర్షిప్ లు, ఫ్యాకల్టీ ఎక్స్పర్ట్ టాక్ – ఆన్లైన్, స్టూడెంట్ సమ్మర్ ఇంటర్న్షిప్ లు,హౌసహకారం, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లు –ఆన్లైన్, టీచింగ్ సెమిస్టర్ కోర్సు – ఆన్లైన్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్లు,హౌద్వారా టీ మరియు ఆర్ లో ఒక సెమిస్టర్,హౌరీసెర్చ్ పై దృష్టి సాధించడానికిహౌ యు ఎస్ ఎ టెక్సాస్ రాష్ట్రంలోని టెక్సాస్ యూనివర్శిటీ శాన్ ఆంటోనియోహౌఒక అంతర్జాతీయ అమెరికన్ విశ్వ విద్యాలయం తో అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ) కుదుర్చుకుంది అనిహౌడాక్టర్ విజయ్ గొల్లహౌటెక్సాస్ ఏ మరియు ఎం యూనివర్శిటీ శాన్ ఆంటోనియో లో రీసెర్చ్ అండ్ హెల్త్ సైన్సెస్ వైస్ ప్రెసిడెంట్తెలిపారు.ఈ సందర్భంగా టెక్సాస్ ఏ మరియు ఎం యూనివర్శిటీ–శాన్ ఆంటోనియో డీన్ డాక్టర్ లియు, పోటీ వేతనాలతో ప్లేస్మెంట్ల ను పొందేందుకు స్థిరమైన అభ్యాసం ద్వారా అధునాతన సాంకేతిక నైపుణ్యాల ను పెంపొందించుకోవడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.హౌఇది అధిక ప్యాకేజీ ఉపాధి కోసం విద్యార్థి సంఘంలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత మరియు సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది. అని తెలిపారు.ఈ వేడుక విజయవంతమైందని టెక్సాస్ యూనివర్శిటీ–శాన్ ఆంటోనియో డీన్ డాక్టర్. లియు, టెక్సాస్ యూనివర్సిటీ శాన్ ఆంటోనియో లోని రీసెర్చ్ అండ్ హెల్త్ సైన్సెస్ వైస్ ప్రొవోస్ట్ డాక్టర్ విజయ్ గొల్ల, భారతదేశానికి ప్రాంతీయ మేనేజర్ అంకితా చతుర్వేది, టెక్సాస్ యూనివర్సిటీ–శాన్ ఆంటోనియో లో, డా. శాంతా థౌతం, గర్వించదగిన పూర్వ విద్యార్థి కీట్స్ ఎలక్ట్రానిక్స్ %ు% ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్లో గోల్డ్ మెడలిస్ట్ మరియు కిట్స్ వరంగల్ బృందంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్. కె.వేణుమాధవ్ మరియు ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ ఇంటర్న్షిప్లుహౌ మరియు సిబ్బంది.హౌఉన్నారు.కిట్స్ వరంగల్కు ప్రాతి నిధ్యం వహిస్తున్న ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మరియు టెక్సాస్ యూనివర్సిటీ–శాన్ ఆంటోనియో డీన్ డాక్టర్ లియు, విద్యార్థులకు ఇన్స్టిట్యూట్ నుండి శిక్షణ మరియు నియామకం జరుగుతుందని ధృవీకరిస్తూ అవగాహన ఒప్పందాన్ని మార్చుకున్నారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి.–కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు కోశాధికారి పి. నారాయణ రెడ్డి మరియు అదనపు కార్యదర్శి మరియు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్టెక్సాస్ యూనివర్సిటీ, శాన్ ఆంటోనియో వారితో ఎం.ఓ.యూ కుదుర్చుకున్న నందు కు గాను ప్రిన్సిపాల్ ను అధ్యాపకులను అభినందించారు.కిట్స్ డబ్ల్యుహౌప్రిన్సిపాల్ ప్రొ.కె. అశోక రెడ్డి, టెక్సాస్ యూనివర్సిటీ, శాన్ ఆంటోనియో తోహౌచొరవ కోసం మరియు ఒక అవగాహనా ఒప్పందాన్ని మార్చుకున్నందుకు తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. స్టార్టప్ లను నిర్మించేందుకు అధునాతన వినూత్న సాంకేతికతల పై శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తాం. మరియు వారు యువ వర్ధమాన ఇంజనీర్ల ప్రయోజనం కోసం అతిథి ఉపన్యాసాలు, విద్యార్థుల ప్రాజెక్ట్ లు, ఆవిష్కరణలను రూపొందించారు.

## వేడుకల జరిగిన పదోన్నతి సంబరాలు

### - ఘనంగా ఆహ్వానించిన ఎస్పీ మరియు అధికారులు-

### ఎస్పీ గా పాదోన్నతి పొందిన అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య కు ఘనంగా ఆహ్వానం పలికిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్ జిల్లా పోలీస్ అధికారులు





మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక)మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ గా జనవరి 2వ తేదీ ,2022 లొ విధులలొ చేరి రెండు సంవత్సరాలు జిల్లా లొ సేవలు అందించినరు.ఇప్పుడు ఎస్పీ గా పాదోన్నతి పొందినందుకు ఎంతో ఆనందంగా ఉంది అని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ పి ఎస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయనను జిల్లా పోలీస్ కార్యాలయం గేట్ వద్ద నుండి ఎస్పీ ఛాంబర్ వరకు బ్యాండ్ మేళలతో ఊరేగింపు గా ఘనంగా ఆహ్వానం పలికారు.అనంతరం. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ని మరియు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ని మర్యాదపూర్వకముగా కలవడం జరిగింది.ఈ నెల 31 వ తేదీన రిటైర్మెంట్ ఉండగా ఎస్పీ గా పాదోన్నది పొందినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎస్పీ జోగుల చెన్నయ్య గారు ఆనందం వ్యక్తం చేసారు.తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఐపీఎస్ టుమారో అరె మోహన్ నాయక్ మరియు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం పై మిల్లర్లు అభ్యంతరాలు తొలిగించి కొనుగోలు వేగవంతం చేయాలి



తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (డిసెంబర్ 17) ప్రభుత్వం ప్రకటించిన 1262,1271 సన్న రకాల ధాన్యం కొనుగోలులో మిల్లర్లు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు తొలిగించి కొనుగోలు వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాల్లో ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని, వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో కొనుగోలు కేంద్రాలు జనవరి చివరి వరకు కొనసాగించాలి అని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి వైరా రైతులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి దృష్టి కి తీసుకువచ్చారు, 1262,1271 రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కటాలు వేసిన వారం,పది రోజులు అవుతున్నా ధాన్యం బస్తాలు మిల్లులకు తరలించడం లేదు అని,గన్నీ సంచులు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అరబెట్టుటకు స్థలం లేక రైతులు మరోచోట ధాన్యం ఆరబోసిన అక్కడ కూడా కటాలు వేసి రైతులపై భారం పడకుండా చూడాల్సిన అవసరం ఉంది అన్నారు.వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి నాట్లు అలస్యం కావడం తోపాటు ఎక్కువ మంది రైతులు ఇతర ధాన్యం రకాల కంటే ఇరవై రోజుల అదనం కాలం పంట వచ్చే 1262 రకం సాగు చేశారు అని జనవరి చివరి వరకు కొనుగోలు కేంద్రాలు కొనసాగించాలి అని వివరించారు అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి రైతుసంఘం బృందం కు, రైతులకు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, గోపవరం సోసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య,గరికపాడు సోసైటి డైరెక్టర్ బాణాల కృష్ణమాచారి,కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యనమద్ది రామకృష్ణ, బోడేపూడి వీరభద్రం, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు పరామర్శ.. ఆర్థిక సహాయం అందజేత..



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక: %గజ్వేల్ మండలంలోని కొల్గూరు గ్రామానికి చెందిన భాగగౌని నాగరాజుగౌడ్ గత అయిదు రోజుల క్రితం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కూరాకుల పోచయ్య క్యాన్సర్ వ్యాదితో బాధపడుతున్నందున వారి పరామర్శించి పోచయ్యకు నాలుగు వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, మనోధైర్యంతో ఉండాలని ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గ్రామ మాజీ ఎంపీటీసీ జ్యోతి స్వామి, గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ నరేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, సత్తాగౌడ్, మల్లేశంగౌడ్, యాదగిరిగౌడ్, మల్లం సురేందర్, కుమ్మరి కిష్టయ్య, భాగగౌని యాదగిరిగౌడ్, గొడుగు సత్తయ్య, అనిల్, గణేష్, కూరాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన గానుగుబండ బిఆర్ఎస్ నాయకులు





తుంగతుర్తి : ప్రతినిధి (తెలంగాణపత్రిక)డిసెంబర్17:తుంగతుర్తి మండలంలోని గానుగు బండ గ్రామంలో గాదరి కిషోర్ అన్న ఆదేశానుసారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భం గా గానుగుబండ గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లగాచెర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేసి జైల్లో నుంచి విడుదల చేయాలని శాసన సభలో చర్చకు అనుమతించాలని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండాగాని రాములు గౌడ్,గుండాగాని దుర్గయ్య గౌడ్, కంచెర్ల కుశలవరెడ్డి, పోలేపాక పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి కట్టుకొని అయ్యప్ప దర్శనానికి బయలుదేరిన భక్తులు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 17:ఉదయం సంధ్యా సమయంలోచన్నీటి స్నానాలు..ఒక పూట భొజనం..నేలపై నిద్రిస్తు 41 రోజులు కఠిన దీక్షను ఆచరించి శబరిమల. అయ్యప్ప కొండ వెళ్ళడానికి సిద్ధమయ్యే యిరుముడి మహోత్సవాన్ని సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో విఘ్నేశ్వర ఆలయంలో అయ్యప్ప భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.అత్యధిక సంఖ్యలో అయ్యప్ప మాల ధారణ స్వాములు గురు స్వాములు పండ్ల హుస్సేన్,అయిల శ్రీనివాస్,చిల్లేపల్లి శ్రీను గురు స్వాముల ఆధ్వర్యంలో.భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి అయ్యప్ప ఇరుముడి కట్టుకుని శబరి గిరీశుని సన్నిధికి బయలు దేరారు.గురు స్వాములు సంపంగినర్సింహా ,కర్నె శ్రీను,వెంకట్రావ్, సుధాకర్,చెన్నగాని బాలకృష్ణ,కొండలు,రామచందర్,శివ కుమార్,వీరబాబు, బత్తిని కృష్ణ, సతీష్,రాజేష్,అంజిబాబు తదితరులు ఉన్నారు.

## రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి



చేర్యాల, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంగడి బజార్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించడం అమానుషమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, నాయకులు నాగేశ్వరరావు, అనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, కరుణాకర్, సుంకర మల్లేశం, పుర్మా వెంకట్ రెడ్డి, బాల్ నర్సయ్య, కోతి దాసు, తిరుపతి గౌడ్, నరసయ్య పంతులు, మంచాల కొండయ్య, తాడెం రంజిత కృష్ణమూర్తి, నవీన్ రెడ్డి, శివ శంకర్ గౌడ్, కొంగరి గిరిధర్, యాట బిక్షపతి, పశ్చిమడ్ల మానస, కనకయ్య, ఎలీషా, బుడిగ శ్రీను గౌడ్, కూరపాటి మధుసూదన్, రాజేందర్, ఔచర్ల కిషోర్ తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ గా నరసయ్య పంతులు

చేర్యాల, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ గా వకులాభరణం నరసయ్య పంతులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక వాసవి గార్డెన్లో బాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశములో బిఆర్ఎస్, సిపిఎం, టిడిపి కార్యకర్తల సమావేశంలో ఆయనను చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, చేర్యాల మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, ఉల్లంపల్లి కరుణాకర్, సుంకరి మల్లేశం, మ్యాక సంతోష్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, అరుణ్ కుమార్, కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్, నారాయణరెడ్డి, రవీందర్, మంద యాదగిరి, నాగేశ్వరరావు, మల్లేశం, మంచాల కొండయ్య, భాస్కర్, ఔషర్ల వెంకటేష్, మంచాల నారాయణ, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం ప్రాణదానం కోరుట్ల సేవాదళ్



కోరుట్ల డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక )కోరుట్ల పట్టణంలోని శివసాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన వడ్డేపల్లి మారుతి కి శస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరం ఉండగా కోరుట్ల సేవాదళ్ అధ్యక్షులు పుప్పాల నాగరాజును సంప్రదించారు.స్పందించిన నాగరాజు వెంటనే కోరుట్ల సేవాదళ్ సహాయ కార్యదర్శి చెన్న విశ్వేష్, కు ఈ విషయం తెలుపగా వెంటనే స్పందించిన విశ్వేశ్ తన రక్తాన్ని దానం చేశాడు.చెన్న విశ్వేష్ ఇదివరకు 6 సార్లు అత్యవసర సమయంలో కరీంనగర్ మరియు హైదరాబాద్ లాంటి పట్టణాలకు సైతం వెళ్లి రక్త దానం చేశారు.ఈ సందర్భంగా రక్త దానం చేసిన చెన్న విశ్వేష్ ను హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది ,పేషంట్ బంధువులు తదితరులు అభినందించారు.ఈ సందర్భంగా సేవాదళ్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక చాలా మంది ప్రాణాపాయ స్థితిలో ఉంటున్నారని యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం లో పాల్గొనాలని అన్నారు. అత్యవసర సమయంలో ఎవరికైనా రక్తం అవసరమైతే సేవాదళ్ సభ్యులకు 9966005153 పుప్పాల నాగరాజు నెంబరుకు సమాచారం అందించాలని,ఎవరైనా స్వచ్ఛందంగా రక్త దానం చేయాలనుకునే వారు కూడా సంప్రదించాలని కోరారు.

# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి

### - డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత



దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్17(తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో రైతులను ఖైదీలు గా చిత్రీకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెంటనే క్షమాపణ చెప్పి,వెంటనే విడుదల చేయాలనీ బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి అధ్వర్యంలో మంగళవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ వార్డులో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులకు బేడీలు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్యాయంగా ఎస్సీ ఎస్టీల భూములు లాక్కోవడం ఏంటని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు దుబ్బాక రవి, నాయకులు నర్సింలు, కిష్టయ్య, లచ్చయ్య, నర్సింలు, మల్లయ్య, నిఖిల్, కిషన్, రాజు, నరేష్, దావా రవి, బాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ షేక్ హైదర్ పటేల్ కు సన్మానం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ షేక్ హైదర్ పటేల్ టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అభినందనలు తెలుపుతూ హైదర్ పటేల్ ను మంగళవారం గజ్వేల్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి గజ్వేల్ పట్టణంలో శాలువాతో సత్కరించి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ హైదర్ పటేల్ టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గజ్వేల్ నుండి ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతే కాకుండా క్రీడారంగంలో భవిష్యత్తులో హైదర్ పటేల్ మరిన్ని ఉన్నత పదవులు అనుభవించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసి క్రీడాకారులను రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసి క్రీడాకారులను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖజ విరాసత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న కళ్యాణానికి సీఎంకు ఆహ్వానం

కొమురవెల్లి, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):ప్రముఖ శైవ క్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతరలో భాగంగా ప్రధాన ఘట్టమైన మల్లన్న కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో మల్లన్న కళ్యాణ పత్రిక అందించి కళ్యాణానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రిని మంగళవారం ఆహ్వానించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్ ఆధ్వర్యంలో అర్చకులు సీఎంను దీవించి స్వామివారి ప్రసాదాన్ని, శేష వస్త్రాలను, స్వామివారి చిత్ర పటాన్ని అందించి దీవించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది ఉన్నారు.



# గిరిజన వలస ఆదివాసీలకు అండగా పోలీస్ శాఖ ఉంటుంది

### అడవిరామవరం గుత్తికోయ గ్రామాన్ని సందర్శించిన భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





తెలంగాణ పత్రిక:డిసెంబర్:17 ఆళ్లపల్లి మండలంలోని అడవి రామవరం గుత్తి కోయ గ్రామాన్ని సందర్శించిన భద్రాద్రి జిల్లా ఎస్పీ. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలలోని అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన ఆదివాసి వలస బాధితులకు అండగా జిల్లా పోలీస్ శాఖ ఉంటుందని తెలిపారు ఆళ్లపల్లి మండలంలోని అడవి రామవరం గ్రామంలో చత్తీస్గడ్ నుండి ఇక్కడికి వచ్చి నివసిస్తున్న ఆదివాసీలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు మందులు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగిందని తెలిపారు మావోయిస్టులకు ఎలాంటి సహకారం అందించకూడదని గ్రామ ప్రజలకు సూచించారు ఇంత దట్టమైన అడవి ప్రాంతంలో ఎలా ఉంటున్నారని వారి బాధలను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు 120 మంది కుటుంబాల తో కలసి విందులో పోలీస్ సిబ్బందితో పాల్గొనడం జరిగిందని తెలిపారు ఆళ్లపల్లి మండల వైద్యాధికారులు డాక్టర్ సంఘమిత్ర సిబ్బందితో అడవి రామవరం గ్రామానికి వచ్చి ఉచిత వైద్య శిబిరం పెట్టి సహకారం అందించినందుకు కొనియాడారు ప్రాణిక్ హెూలీ ఫౌండేషన్ మరియు గుండాల పోలీస్ సహకారంతో దుప్పట్లు సోలార్ లైట్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు

కొత్త వ్యక్తులు ఎవరైనా వస్త వారికి ఎలాంటి సహకారం చేయకూడదని వెంటనే పోలీస్ శాఖకు సమాచారం సమాచారం అందించాలని తెలిపారు మావోయిస్టుల మనుగడ కనుమరుగు అవుతుండడంతో ఏజెన్సీలో గిరిజన ప్రజలను మభ్యపెట్టి సహకారం తీసుకుంటున్నారని ఇలాంటి వారికి ఆశ్రయం ఇవ్వకూడదని గ్రామ ప్రజలకు సూచించడం జరిగిందని తెలిపారు టేకులపల్లి ఆళ్లపల్లి గుండాల పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు మంచి ఉద్యోగాలు సాధించి మెరుగైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు మావోయిస్టులు ఇప్పుడైనా మేల్కొని లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో.అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,గుండాల సీఐ రవీందర్, టేకులపల్లి సీఐ సురేష్,ఎస్సైలు రాజమౌళి,రతీష్, శ్రీకాంత్,పోలీస్ సిబ్బంది వైద్య సిబ్బంది మరియు ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సభ్యులు పాషా,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 2024 మార్షల్ ఆర్ట్స్ లో

# సత్తా చాటిన శంషాబాద్ విద్యార్థులు

రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 17, తెలంగాణ పత్రిక:శంషాబాద్ పట్టణానికి చెందిన బి ఎన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు 2024 తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ చాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నారు. కరాటే మాస్టర్ భగవాన్ దాస్ నాయక్ ఆధ్వర్యంలో కొన్ని నెలలుగా శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి ఉత్తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. విద్య మనిషిని వివేకవంతుని చేస్తే మార్షల్ ఆర్ట్స్ లాంటి యుద్ధ విద్యలు పిల్లలను శారీరకంగా మానసికంగా దృఢత్వాన్ని ఇస్తాయి.కరాటే పోటీలో చంపియన్ షిప్ కైవసం చేసుకున్న విద్యార్థులను శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ప్రత్యేకంగా అభినందించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో పిల్లల్లో ఆత్మన్యూన్యత ప్రభావంతో భయపడుతూ ఉంటారు. ఇలాంటి పిల్లలకు మార్షల్ ఆర్ట్స్, కరాటే లాంటి యుద్ధ విద్యల్లో శిక్షణ ఇచ్చినట్లయితే బయటి ప్రపంచంలో తమను తాము కాపాడుకోవడానికి ఈ యుద్ధ విద్యలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా పురుషులే కాకుండా ఆడపిల్లలకు కూడా ఇలాంటి శిక్షణను ఇచ్చినట్లయితే. వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి మానసికంగా శారీరకంగా దృఢంగా తయారవుతారని అన్నారు. ఈ



కార్యక్రమంలో పలు విభాగాల్లో మెడల్ సాధించిన విద్యార్థులు పాల్గొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీస్సులు తీసుకున్నారు మెడల్స్ సాధించిన విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు బొమ్మ అవినాష్ గౌడ్, వర్షిత, కార్తికేయ, అభిలాష్, డైసీ, బ్రౌన్ మెడల్ సాధించిన విద్యార్థులు పరిణిత, హిత్వి, అక్షిత, యశస్విని, శ్రీకర్ యాదవ్, సర్వేశ్ సాయి,రిశాంత్, చక్రధర్, అక్బర్, ఆరాధ్య, కీర్తన, దీక్షిత యాదవ్, మాన్విత రెడ్డి, విహాన్ క్రిష్, ప్రతీక్, భావేష్, రిషికేష్, అలకనంద, అభి నాథ్, దేవాన్ష్, నాగసాయి విధున్, హరిదీపు, సాయి తేజ, చరణ్, ప్రణవ్, సాత్విక్ విద్యార్థులు సత్తా చాటి ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు.

# ఇండ్లు లేని పేదలకు సొంతింటి కల సాకారం ....

### -సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్

నంగునూరు, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక):తెలంగాణలో ఇండ్లు లేని పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకమని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్బంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు వేశారని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేస్తారని తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో 20 లక్షల మంది పేదల సొంతింటి కలను నిజం చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని చెప్పారు. ఈ మేరకు ఏడాదికి 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా అర్హులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. పేదల్లో అతి పేదలను గుర్తించి ఇళ్లు



మంజూరు చేస్తారని తెలిపారు. వివిధ దశల్లో ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన డేటాను యాప్ ద్వారా సేకరించి, ఆ సమాచారం ఆధారంగా బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఉంటుందని అన్నారు. దరఖాస్తుదారులు లేకపోతే ఉంటే వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తారని, తమకు ఇందిరమ్మ ఇల్లు వస్తుందో లేదో అనే అపోహలు పెట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు తుపాకుల లావణ్య, దాసరి కిషన్, గ్రామపంచాయతీ కారోబార్ అశోక్ దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఇంటింటి మలేరియా సర్వే

### ఏటూరి నాగారం ఐటీడీఏ పీఓ గారి ఆదేశాల మేరకు



తెలంగాణ పత్రిక డిసెంబర్ 17. వాజేడు మండలపరిధిలో ఉన్న గ్రామాలలో ఇంటింటి మలేరియా సర్వే నిర్వర్తించడం జరుగుతుంది ఏటూరి నాగారం ఐటీడీఏ పీవో గారి ఆదేశాల మేరకు ఫీల్డ్ స్టాప్ సిబ్బంది మరియు గ్రామాలలో ఆశా కార్యకర్తలు సంయుక్తంగా ఈనెల 31 వ తారీకు వరకు సర్వే నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఈరోజు జగన్నాథపురం లో వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు కలిసి. వైద్య అధికారి మధుకర్ గారు సర్వేను పర్యవేక్షించడం జరిగింది. అందులో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులను, ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకోవడం జరిగింది. జగన్నాథపురం గ్రామంలో నిన్న కొప్పుల ప్రశాంత్. కుమారుడు చనిపోయినందున వారి ఇంటికి వచ్చి ఆరోగ్య సమస్యలు అడిగి రిపోర్ట్స్ ను పరిశీలించడం జరిగింది రెండుసార్లు పిట్స్ రావడం జరిగింది. సంబంధించిందని వైద్యాధికారి తెలియపరచడం జరిగింది. ఇంట్లో ఉన్న సభ్యులకు బ్లడ్ శాంపిల్ తీయడం జరిగింది. ప్రశాంత్ వాళ్ళ తల్లికి, భార్యకు నీరసంగా ఉన్నందున సెలూన్ బాటిల్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి మధుకర్ గారు హెల్త్ సూపర్వైజర్స్ వెంకటరమణ, కోటిరెడ్డి, ఏఎన్ఎం సత్య, నాగవేణి, అసిస్టెంట్ శేఖర్,ఆశ కార్యకర్తలు నాగలక్ష్మి, నాగమణి,అక్కమ్మ,సరిత, పాల్గొనడం జరిగింది



# సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం




కొండపాక, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన సముదాయం ముందు గత ఎనిమిది రోజులుగా నిర్వదిక సమ్మె చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు ధర్మ టీచర్స్ యూనియన్ ప్రతినిధులు మంగళవారం సంఘీభావం తెలిపారు. ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వము వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధర్మా టీచర్స్ యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు కేసినేని దేవయ్య, లింగంపల్లి భాస్కర్లు మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా మాతృభాషా దినోత్సవం



కొండపాక, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒగ్గు కథ, బుర్రకథలు చెబుతూ ఏకపాత్రాభినయంతో పద్యాలు కవితలు పాడారు. తెలుగు భాష గొప్పతనం ఉట్టిపడేలా కళా ప్రదర్శనలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఆధునిక యుగంలో తెలుగు భాష గొప్పతనం, ప్రాధాన్యత, సంస్కృతి సాంప్రదాయాలను అందరూ కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగు పండితురాలు పద్మ, ఉపాధ్యాయులు భూపాల్, దేవయ్య, విజయేందర్, శ్రీకాంత్, నరేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కొండపాక, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):బందారం మండల ప్రాదేశిక నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారుల కు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాజీ ఎంపీపీ ర్యాగల సుగుణ దుర్గయ్య చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. రాగుల కనకతార, వైద్యుల రవీందర్, నలికట్ల సావిత్రి, పొలమైన శ్రీనివాస్ తదితరులు ఇటీవల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.

స్థానిక శాసనసభ్యులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిధుల మంజూరుకు సిఫారసు చేశారు. లబ్ధిదారులకు చెక్కులు అందించినట్లు సుగుణ దుర్గయ్య తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిడిశెట్టి శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ నల్మాస్ వెంకటేష్, బిఆర్ఎస్ బందారం గ్రామ అధ్యక్షుడు నీల వెంకటేష్, నీల నరసింహులు, బట్ట వెంకటేష్, గజ్వేల్ కరుణాకర్ రెడ్డి, బాలరాజ్, నర్ర శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి రాజ్ డిప్యూటీ ఈఈగా మూటకోడూరు బ్రహ్మం



నంగునూరు/సిద్దిపేట, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ (డిప్యూటీ ఈఈ)గా మూటకోడూరు బ్రహ్మం పదవి బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ మండలాలను కలిపి సబ్ డివిజన్ గా ఏర్పాటు చేశారు. గతంలో నంగునూరు మండలంలో పంచాయతీరాజ్ ఏఈ గా, గ్రామీణ సరఫరా విభాగం ఏఈ పని చేసిన బ్రహ్మం అధికారుల ప్రజా ప్రతినిధుల మన్ననలను పొందారు. సమర్థవంతంగా పనిచేసే అధికారిగా గుర్తింపు పొంది అవార్డులు తీసుకున్నారు. ఈ మూడు మండలాల్లో ఈ సబ్ డివిజన్ కు డిప్యూటీ ఈఈగా బ్రహ్మం ఎంపిక కావడం పట్ల మాజీ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు పి ఆర్ టి యు టి ఎస్ సంపూర్ణ మద్దతు

నర్సంపేట డిసెంబర్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉద్యోగ భద్రత , మినిమం టైం స్కేల్ సాధనకు హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద చేస్తున్న న్యాయబద్ధమైన నిరవధిక సమ్మెకు పి ఆర్ టి యు టి ఎస్ చెన్నారావుపేట మండల శాఖ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందనీ పి ఆర్ టి యు టి ఎస్ బాధ్యులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సిఆర్పి లకు ఎం ఐ ఎస్ సిబ్బందికి, కంప్యూటర్ ఆపరేటర్లకు మినిమం టైం స్కేలు, ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేలు , ఎస్ ఓ లకు మోడల్ స్కూల్ హాస్టల్ నిర్వహణ బాధ్యతల నుండి తప్పించాలని అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మండల శాఖ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పూజారి సురేందర్, ప్రధాన కార్యదర్శి బానోతు వెంకన్న, రాష్ట్ర బాధ్యులు పోలేపల్లి రవి, సుధాకర్ రెడ్డి, జమాండ్ల అశోక్, సురేష్ జిల్లా బాధ్యులు జగన్మోహన్, నరసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, విజేందర్ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ సాగర్ ముంపు సమస్యలు పరిష్కరిస్తాం

## మంత్రుల కొండా సురేఖ, ఉత్తంకుమార్ రెడ్డిల హామీ

## బద్ది పోచమ్మకు బోనాల జాతర



వేములవాడ, డిసెంబర్ 17తెలంగాణ దినపత్రిక వేములవాడ, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయం బద్ది పోచమ్మ ఆలయంలో బోనాల జాతరతో సందడి నెలకొంది. తెలంగాణ జిల్లాలతోపాటు పలు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు సోమవారం రాజన్న సన్నిధికి తరలివచ్చారు. సోమవారం స్వామి వారిని దర్శించుకున్న భక్తులంతా మంగళవారం అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మ వారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు నెత్తిన బోనాలతో ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల తాకిడితో ఆలయం వద్ద రద్దీ నెలకొంది. వేలాదిగా భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఈఓ వినోద్ రెడ్డి తెలిపారు.

## మృతి చెందిన రాజన్న కోడెలకు శాంతి హెూమం



వేములవాడ, డిసెంబర్ 17తెలంగాణ దినపత్రిక దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ప్రధాన మొక్కు కోడె అలాంటి కోడెలకు రక్షణ కరువై మృత్యువాతకు గురవుతున్నాయి.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నేతలువేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రహదారిలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో మృతి చెందిన  కోడెలకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతి హెూమం కార్యక్రమాన్ని శాస్త్రీయ ప్రకారంగా మంగళ వారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టబద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా పోటీ చేసిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి శాంతి హెూమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు తదితరులు పాల్గొన్నారు..

## డాక్రా మహిళా సంఘాలకు ప్రభుత్వం చీరలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):డాక్రా మహిళా సంఘాలలో  సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం చీరలను పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఊడెం  సారిక శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం ఊడెం సారిక శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ బతుకమ్మ చీరలకు బదులుగా స్వ శక్తి సంఘాల్లోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చీరలను అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 610 మహిళా సంఘాలు ఉన్నాయని, ప్రతి సంఘంలో ఉన్న సభ్యురాలికి ప్రభుత్వం చీరలను అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కి గ్యాస్ సిలిండర్, మహిళా శ్రీనిధి పథకం ద్వారా ప్రతి డ్వాక్రా సంఘానికి పది లక్షల రుణ సౌకర్యాలు అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా ఇందిరమ్మ పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అమలు అతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనపై ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రచారాన్ని వెంటనే మానుకోవాలని హెచ్చరించారు.

## నేడు శంషాబాద్ లో ఉచిత సిపిఆర్ శిక్షణ

శంషాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 17,తెలంగాణ పత్రిక.. శంషాబాద్ మున్సిపాలిటీలో నేడు జనత హృదయాలయ ఫౌండేషన్ ద్వారా ఉచిత సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ హనుమంత్ రెడ్డి, డాక్టర్ మెతిలి రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ స్థానిక పట్టణ ప్రజలు, శంషాబాద్ లో ఉన్నవివిధ పాఠశాల విద్యార్థులు,కళాశాలల విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. శంషాబాద్ పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుండెపోటు వచ్చిన లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రథమ చికిత్స చేసేందుకు వీలుగా సిపిఆర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఏ క్షణంలో ఎవరికి గుండెపోటు వస్తుందో తెలియని పరిస్థితిలో ఉన్నామని ప్రతి ఒక్కరికి సిపిఆర్ అంటే ఏమిటో అవగాహన కలిగి ఉంటే కనీసం కొంతమంది ప్రాణాలనైనా కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

### - మంత్రులు కొండా సురేఖ, ఉత్తంకుమార్ రెడ్డిలకు వినతి పత్రం అందించిన నాయకులు



ములుగు, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక): కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులు సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి కొండా సురేఖ, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు హామీ ఇచ్చారు. మంగళవారం మామిడ్యాల సర్పంచ్ పచ్చిమడ్ల నాగరాణి శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల బాబు ఇతర నాయకులతో కలిసి సిద్దిపేట జిల్లా మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం అందించారు. ములుగు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం రాజు యాదవ్, బహిలంపూర్ గ్రామ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి తదితర నాయకులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామాల గ్రామ పంచాయితీలను యధావిధిగా కొనసాగించాలని అన్నారు. వ్యవసాయ భూముల కేసులు హైకోర్ట్ లో పెండింగ్ లో ఉండిపోయి ఉండగా భూములు కొండపోచమ్మ సాగర్ లో ముంచి బలవంతంగా రాత్రి సమయంలో ఇండ్లను కూల్చేసి రేకుల రూములలో పెట్టి సంవత్సరాలైన నేటికి మా సమస్యలను తీర్చలేదని, కాబట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. పూర్తిగా ఆర్అండ్ఆర్ ప్యాకేజిలు ఇవ్వలేదు కాబట్టి ఇప్పించాలని కోరుతున్నామన్నారు. ఇంకా చాల మందికి ప్లాట్లు, ఇండ్లు పూర్తిగా ఇవ్వలేదని, ఒంటరి మహిళల, మగవాళ్లకు వారికి నచ్చిన వారికిచ్చి మిగిత చాలా మందికి ఇవ్వాలని హైకోర్ట్ ఉత్తర్వులున్న ఇవ్వలేదు కాబట్టి ఇప్పించాలని కోరుతున్నామని తెలిపారు.18 సంవత్సరాల పెళ్ళికానీ యువతి, యువకులకు పూర్తి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు. కోర్టులో కేసు వేసిన వారికి హైకోర్ట్ ఇవ్వాలని ఆర్డర్ ఇస్తే కనీసం గ్రామంలో ఇచ్చిన మాదిరిగా కూడ ఇవ్వలేదని, ప్యాకేజీలు ఇచ్చిన వారిలో కొందరికీ ఇప్పటి వరకు ప్లాట్లు, కేటాయించలేదని, కొందరికి ప్లాట్లు కిటాయించారు కానీ రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. కొందరికి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసిన భౌతికంగా చూపించలేదని, కొందరికి కేటాయించి రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్ల స్థలాల్లో భూసేకరణ వివాదాలు ఉన్నాయని, ఇప్పటి వరకు పరిస్కరించలేదని, కొందరికి ఇండ్లు రిజిస్ట్రేషన్ చేశారుకానీ, గత ప్రభుత్వంలో అక్రమంగా వచ్చి ఇండ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి రిజిస్ట్రేషన్ చేసిన వారికి భౌతికంగా ఇవ్వలేదన్నారు. కొందరికి ఇండ్ల స్టెక్చర్ల పరిహారాలు పూర్తిగా ఇవ్వలేదని, కొందరికి ఇండ్ల దగ్గర ఉన్న ఇంటి అడుగుస్థలం. పరిహారం ఇవ్వలేదని, కొందరికి ఇండ్ల దగ్గర ఉన్న స్టక్ఛర్ల పరిహారాలు పూర్తిగా ఇవ్వలేదన్నారు. కొందరి భూముల పరిహారాలు ఇవ్వలేదను, కోర్టులో ఉన్న కేసుల పరిష్కారం కొరకు చొరవ చూపలేదని, భూములకు పరిహారాలు ఇచ్చి భూముల వద్ద ఉన్న స్ట్రక్చర్ల పరిహారాలు పూర్తిగా ఇవ్వలేదని, కొన్ని అసైన్డ్, లావుని పట్టా పట్టా భూముల పరిహారాలు, భూముల వద్ద ఉన్న స్టక్చర్ల పరిహారాలు పూర్తిగా ఇవ్వలేదన్నారు. పునరుపాదిని, పునరావాస కల్పనలో భాగంగా కొందరికి ఆర్అండ్ఆర్ చెక్కులు ఇవ్వలేదని, కొన్ని కుటుంబాలను పిడిఎఫ్ గుర్తించి కూడ వారి పిల్లలకు ఆర్అండ్ఆర్ చెక్కులు ఇవ్వలేదని, కొందరికి ఇండ్ల నిర్మాణానికి ఇచ్చే రూ. 5,04,000 ఇవ్వలేదని, ఇలా ఇవ్వాల్సిన అన్ని చెక్కులను చట్ట ప్రకారం వడ్డీ కలిపి ఇప్పించాలని కోరుతున్నామన్నారు. నేటికి సమస్యలు పరిష్కరించ కుండా మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని వారన్నారు.

# లగచర్ల రైతులపై కేసులు వెంటనే ఎత్తివేయాలి

## - రైతుల అణచివేత ప్రభుత్వంకు సిగ్గుచేటు- రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్- ఎఫ్డీసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని వారిని జైలు నుండి విడుదల చేయాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ లో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారం కాపాడుకోవడమే లక్ష్యంగా రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ అన్ని వర్గాలకు ద్రోహం తలపెడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద దళిత, గిరిజన రైతులపై అణచివేత చర్యలకు పాల్పడుతూ అక్రమ కేసులు బనాయిస్తు, ప్రశ్నిస్తున్న వారిని  జైలు పాలు చేయడానికి కాంగ్రెస్ సర్కార్ సిద్ధంగా ఉన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఒకసారి ఫార్మా కంపెనీలని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, తలా తోకా లేకుండా పేద రైతులు తరతరాలుగా అనుభవిస్తున్న భూములను లాక్కొని కార్పోరేట్లకు అప్పగించడం ఎంత మాత్రం తగదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడో ఆయనకే అర్థం కాకుండా పోయిందని సెటైర్ వేశారు. జీవనాధారం కోల్పోతున్న పేద దళిత, గిరిజన రైతుల పొట్టగొట్టొద్దని హితవు పలికారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన  హామీలను, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బిఆర్ఎస్ చేపడుతున్న ఆందోళనలను సీఎం రేవంత్ రెడ్డి జీర్ణించుకోలేక పోతున్నారని స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజలపై  సీఎం రేవంత్ రెడ్డి తన సోదరులతో దాడులు, రైతులకు బేడిలు వేయడం, థర్డ్ డిగ్రీ ప్రయోగించడం వంటివి చేయిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అనచివేత విధానాలను ఖండిస్తూ తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో నమోదవుతున్న పోలీసు అక్రమ కేసుల నుండి రైతులు, పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పంగా మల్లేశం, పాండు గౌడ్, రామచంద్రం, రమేష్, ఇంద్రసేనారెడ్డి, ఊడెం కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, వెంకట్ రెడ్డి, పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, నూనె కుమార్ యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, జిల్లా యూత్ అధ్యక్షుడు దేవ గణిక నాగరాజు, హజ్ కమిటీ మెంబర్ జాఫర్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖజా విరాసత్ అలి, కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులున్నారు. అంతకు ముందు అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్దపెట్టను నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు.

# అనుమతిని ఇచ్చి అడ్డుకోవడం అన్యాయం...

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) :రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నేడు డిసెంబర్ 17న చలో హైదరాబాద్ కు అనుమతినిచ్చి అర్ధరాత్రి నుండి సంఘ నాయకులను కార్మికులను అక్రమంగా పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం ఏమిటని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. అక్రమ అరెస్టులకు నిరసనగా నేడు తోరూరులోని గాంధీ విగ్రహం ఎదురుగా రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ 250 మందితో ఇంద్ర పార్క్ వద్ద ధర్నా నిర్వహించుకోవచ్చునని అనుమతినిచ్చి ప్రభుత్వం తనతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వందలాది మందిని అదుపులోకి తీసుకోవటం తాను ఇచ్చిన పర్మిషన్ నే ఉల్లంఘించడమేనని విమర్శించారు. జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని,జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. గ్రామ సీమలలో ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ కరెంటును పారిశుద్ధ్య ని అందిస్తూ కొవ్వొత్తిలా కరిగిపోతున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన పోనుకోకపోతే డిసెంబర్




20 తర్వాత నిరవధిక సమ్మెలోకి పోక తప్పదని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడిన బీకు మండల అధ్యక్షులు గుండాల సోమ నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోజు బుచ్చిలింగం సహాయ కార్యదర్శి తండలింగమూర్తి బందు రాము మండల కార్యవర్గ సభ్యులు వేణు వెంకన్న, గౌస్, ప్రభాకర్ సత్తయ్య, వెంకటమ్మ లక్ష్మి చిలకమ్మ తదితరులు ఈ రాస్తారోకోలో పాల్గొన్నారు. గత అర్ధరాత్రి 10 గంటలకు కొత్తపల్లి రవి,గుండాల సోమ నరసయ్య, తండలింగమూర్తి తదితరులను   మరో నేటి ఉదయం మరో 18 మందిని అదుపులోకి తీసుకొని 10:30కి వదిలిపెట్టారు అని తెలిపారు.

# లగచర్ల రైతులను వెంటనే జైలు నుండి విడుదల చేయాలి

### - పిఏసిఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్

శంషాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 17, తెలంగాణ పత్రిక..మాజీ మంత్రి కేటీర్  పిలుపు మేరకు లగచర్ల రైతులను వెంటనే జైలు నుండి విడుదల చేయాలని, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని విడుదల చేయాలని  ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శంషాబాద్ మున్సిపాలిటీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ మల్కారం పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, డిసిసిబి కోఆప్షన్ సభ్యులు మంచర్ల మోహన్ రావు, మాజీ నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నగండు  రాజేందర్,రమేష్,చరణ్,కొమ్ము జంగారావు,కొమ్ము గోపాల్,శ్రీశైలం,శ్రీకాంత్ గౌడ్ రాజశేఖర్ గౌడ్, కుమ్మరి నరసింహ,కుమ్మరి అర్జున్  కాటి మురళి,నాగేష్,వెంకటేష్ మనోహర్ రెడ్డి, పాండు గౌడ్, రమేష్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్,,బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

### - ఇందిరమ్మ కమిటీ సభ్యులు అజ్మత్ అలీ



సిద్దిపేట, డిసెంబర్17(తెలంగాణ పత్రిక):ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను సిద్ధిపేట పట్టణ కేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యంతో 21వ వార్డులో ప్రారంభించారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు  సర్వేలో అజ్మత్ అలీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు అధ్యక్షులు అజ్మత్ అలీ మాట్లాడుతూ వార్డు ప్రజలు ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే ఇప్పుడు జరుగుతుందన్నారు. సర్వే ఈ నెల 30 వరకు జరుగుతుందన్నారు.ఈ సర్వేలో ఎవరి పేర్లు లేకున్నా ఆందోళన చెందవద్దని. తదుపరి విడతలో అర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇళ్లు రావడం జరుగుతది అన్నారు. వార్డు ప్రజలందరూ ప్రభుత్వ ఉద్యోగులకు సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దిలీప్, వార్డు ఆఫీసర్, కాంగ్రెస్ నాయకులు  పాల్గొన్నారు

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అమరణ నిరాహార దీక్ష :జిల్లా అధ్యక్షుడు మంద రమేష్




హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)ఈ రాష్ట్రం లోని పేద, మధ్య తరగతి ప్రజలైన బిసి, ఎస్సీ, ఎస్టీ మరియు ఈ బి సి లకు ఉచిత విద్య, వైద్యం, ఇల్లు, ఉపాధి, భూమి కల్పించాలని ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగింది. ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, యూనియన్ లు  మద్దతుగా ఉండాలని ఈ 5 డిమాండ్స్ ను సాధించాలని కోరారు.

## వేములవాడకు వచ్చే బస్సులను పెంచండి: ఆది శ్రీనివాస్



వేములవాడ, డిసెంబర్ 17తెలంగాణ దినపత్రిక :వేములవాడకు వచ్చే బస్సుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. ఆది శ్రీనివాస్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. వేములవాడ ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా సమీప ప్రాంతాలైన సిరిసిల్ల, కోరుట్ల, జగిత్యాల డిపోల నుంచి బస్సులు అధికంగా కేటాయించాలని కోరారు. అటు కోరుట్ల నుంచి వేములవాడకు వచ్చే చివరి బస్సు సమయం ఇంకా పెంచాలని కోరారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అమరణ నిరాహార దీక్ష :జిల్లా అధ్యక్షుడు మంద రమేష్

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)ఈ రాష్ట్రం లోని పేద, మధ్య తరగతి ప్రజలైన బిసి, ఎస్సీ, ఎస్టీ మరియు ఈ బి సి లకు ఉచిత విద్య, వైద్యం, ఇల్లు, ఉపాధి, భూమి కల్పించాలని ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగింది. ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, యూనియన్ లు  మద్దతుగా ఉండాలని ఈ 5 డిమాండ్స్ ను సాధించాలని కోరారు.

## మూడు లక్షల ఎల్ఓసి అందజేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కొండపాక, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ వైద్య ఖర్చులకోసం మూడు లక్షల రూపాయల ఎల్ఓసిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డిల చేతుల మీదుగా అందజేయడం జరిగిందని బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ తెలిపారు. ఉమ్మడి కొండపాక మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన మ్యారమైన రజిత అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటుందని, వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు ఇబ్బంది ఉండడంతో తనను వారు సంప్రదించగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి సహకారంతో మూడు లక్షల రూపాయల ఎల్ఓసిని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డిల చేతుల మీదుగా ఆమె భర్త మ్యారమైన మల్లేశంకు మూడు లక్షల రూపాయల ఎల్ఓసిని అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మ్యారమైన మల్లేశం మాట్లాడుతూ తన భార్య వైద్య ఖర్చులకోసం మూడు లక్షల ఎల్ఓసికి సహకరించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ కు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, కేటీఆర్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు.



## సైక్లింగ్ క్యాంపెయిన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్....

సాయి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా సైక్లింగ్ క్యాంపెయిన్ లో భాగంగా మంగళవారం రోజున, సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహం నుండి బైపాస్ రోడ్డు వరకు సైక్లింగ్ ర్యాలీని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ సైక్లింగ్ ఎక్సర్ సైజ్ ప్రతిరోజు ఉదయం చేయడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది అని, శారీరకంగా దృఢంగా తయారవుతారని, మెంటల్లీ స్ట్రాంగ్ గా ఉంటారని, వాతావరణంలో పొల్యూషన్ అనేది ఉండదని, మానసికంగా , శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు ఒక 30 నిమిషాలు సైక్లింగ్ ఎక్సర్ సైజ్ చెయ్యాలని తెలియజేశారు. ఇట్టి సైక్లింగ్ ర్యాలీలో జిల్లా యువజన , క్రీడల శాఖ అధికారి ఏ రామదాసు , జిల్లా అధికారులు పీడి/ పిఇటీలు , కోచ్ లు ,యూత్ అసోసియేషన్ సభ్యులు ,ప్రభుత్వ, ప్రైవేటు టీచర్లు విద్యార్థులు, బాలురు పాల్గొన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖఅధికారి(అ.భా)ఎ.రాందాస్:సెల్. నెం.94402 39783

# కోడెల పంపిణీ కు జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి

**- :జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా- గోశాలలో ప్రతి కోడె, ఆవు వివరాలు ప్రతి రోజు రిపోర్ట్ చేయాలి- కలెక్టర్ అనుమతి లేకుండా మూడవ దశ పంపిణీ ఎలా జరిగింది? నివేదిక అందించాలి- పంపిణీ చేసిన 1975 పశువుల ప్రస్తుత స్థితి గతుల పై శుక్రవారం నాటికి నివేదిక అందించాలి- కోడెలు, ఆవుల పంపిణీ చేసే లబ్ధిదారుల జాబితా పై కలెక్టర్ సంతకం లేనంత వరకు జాబితా ఫైనల్ కాదు- వేములవాడ ఆలయ గోశాల పటిష్ట నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

సిరిసిల్ల, డిసెంబర్17.(తెలంగాణ పత్రిక): రాజన్న దేవాలయం గోశాలకు సంబంధించిన కోడెల పంపిణీకి జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి అని, అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితులలో గోవులను పంపిణీ చేసేందుకు వీలులేదని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో వేములవాడ ఆలయ గోశాల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఇక నుండి జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితులలో గోశాల నుంచి కోడెలను, ఆవుల రైతులకు పంపిణీ చేసేందుకు వీలు లేదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలో ఇప్పటి వరకు 1975 పశువులను గోశాల నుంచి పంపిణీ చేశామని, వీటిలో మొదటి దశలో 1278 కోడెలు, 75 ఆవులు, రెండవ దశలో 389 కోడెలు, 45 ఆవులు, మూడవ దశలో 188 కొడెలు పంపిణీ చేసామని అధికారులు వివరించారు. మొదటి, రెండు దశలకు మాత్రమే జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకొని పంపిణీ చేయగా, కలెక్టర్ నుంచి ఎటువంటి అనుమతి లేకుండా మూడవ దశ పంపిణీ ఎలా జరిగిందని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు.మూడవ దశ పంపిణీకి గల కారణాలపై సమగ్ర నివేదిక అందించాలని, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. వచ్చే శుక్రవారం నాటికి జిల్లాలో పంపిణీ చేసిన 1975 పశువుల స్థితి గతుల పై నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పశువులకు పంపిణీ చేసే సమయంలో వాటికి ట్యాగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయం, పోలీస్ సిబ్బంది విచారించి ఎంపిక చేసే వరకు ఏ లబ్ధిదారుడికి గోశాల నుంచి పశువులను ఇతర జిల్లాలకు పంపిణీ చేసేందుకు వీలు లేదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రతి రోజు వేములవాడ లోని 2 గోశాలలు, ఆలయ ఆవరణలో గల కోడెలు, ఆవులు ఇతర పశువుల వివరాలు తెలియ జేయాలని కలెక్టర్ తెలిపారు. కోడెలు, ఆవుల పంపిణీ చేసే లబ్ధిదారుల జాబితా పై కలెక్టర్ సంతకం లేనంత వరకు జాబితా ఫైనల్ కాదని స్పష్టం చేశారు. వేములవాడ



ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతి వారం రివ్యూ సమావేశం ఉంటుందని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు జరగాలని, ఎక్కడ ఎటువంటి అవకతవకలు ఉండటానికి వీలులేదని, ఆలయానికి సంబంధించిన ప్రతి అంశం తన దృష్టికి రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్,వేములవాడ ఆలయ ఇంచార్జి ఈఓ రాజేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి డిపిఆర్ఓ వి శ్రీధర్ వేములవాడ తాసిల్దార్ మహేష్ ఉన్నారు.

# చెప్పింది చేసేది.. చేసేది చెప్పేది.. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం..

## - గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక):చెప్పింది చేసేది చేసేది చెప్పేది కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 6, 7, 12 వ వార్డులలో స్థానిక ఇంద్రమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్వే జరుగుతున్న తీరును మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాదు చేతలలో చూపించే ప్రభుత్వమన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇంద్రమ్మ గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల రుణాలు ఇవ్వటానికి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరుగుతుందని, గతంలో పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమయ్యిందన్నారు. అరచేతిలో స్వర్గం చూపించడం తప్ప వాళ్లు చేసింది ఏమీ లేదన్నారు. ఓ నాయకుడు మాట్లాడుతూ వాళ్ళ హయాంలో కట్టించిన వాటికి రంగులు వేసి ఇస్తున్నామని చెప్పటం హాస్యాస్పదమని, అలా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కట్టినటువంటి ఇళ్లను ఎందుకు పంచడానికి చేతకాలేదని, అలాగే యువతకు ఉద్యోగాల విషయంలో కూడా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు గతంలో నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప చేసింది ఏముందని నోటిఫికేషన్లు ఇచ్చి కోర్ట్ లలో కేసులు వేయించడం, పేపర్ లీకేజీలు చేయడం తప్ప ఉద్యోగ నియమాకాలు చేయాలనే ధ్యాస వాళ్లకు ఎన్నడూ లేదన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ చిత్తశుద్ధితో అన్ని పోటీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించడంతో పాటు కొన్ని ఉద్యోగ నియామకాలు కూడా చేయడం జరిగిందని ఇంకా చేస్తూనే ఉంటామని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇకనైనా ప్రతిపక్షాలు గాలి మాటలు మాట్లాడటం మానుకోవాలని, దింపుడుకళ్ళం ఆశలు వదులుకోవాలని హితవు పలికారు. పని చేసే రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలు సాహించరని, సరైన సమయంలో సరైన బుద్ధి చెప్తారని సర్దార్ ఖాన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గంగిషెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు, గాడిపల్లి శ్రీనివాస్, నేతి నాగరాజ్, అజ్గర్, చెప్యాలా శేఖర్, గాజుల శీను, సురేష్, అరుణ్, కృష్ణ, మహంకాళి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు చేయడం పిరికిపంద వేషాలు గ్రామపంచాయతీ కార్మికులు అంటే అంత భయమా

**- అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు- గ్రామపంచాయతీ కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదు- గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా యూనియన్ నేతల హెచ్చరిక**

కొండపాక, డిసెంబర్ 17, (తెలంగాణ పత్రిక): గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం శాంతియుత ధర్నాకు రాష్ట్ర జేఏసీ పిలుపునివ్వడం జరిగిందని, ధర్నాకు బయలుదేరుతున్న కార్మికులను ఎక్కడికక్కడ, ఇండ్లలోకి చొరబడి అక్రమ అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య, అమ్ముల బాలనర్సయ్యలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బాలనర్సయ్య కొమరయ్యలు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ప్రజా సంఘాలు, మేధావులు ఖండించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్మికులపై ఉక్కు పాదం పెట్టడం ఏంటని మండిపడ్డారు. గత ప్రభుత్వ విడిచిపెట్టిన చెప్పులలో అడుగులు పెడుతూ ఈ ప్రభుత్వం నడుస్తుందన్నారు. అక్రమ అరెస్టులు చేసి నిర్బంధాలను విధిస్తే ఉద్యమాలు ఆగుతాయనుకోవడం పిరికితనమని అన్నారు. కార్మికులు గనక రోడ్డుపైకి వస్తే ప్రభుత్వానికి మనుగడ ఉండదని గుర్తు చేశారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పనిచేస్తున్న కార్మికులందరినీ గుర్తించి కనీస వేతనం రూ. 26వేలు అమలు చేసి ప్రభుత్వమే గ్రాండ్ విడుదల చేసి కార్మికుల



అకౌంట్లో వేయాలని కోరారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా ప్రభుత్వమే చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా పది లక్షలు వెంటనే చెల్లించాలని, తదితర సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలని లేని పక్షంలో ప్రజాసంఘాలను ప్రజలను కలుపుకొని ప్రజా ఉద్యమాలు చేయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పది పరీక్షల్లో మండల టాపర్లకు 30000ల నగదు ప్రోత్సాహక బహుమతి

## బూట్ల పంపిణీ కార్యక్రమంలో దుష్యంత్ రెడ్డి హామీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి 17 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని వీరశెట్టిపల్లి అజిలాపూర్ కామారం ఫుటోన్ పల్లి తండా తిమ్మాయిపల్లి కొత్త కుంట తాండ పోమాల్ నవాబుపేట లో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు బూట్ల పంపిణీ చేశారు.మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత రెడ్డి కార్యక్రమంలో మాట్లాడుతూ జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వల్ల చదును దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరం నాటికి బూట్లతోపాటు ప్రతి విద్యార్థికి స్కూల్ బ్యాగ్ వాటర్ బాటిల్ ను సొంత ఖర్చులతో అందజేస్తాడని జనంపల్లి దుష్యంత్ రెడ్డి తెలియజేశారు. అలాగే మండలంలోని ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులు స్కూళ్లలో కొన్ని సమస్యల గురించి ఆయన దృష్టికి తీసుకురావడంతో త్వరలోనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా నిధులు విడుదల అయ్యే లా చూస్తానని హామీ ఇచ్చారు. నవాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ నవాబుపేట స్కూల్ ను మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దుతామని నిధులు మంజూరు చేసేలా ఎమ్మెల్యేకు తెలియజేస్తానని ఆయన హామీ ఇచ్చారు.పదవ తరగతి పరీక్షల్లో నవాబుపేట మండలం స్థాయిలో ప్రథమ ప్రతిభ కనబరిచిన వారికి తన వంతు 30 వేల రూపాయలు, మరియు ద్వితీయ స్థానం సాధించిన వారికి 15 వేల రూపాయలు, తృతీయ స్థానం సాధించిన వారికి 5000 లా రూపాయల నగదు బహుమతిని అందజేస్తానని ఆయన విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థులు అందుకు మొగ్గ చూపాలని మంచి ప్రతిభ కనబరచాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల ఏఎంసి చైర్మన్ హర్రలింగం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేపల్లి వెంకటేష్ నవాజ్ రెడ్డి అంజన్ యాదవ్ బంక వెంకటయ్యా కోట్ల రాజేష్ ఆనంద్ నర్సింలు తిరుపతయ్య రుద్రారం కలాల్ రవీందర్ గౌడ్ కాటమయ్య గౌడ్ బ్యాగరి నరసింలు, శివకుమార్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ అంబదాస్ నీలియా నాయక్ తిమ్మాయపల్లి నాయకులు శ్రీనివాసులు రాములు లక్ష్మణ్ కృష్ణయ్య పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గన్ని బ్యాగులు ప్రైవేట్ వ్యక్తులు కాటాలు

## ఎగుమతి ఎక్కడకి ?



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 17(తెలంగాణ పత్రిక)రైతే రాజు అంటూ రైతుని ప్రతి విషయంలో దళారులు మోషం చేస్తున్నారు కానీ ఈ సారి ప్రభుత్వాన్ని కూడా మాయం చేశారా లేకుంటే అధికారులు నిద్రావస్థలో వున్నారు అనేది తెలియడం లేదు అని మండలంలో రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట రైతు గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలి అని కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకుపోతే అక్కడ తేమశాతం చూసి కుపన్ రాసి ఓటిపి అధికారులు చెప్పి చివరకి ధాన్యం కాట వేసే వరకు వెళ్ళగానే గన్ని బ్యాగులు(గోనే సంచులు)లేవు అని ఎన్నో రోజులు ఎదురు చూస్తున్న రైతులకు దొరకని ప్రభుత్వ గన్ని బ్యాగులు మండలంలో హైవే రోడ్డు ప్రక్కనే ప్రైవేట్ వ్యక్తి కాటాలు వేసిలారికి ధాన్యాన్ని ఎక్కించిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. అన్నపురెడ్డిపల్లి మండలంలో పది ధాన్యం



కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ముమ్మరంగా ధాన్యం కొనుగోలు చేస్తుండటం జరుగుతుంది గ్రామాల్లో ఒక చోట ఎక్కడ అయితే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినారో అక్కడ మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది కానీ శాంతినగర్ సమీపంలో గల ఫ్లై ఆవర్ దగ్గర జాతీయ రహదారి ప్రక్కనే ప్రభుత్వ గన్ని బ్యాగుల్లో హామీలీలు కాటాలు వేయడంతో అటు వైపు వెళ్లిన కొంత మంది రైతులు ఇక్కడ కొనుగోలు కేంద్రం లేదు అయిన గన్ని బ్యాగుల్లో కటాలు ఎలా వేస్తున్నారు అని అచ్చర్యపోయినారు. ఇది అంత ఇక ఎత్తు అయితే మండలంలో కొంతమంది అమాయక రైతులు దగ్గర నుండి తక్కువ రేటుకు ధాన్యాన్ని కొనుగోలు చేసి భద్రాద్రి జిల్లాకు సరిహద్దు జిల్లా ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నారు అని ఖమ్మం జిల్లా నుండే గన్ని బ్యాగులు వచ్చి వుంటాయి అని పలువురు రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.జాతీయ రహదారిపై పట్ట పగలు ప్రభుత్వ గన్ని బ్యాగుల్లో కాటాలు వేస్తున్న మండలంలో అధికారులు చోద్యం చూస్తున్నారు అని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎది ఏమైనా గన్ని బ్యాగుల్లో ఎక్కడ నుండి వచ్చినాయి వస్తె అధికారులు లేకుండా కాటాల ఎలా వేస్తున్నారు వచ్చిన లారి ఎటు వైపు వెళ్లింది అధికారులు తేల్చాల్సి ఉంది అని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యం గుర్తించేందుకే సీఎం కప్

## - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17 (తెలంగాణ పత్రిక): గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యలను వెలికితీయడానికి సిఎం కప్ క్రీడాలను నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్తాయి సిఎం కప్ 2024 క్రీడా పోటీలు మరియు రాష్టస్థాయి పోటీలకు సెలెక్షన్స్ ప్రారంభించారు. ఈ పోటీలు 17,18 మరియు 19 తేదీలలో 18 క్రీడాంశాలలో జరుగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లాలోని అన్ని మండలాల నుండి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడాజ్యోతి వెలిగించి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యలను వెలికితీయడానికి సిఎం కప్ క్రీడాలను నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని అందించడంతో పాటు మానసిక చురుకుదనం కలుగజేస్తాయని మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ క్రీడలను నిర్వహిస్తున్న నిర్వకులకు అభినందించారు. క్రీడాకారులు గెలుపొటాములను పక్కనపెట్టి క్రీడాస్పూర్తితో పాల్గొనాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని, ఆటలలో గెలుపు ఓటములు ముఖ్యం కాదుపాల్గొనడం ముఖ్యమని సిఎం కప్ క్రీడాలను



సమర్దవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికాయంత్రాంగం సంభంధిత శాఖల సమన్వయముతో క్రీడాకారులకు అన్ని క్రీడా సౌకర్యాలతో పాటు భోజనం వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడాకారులు క్రీడాస్పూర్తితో క్రీడలలో పాల్గొనాలన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్యా మాట్లాడుతూ ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలతో పాటు ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, యోగ, భాక్సింగ్, సైక్లింగ్, జూడో, చెస్, కిక్ భాక్సింగ్, బేస్ బాల్, రేజ్లింగ్, నెట్ బాల్, వుషో, బ్రిలియడ్స్ క్రీడాల సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని, జిల్లా స్థాయి క్రీడలలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర స్తాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్బంగా చిన్నారులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అనేకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ క్రీడాఅసోసియేషన్ల ప్రెసిడెంట్స్, సెక్రటరీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనముగా పాస్టర్స్ ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమంఖమ్మం జిల్లా సత్తుపల్లి లో పాస్టర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనముగా జరిగాయి.మంగళవారం సత్తుపల్లి లో ద్వారకాపురి కాలనీ ఒకటి లో ఉన్న ఎల్ బెతెల్ రివైవల్ చర్చ్ నందు ఫ్యాట్ అధ్యక్షులు నిరీక్షన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాస్టర్స్ ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేకమైన కీర్తనలతో, ప్రార్ధనలతో క్రీస్తు ప్రభువుని ఆరాధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజముమీద రాజ్యభారముండును ఆయన ఆశ్చర్యకరుడు ఆయన ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు,ఆయన నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడినది అని తెలిపారు.నశించినదానిని వెదకి రక్షించుటకు,శాంతి,సమాధానం,ప్రేమ,నెమ్మదిని ప్రజలందరికీ కలుగజేయాలని ఆయన జన్మించాడని అన్నారు.క్రీస్తు ప్రభు జనన విధమును ఆయన వచ్చిన ప్రాముఖ్యతను, క్రిస్మస్ దైవసందేశం ను తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రుబెన్, ప్రేమ్ రాజు, అరుణ్, సుందర్ రావు, ఎఐసిసి జిల్లా నాయకులు కొత్తపల్లి మేషక్,మండల అధ్యక్షులు ఎబినేజర్,ఓనేసిం, సేవకులు పాల్గొన్నారు.